RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 301 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఫిబ్రవరి, 4, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

# పిల్లల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోంది: ప్రధాని

## చెట్టు కింద విద్యార్థులతో మోదీ ముచ్చట్లు..



### ఢిల్లీ విద్యార్థులతో మోదీ ముఖాముఖీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 03:**న్యూఢిల్లీ: విద్యార్థుల భవిష్యత్తు కంటే సొంత ప్రతిష్టను పెంచుకునేందుకే ఆమ్ఆద్మీ పార్టీ ప్రభుత్వంప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును ఆప్ నాశనం చేస్తోందని అన్నారు. ఢిల్లీవిద్యార్థులతో మోదీ సోమవారంనాడు ముఖాముఖీ సంభాషించారు. ఆప్ విద్యావిధానంపై విమర్శలు గుప్పించారు."తొమ్మిదవతరగతి దాటి చదివేందుకు ఢిల్లీ పాఠశాలల్లో విద్యార్థులను ఆప్ప్రభుత్వం అనుమతించడం లేదని విన్నాను. పాస్ గ్యారెంటీ అనుకున్నవాళ్లనే పైతరగతు లకు పంపిస్తున్నారని తెలిసింది. సరైనరిజల్ట్స్ రాకపోతే ప్రభుత్వం పరువు పోతుందని వారు భావిస్తున్నారు. ఇది విద్యావ్యవస్థలో నిజాయితీ లోపించడమే అవుతుంది"అని విద్యార్థులతో ప్రధానిఅన్నారు. 9,11 తరగతుల్లో ఫెయిల వుతున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందంటూ గతంలో పలు కథనాలు వచ్చిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండటంతో ప్రధానమంత్రి గత కొద్దిరో జులుగా వరుస ర్యాలీల్లో పాల్గొంటూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారంటూ ప్రచారంసాగించారు. ఆదివారంనాడు ఆర్కే పురం ర్యాలీలో వసంత పంచమి రాకతో వాతావరణంలో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని, ఢిల్లీలో మరికొద్ది రోజుల్లో అభివృద్ధి గాలులు వీచనున్నాయని అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం రాబోతోందన్నారు.

## ట్రంప్ ఎఫెక్ట్..

### ఆల్ టైమ్ కనిష్టానికి రూపాయి విలువ..!



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 03:**రూపాయి విలువ భారీగా క్షీణి స్తోంది.డాలర్తో పోలిస్తే రూపాయి మారకపు విలువ ఆందోళన కలిగిస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత రోజు రోజుకూ పతనం అవుతూవస్తున్న రూపాయి మారకం విలువరికార్డు స్థాయిలో కనిష్టానికిపరుగులు తీస్తోంది. ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. చరిత్రలో తొలిసారిగా డాలర్తో పోలిస్తే రూ. 87 దాటి పడిపోయింది. కెనడా,మెక్సి కో,చైనాలపై అమెరికా ప్రెసిడెం ట్టారిఫ్లు విధించడంతో ఆర్థిక వ్యవస్థలో విస్తృత వాణిజ్య యుద్ధ భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ప్రారంభ ట్రేడింగ్లో రూపాయి విలువ 67పైసలు క్షీణించి యూఎస్ డాలర్తో పోలిస్తే 87.29 వద్ద రికార్డు స్థాయిలో క్షీణతకు గురైంది.



### మహా కుంభ్ తొక్కిసలాట

## దురదృష్టకరం

**- సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 03:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జనవరి 13నుంచి మహా కుంభమేళ ప్రారంభం అయింది. అయితే జనవరి 29న మౌన అమావాస్య సందర్భంగా కోట్లాది మంది ప్రజలు తరలిరావడంతో సెక్టార్-2లో తొక్కిసలాట జరిగి దాదాపు 30 మంది మృతి చెందినట్లు అధికా రులు గుర్తించారు. అయితే ఈ తొక్కిసలాట భద్రతా లోపం వల్లనే జరిగిందని.. దీనిపై విచారణ జరపాలని సుప్రీంకోర్టు లో పిటిషన్ వేశారు. కాగా తొక్కిసలాటపై దాఖలైన పిల్ను సుప్రీంకోర్టు స్వీకరిం చడానికి నిరాకరించింది. అలాగే.. ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లోని మహా కుంభ్లో జరిగిన తొక్కిసలాట "దురదృష్టకర సంఘటన" అనిసుప్రీంకోర్టు పేర్కొంది. అలాగే పిఐఎల్ దాఖలు చేసిన న్యాయవాదిని తన పిటిషన్తో అలహాబాద్ హైకోర్టుకు తరలించాలని సుప్రీంకోర్టు కోరింది.




### పంచాయితీ ఎన్నికలపై

## కమలం ఫోకస్

**హైదరాబాద్,ఫిబ్రవరి,3, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచా యతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసు కుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనం తరం జిల్లా అధ్యక్షుల నియామ కంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యం లోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైక మాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీ లకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు.

### మేకిన్ ఇండియా

## మంచి ఆలోచనే...

- అమలులో మోడీ సర్కార్ విఫలం
- బడ్జెట్ అన్ని వర్గాలను నిరుత్సాహానికి గురిచేసింది
- బడ్జెట్పై లోక్సభలో రాహుల్ హాట్ కామెంట్స్
- యూపీఏ, ఎన్డీఏ పాలనపై రాహుల్గాంధీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 03:** యూపీఏ,ఎన్డీఏ పాలనపై లోక్సభ ప్రతిపక్ష నేత,కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిం చడంలో యూపీఏ, ఎన్డీఏ ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి సమస్యను పరిష్కరించలేక పోయిందని ధ్వజమెత్తారు. ఇక యూపీఏ, మోడీ ప్రభుత్వం రెండూ కూడా నిరుద్యోగుల సమస్యను మాత్రం పరిష్కరించలేకపోయాయని రాహుల్ ఒప్పుకున్నారు. ఉత్పత్తి ఆధారిత దేశంగా మనంవిఫలమై.. దానిని చైనాకు అప్పగించామన్నారు. ఇకనైనా మనం ఉత్పత్తి పైనే పూర్తిగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. మేకిన్ ఇండియా మంచి ఆలోచనే అయినప్పటికీ దానిని అమలుచేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు."లోక్సభ ఫలితాల తర్వాత ప్రధాని మోడీ రాజ్యాంగం ముందు తల వంచవలసి రావడం చూసి నేను సంతోషించాను. లోక్సభ మరియు అసెంబ్లీ ఎన్నికల మధ్య మహారాష్ట్ర ఓటర్ల జాబి తాలో దాదాపు 70 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారు. అది హిమాచల్ ప్రదేశ్ జనాభాతో సమానం. షిర్డీలోని ఒకే భవనంలో 7,000 మందికి పైగా ఓటర్లు చేరారు.ఏదో సమస్య ఉంది."
అని రాహుల్ ధ్వజమెత్తారు. దేశంలో నిరుద్యోగం తాండవంచేస్తోందని విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆయన లోక్సభలో రాష్ట్రపత్రి ప్రసంగంపై ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను తీవ్ర నిరుత్సాహానికి గురి చేసిందని అన్నారు. రాష్ట్రపత్రి ద్రౌపది ముర్ము ప్రసంగంలో కొత్త విషయాలు ఏవి లేవని ఆక్షేపించారు. నేటికి దేశాన్ని నిరుద్యోగ సమస్య పట్టి పీడిస్తోందని కామెంట్ చేశారు.

### జగిత్యాల జిల్లాలో పట్టపగలు

## కిడ్నాప్ కలకలం



**జగిత్యాల,ఫిబ్రవరి,3,తెలంగాణ పత్రిక :** జగిత్యాల జిల్లాలో పట్టపగలు కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. ఇంటి బయట ఆడుకుంటున్న పాప )ను ఓ దంపతుల జంట ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించగా.. స్థానికులు దేహశుద్ధి చేశారు. ఘటన ప్రకారం జగిత్యాల పట్టణం లోని చింతకుంట వాడ లో ఓ పాప తన ఇంటి ముందు ఆరు బయట ఆడుకుంటున్నది. అదే సమయంలో కిరాణా షాపు ఎక్కడ ఉం ది విచారిస్తూ.. చేతిలో పిల్లాడితో ఉన్న మహిళతో పాటు ఓ వ్యక్తి అటుగా వచ్చారు. ఆడుకుంటున్న పాపను చాక్లెట్ ఆశచూపి ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పాప వాళ్లను చూసి భయపడి ఇంట్లోకి పరుగులు తీసింది. జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో తల్లిదండ్రుల తో పాటు ఇరుగు పొరుగు వారు పాపను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించిన జంటను పట్టుకున్నారు. వారిని విచారించగా.. సరైన సమాధానం రాలేదు. దీంతో వారిపై అనుమానం వచ్చి చెట్టుకు కట్టేసి దేహశుద్ధి చేశారు. అనంతరం జరిగిన ఘటనపై స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆ దంపతులను విచారించారు. తర్వాత వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### ఈవీఎంలతో జిమ్మిక్కులకు

## బీజేపీ కుట్ర..

**- కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 03:** బీజేపీపై ఆప్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఈవీఎం యంత్రాల ద్వారా 10శాతం ఓట్లలో వ్యత్యా సాలు కలిగిస్తారని నివేదికల ద్వారా సమాచారం అందిందని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కొద్ది నిమిషాల్లో ముగియనుంది. ఈ సందర్భంగా ఢిల్లీ ఓటర్లను ఉద్దేశించి కేజ్రీవాల్ సందేశం విడుదల చేశారు.ప్రతి ఓటు ఆప్కి వెళ్లేలా పెద్ద సంఖ్యలో ఓట్లు వేయాలని కోరారు. ప్రతి చోట 10శాతం ఆధిక్యం వచ్చేలా ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈవీఎంలను ఎదుర్కోవడానికి ఏకైక మార్గం పెద్ద సంఖ్యలో ఓట్లు వేయడమేనన్నారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల ద్వారా ఒక గుణపాఠం నేర్చుకున్నామన్నారు. ముందు జాగ్రత్త చర్యగా ఒక వెబ్సైట్ను రూపొందించినట్లు పేర్కొన్నారు. యంత్రాలు ట్యాంపర్ చేయలేని విధంగా ప్రతి పోలింగ్ బూత్ వివరాలను అప్లోడ్ చేస్తామన్నారు.



### కుంభమేళా తొక్కిసలాట ఘటనపై

## చర్చించాలి

**పార్లమెంటులో విపక్షాల ఆందోళన తిరస్కరించిన స్పీకర్, డిప్యూటి ఛైర్మన్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 : కుంభమేళాలో మౌని అమావాస్య రోజున జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనను పార్లమెంట్ చర్చించాలంటూ లో విపక్షాలు లేవనెత్తాయి. సోమవారం ఉభయ సభలు ప్రారంభం అయిన వెంటనే పెద్దఎత్తున నిరనసలు చేపట్టడంతో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను లోక్సభ స్పీకర్ తీవ్రంగా ఖండించారు. పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయొద్దని, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నోత్తరాల సమయం తర్వాత ఆ ఘటన గురించి ప్రస్తావించాలని స్పీకర్ ఆదేశించినప్పటికీ.. నినాదాలు ఆగలేదు. ఈ పరిస్థితుల**

మధ్యే లోక్సభ కార్యకలాపాలు కొనసాగాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. మహాకుంభమేళా తొక్కిసలాట ఘటనపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కుంభమేళా ఘటనపై సమాధానమివ్వాలి అని నినాదాలు చేస్తూ ప్రతిపక్షాలు వెల్లోకి దూసుకెళ్లాయి. మృతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగిన కొన్ని గంటల తర్వాత మృతుల సంఖ్యను వెల్లడించేందుకు యోగి ప్రభుత్వం నిరాకరించిందని, వాస్తవ సంఖ్యను దాచిపెడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### అర్హులైన జర్నలిస్టులందరికీ

## ఇళ్ల స్థలాలు



మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఫిబ్రవరి03,తెలంగాణ పత్రిక :** అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపేర్కొన్నారు. కూసు మంచి లోని విజయ రామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజకవర్గం మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ఏళ్లుగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు.న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతిత్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగేమీడియామిత్రుల విజ్ఞప్తి మేరకు కూసు మంచిలో మీడియా హౌజ్కానీప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## విస్డం స్కూల్లో వైభవంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం





జగిత్యాల ఫిబ్రవరి 3 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):మాఘ శుద్ధ పంచమి సరస్వతీ మాత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని విస్డం హైస్కూల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు మరింగంటి రామకృష్ణమాచార్యులు విద్యార్థులందరిచే సరస్వతి మాత ప్రార్ధన,అష్టోత్తర శతనామాలు పలికిస్తూ ఉత్తమ విద్యా ప్రాప్తి కోసం సంకల్పం చేయించారు. ఓం శ్రీ సరస్వత్యై నమః అంటూ నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం నుండి వచ్చిన పలక, లడ్డు ప్రసాదం, మంగళాక్షతలు విద్యార్థులకి వారి తల్లిదండ్రులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదితారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 3: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను స్థానిక అంబేద్కర్ సెంటర్లో సోమవారం దహనం చేశారు.ఆ పార్టీ డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. బడ్జెట్లో రాష్ట్ర అభివృద్ధికి నిధులు కేటాయించ లేదన్నారు. బిజెపి నుంచి 8 మంది ఎంపీలలో ఇద్దరు కేంద్ర మంత్రులుండి నిధులు సాధించకపోవడం దారుణమన్నారు. నిధులు కేటాయించకుంటే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.మండల యూత్,వర్కింగ్ ప్రెసిడెంట్ లు మద్ది రాజేష్,మౌనేందర్, సీనియర్ నాయకులు దాసరి ప్రకాష్,మాదారి ప్రశాంత్,ఆకుల నరసయ్య, రాజు నాయక్, వెంకటేశ్వర్లు, గడ్డమీది వేణు, పెరుమండ్ల సమరం, దొంతుల శ్రీకాంత్, గుగులోతు శ్రీను, సురేష్, కన్నయ్య,మూతిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## రేగోడు నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దత్తు రెడ్డి



(తెలంగాణ పత్రిక రేగోడు) రేగోడు నూతన తాసిల్దార్ గా దత్తు రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.నూతన తాసిల్దార్ దత్తు రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

## ఆటో కార్మిక సేవ సమితి ఫౌండేషన్



మందమరి టౌన్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక): మందమర్రి పట్టణ మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాయలింగు ని ఆటో కార్మిక సేవా సమితి ఫౌండేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా శాలువతో సన్మానించడం జరిగింది , చైర్మన్,నేరెళ్ల వెంకటేష్ వైస్ చైర్మన్భూ,భూ కాల సంతోష్, గంగిపల్లి అంజి, కొప్పుల సంజీవ్, రెడ్డి సతీష్, ట్రెజర్లు చొప్పరి లచ్చన్న,బుల్లు రవి, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ( ఖుషి) శ్రీనివాస్, ఎగ్జిబిట్ నెంబర్స్ దుర్గా ప్రసాద్,దుర్గం దుర్గయ్య, ఎనగందుల శ్రీనివాస్, నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాల లో ఘనంగా వసంత పంచమి వేడుక

జగిత్యాల ఫిబ్రవరి 3 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సరస్వతి మాత పుట్టినరోజు వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాత మందిర మందు ఉపాధ్యాయుడు సురేష్ ఆధ్వర్యంలో పూజారి కాకుస్తం వెంకటరమణ మంత్రార్చనతో పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏబిసిడి వర్గీకరణకు రాజకీయ పార్టీల మద్దతు

## మాదిగ ఐక్యవేదికఆధ్వర్యంలో సుజాతనగర్లో రౌండ్ టేబుల్ సమావేశం

కొత్తగూడెం ఆర్సి జనవరి 3 (తెలంగాణ పత్రిక ) సుజాతనగర్ సుజాతనగర్ మండల కేంద్రంలో రాజకీయ పార్టీల ,మిగతా ప్రజా సంఘాల మద్దతు కోరుతూ సోమవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశం మాదిగ ఐక్య వేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని వారి సంఘీభావని వ్యక్తం చేసి వారి మద్దతును ప్రకటించారు మాదిగల ఏబిసిడి వర్గీకరణ న్యాయ మైనదేనని, మీరు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతును తెలియజేస్తుమని ,సుజాతనగర్ లో గల కాంగ్రెస్ సిపిఎం ,సిపిఐ, బిఆర్ఎస్, బిజెపి పార్టీల ముఖ్యులు ఈ సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించడం జరిగింది ,సుదీర్ఘ పోరాటానికి అంతిమ తీర్పులో భాగంగాచలో హైదరాబాద్ ఈనెల 7 తారీఖున జరగబోవు వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం కావాలని తాము ఆకాంక్షిస్తున్నామని తెలిపారు ,ఈ సమావేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టిసిసిపి సభ్యులు నాగ సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరన్నమంతరావు ,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ బత్తుల వీరయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, సిపిఐ పార్టీ మండల నాయకులు బొడ్డు కేశవరావు , జలగం యువసేన ముఖ్య నాయకులు చింతలపూడి జగన్, గూని భద్ర రావు , బిజెపి పార్టీ సుజాతనగర్ మండల నాయకులు కూరపాటి రామారావు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ గండమాల భాస్కరరావు, బీసీ సంఘం సుజాతనగర్ మండల నాయకులు నల్ల గోపు పుల్లయ్య, గాజుల సీతారామయ్య, కాంగ్రెస్ పార్టీ యువ



నాయకులు లక్ష్మణ్, ఉపేందర్, మక్కల నరసింహారావు ,మాజీ వార్డ్ నెంబర్ ఓర్సు ఉపేందర్ ,వారి మద్దతును పూర్తిగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ జి ఎం ఆనందరావు , సుజాతనగర్ మండలం ఐక్యవేదిక మండల కార్యదర్శి గుండేటి వెంకట రాములు, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, గౌరవ సలహాదారులు కనుకుంట్ల రాములమ్మ, కత్తి వెంకన్న, కాకాటి బాబు ,మండల సహాయ కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు , మండల నాయకులు, గుండేటి పెదరాములు, గుండేటి గోపయ్య, గుండేటి బాలక్రిష్ణ ,గార్ల రవి, మురిపిటి నాగేషు, గుండేటి దుర్గ గంగపురి వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు ,చర్ల అమృతరావు, పెంబల నరసింహారావు, గంగపురి వెంకటేశ్వర్లు, ప్రముఖ అభ్యుదయ వాది సిద్ధల రవి, మురిపిటి నాగయ్య, సిద్దెల నరేందర్ ,మంద నరసింహారావు , జల్లారపు చందు, రాయల రఘుపతి ,ఇనపనూరి రమేష్, ఇనుపనూరు బద్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడిని పరామర్శించిన రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్. ప్రమాదంలో గాయపడ్డారు. పాల్వంచలోని డాక్టర్ బిక్కసాని సుధాకర్ ఆస్పత్రి సుధా నర్సింగ్ ఓం కు చికిత్స నిమిత్తం సోమవారం రాజశేఖర్ పాల్వంచకు వచ్చారు. ఈ సందర్భంగా.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,ఆయనను పరామర్శించారు. ప్రమాద విషయాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ తో చికిత్స విషయమై,కొత్వాల,మాట్లాడారు. ఈ కార్యక్రమంలో,సుజాతనగర్ నాయకులు, జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు కోరుబోయిన నాగేశ్వరరావు, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ నాయకులు షేక్ సత్తార్ మియా, చింతలపూడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు శాంతివర్ధన్ తల్లిని పరామర్శించిన కొత్వాల, పాల్వంచ పట్టణ,కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతివర్ధన్ తల్లి ఉండేటి రాణి, అనారోగ్యంతో ఉన్నారు. సోమవారం కారకవాగు లోని వారి నివాసంలో ఆమెను,కొత్వాల,పరామర్శించారు. జబ్బు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శివ, అజిత్, ఉండేటి దానయ్య, గుర్రం దేవదాస్, ఎం,జీవరత్నం, జై, క్రిస్టోఫర్, తేజావత్ రమేష్, టి ఎస్ మధుకర్, కె, రాజేష్, కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేల అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం బాధాకరం

### -సెంట్రల్ రైల్వే డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి.-

### రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కొవ్వూరు రైల్వే లైన్ నిర్మాణానికి కేటాయింపులు ఏవి.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పరిధిలోని.రైల్వేకి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకి తీవ్ర అన్యాయం ఉన్న దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యవస్థగా ఉన్న రైల్వే వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేస్తుందని, ఎన్నో ఎళ్లుగా పెండింగులో ఉన్న కొవ్వూరు రైల్వే లైన్ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించకపోవడం దారుణమని సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి ఆర్ యు సి సి.మెంబర్ వై .శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ఈ బడ్జెట్ పూర్తిగా బీహార్, ఢిల్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వారికీ రాజకీయంగా మేలు జరిగే విధంగా కేటాయింపులు చేయటం సరికాదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న మొత్తం 29



రాష్ట్రాలకు న్యాయం జరిగే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి ప్రజల కు న్యాయం చేయాలని శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, ,ఫిబ్రవరి 03,, తెలంగాణ పత్రిక పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిపి టోర్నమెంట్ నిర్వహించడం వలన అన్ని శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయని అన్నారు. నిత్యం విధి నిర్వహణలో బిజీగా, ఒత్తిడిలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు. ప్రస్తుతం యువత క్రికెట్ క్రీడ పట్ల ఆసక్తి కలిగి ఉంటున్నారని అన్నారు. ఆదివారం జరిగిన మహిళల అండర్ 19 వరల్డ్ కప్ ని భారత జట్టు గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మహిళల క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. వరల్డ్ కప్ టోర్నమెంట్ లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ ని సొంతం చేసుకున్న భద్రాచలం కి చెందిన క్రీడాకారిణి గొంగడి త్రిషను ప్రత్యేకంగా



అభినందించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో జన్మించి పట్టుదలతో అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా పేరును నిలబెట్టడం పట్ల జిల్లా ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. యువత చదువు తో పాటు క్రీడలలో రాణించడం వలన పుట్టి పెరిగిన గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, భూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, సనప భరత్, ముక్కు మహేష్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు,కొంపెల్లి సంతోష్, గాడుదల దిలీప్, నగేష్, కోటి, జగదీష్, సాయి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గొపాలరావుపేట గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 71వ అంతరాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 12 మంది క్రీడాకారులు ఎంపిక



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ లో ఎంపికైన 12 మంది క్రీడాకారులకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, జనరల్ సెక్రటరీ స్వాతిముత్యం టీషర్ట్ లతో పాటుగా కబడ్డీ కిట్లను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భద్రాద్రి జిల్లా నుండి 12 మందిని ఆదిలాబాద్ లో రేపటి నుండి 7 వరకు జరగబోయే రాష్ట్రస్తాయి సీనియర్ పురుషుల కబడ్డీ టోర్నమెంట్ కీ పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసం లక్ష్మినారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామ్మూర్తి, పల్లి ప్రణయ్, మద్దెల జైసూర్య, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సుధా హైస్కూల్లో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం







పాలకుర్తి,ఫిబ్రవరి03 (తెలంగాణ పత్రిక):వసంత పంచమిని పురస్కరించుకొని పాలకుర్తి మండల కేంద్రములోని సుధా టెక్నో స్కూల్ లో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినంహారోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగుతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్, చిన్నారుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి విద్యానిలయం లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 03సూర్యాపేట జిల్లా కేంద్రం లో శ్రీ సరస్వతి విద్యానిలయం లో సోమవారం వసంత పంచమి, చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ యానాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో డా.ఓ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి తల్లిదండ్రులు, పెద్దఎత్తున తమ పిల్లలతో విచ్చేశారు. ఉదయం వినాయక స్వామి, సరస్వతి దేవి దేవతామూర్తులకు వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు.ముఖ్య అతిధి గా పాత్కమూరి శ్రీనివాస్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి హెూమాలు ప్రారంభించారు. వేదపండితులు మంత్రాలు పఠిస్తూ హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ప్రారంభించారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి తల్లిదండ్రుల గోత్ర నామాలతో పూజలు చేసి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసి పలకలపై ఓం నమఃశ్శివాయ. అంటూ మూడుసార్లు రాయించి పిల్లలచే దిద్దించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో చేయించిన కుంకుమ అమ్మవారి ఫోటో అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.మురళీ ధర్ రెడ్డి, గార్ల పాటి వెంకటయ్య, శ్రీధర్ ,గుండారమేష్, ప్రభాకర్, హైమావతి, వెంకట్ రెడ్డి, నరేంద్ర రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## అమెరికాకు దడ పుట్టించిన డీప్ సీక్ !

%తెలివి ఒకడబ్బ సొమ్ము కాదు, పశ్చిమ దేశాల, తెల్ల తోళ్ల గుత్త అసలే కాదు. రక్షణాత్మక చర్యలతో తన ప్రత్యర్థులను అణచివేయాలని ఎవరైనా ఎంతగా ప్రయత్నిస్తే అంతగా ప్రతిఘటనే కాదు, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా సవాలు2 విసురుతాయని గతంలో అణుబాంబులు, ఖండాంతర క్షిపణుల వరకు నిరూపించాయి. తాజా గా చైనా డీప్ సీక్ కృత్రిమ మేథ యాప్ పెను సంచలనం సృష్టిస్తోంది. ప్రత్యేకించి అమెరికా వెన్నులో దడ పుట్టిస్తోంది. అమెరికా, దాని అనుంగు దేశాల్లో ప్రభుత్వ శాఖలు, భారీ సంఖ్యలో కంపెనీలు ఆ యాప్‌ను తమ ఫోన్లు, కంప్యూటర్లలో పెట్టుకోవద్దని, దాని సేవలను వినియోగించవద్దని ఆంక్షలు విధిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. చైనా సాంకేతికంగా ముందుకు పోకుండా అడ్డుకొనే క్రమంలో జో బైడెన్ 2022లో తెచ్చిన చిప్స్ చట్టం ప్రకారం డ్రాగన్ దేశానికి ఎలాంటి పరిజ్ఞానం, చిప్స్‌ను అందనివ్వకూడదు. ఒక వేళ ఇతర దేశాలు ముందుకు పోతే వాటి మీద కూడా ఆంక్షలు విధిస్తామని బెదిరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడవి దానికే ఎదురు తన్నుతున్నాయి. రక్షణాత్మక చర్యలకు ఎవరు పాల్పడినా అదే జరుగుతుంది. తగిన ప్రోత్సాహం, అవకాశాలను కల్పించాలేగానీ ఎవరైనా అద్భుతాలు సృష్టించగలరని ప్రత్యేకించి చైనా ఇప్పటికే నిరూపించింది. ఈ రంగంలో చైనా కంపెనీ విడుదల చేసిన డీప్ సీక్–ఆర్ఐ యాప్ పెను సంచలనం సృష్టించటమే కాదు, అమెరికా కంపెనీల వాటాల ధరలు పతనమై దాని చరిత్రలో లేని విధంగా దాదాపు లక్ష కోట్ల డాలర్లు (96,900) నష్టపోయేందుకు దోహదం చేసింది. పది సంవత్సరాల క్రితం అమెరికా ఓపెన్ ఎ.ఐ కంపెనీ (చాట్ జిపిటి సృష్టికర్త) నాలుగున్నర వేల మంది సిబ్బంది, 660 కోట్ల డాలర్ల పెట్టుబడితో ప్రారంభమైంది. అదే చైనా డీప్ సీక్ 200 మంది సిబ్బందితో ప్రారంభమై రెండు సంవత్సరాలు కూడా నిండలేదు. కోటి డాలర్లలోపు ఖర్చుతోనే యాప్‌ను అభివృద్ధి చేసినట్లు ది కొబెఇసీ న్యూస్‌లెటర్ స్థాపకుడు ఆడమ్ కొబెఇసీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఈ రెండు కంపెనీలు ఇప్పుడు ఎలా పోటీబడుతున్నాయో చూడండని పేర్కొన్నాడు. ఒక్క ఎన్విడియా కంపెనీ వాటాల ధరలే 60వేల కోట్ల మేర నష్టపోయాయి. ఆ కంపెనీ సిఇఓ 2,100, ఒరాకిల్ అధిపతి సంపద 2,760 కోట్ల డాలర్లు నష్టపోయారు. అమెరికా స్టాక్ మార్కెట్ చరిత్రలో ఇంత నష్టం ఇదే ప్రథమం. దాని మీద ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో సైబర్ దాడులు జరుగుతున్నాయి. అమెరికా కంపెనీలు ఒక యాప్‌ను తయారు చేసేందుకు పది కోట్ల డాలర్లు ఖర్చు చేస్తే చైనా కంపెనీ కేవలం 60 లక్షల డాలర్లతో వాటికి దీటైనదాన్ని రూపొందించింది. ఆధునిక చిప్‌లను, వాటిని తయారు చేసే యంత్రాలను చైనా కంపెనీలకు విక్రయించరాదని అమెరికా ఆంక్షలు విధించిన తరువాత డీప్ సీక్ తన సత్తా చాటింది. చిత్రం ఏమిటంటే అమెరికాకు చెందిన ఎన్విడియా కంపెనీ తన దగ్గర పాత తరం హెచ్ 800 రకం చిప్స్‌ను రెండు వేలు కొనుగోలు చేసి వాటిని వినియోగించామని డీప్ సీక్ ఇంజనీర్లు వెల్లడించారు. అందువలన చైనాకు ఆధునిక పరిజ్ఞానం అందకుండా మడిగట్టుకొని మంత్రాలు వేసిన వారు ఇప్పుడేం చేస్తారన్నది ప్రపంచానికి ఆసక్తి కలిగించే అంశం. చివరికి రద్దును అమ్మాలన్నా చైనా గనుక కొనుగోలుకు ముందుకు వస్తే ధనిక దేశాల కంపెనీలు భయపడే స్థితి వచ్చింది. ఇంత తక్కువ ఖర్చుతో చైనా యాప్‌లు తయారు చేస్తున్నపుడు వందల కోట్ల డాలర్లు ఖర్చు చేయటం అవసరమా అని అమెరికన్లలో సందేహాలు తలెత్తాయి. తాజా యాప్‌ను విడుదల చేయక ముందే అంటే జనవరి ప్రారంభం నుంచి డీప్ సీక్ కంపెనీ మీద సైబర్ దాడులు ప్రారంభమయ్యాయని చైనా భద్రతా సంస్థ ఎక్స్ లాబ్ వెల్లడించింది. అమెరికా, సింగపూర్, నెదర్లాండ్స్, జర్మనీ చివరికి చైనాలో చిరునామాలు కలిగిన సంస్థలు వేల సంఖ్యలో దాడులు జరుపుతున్నాయని, రానున్న రోజుల్లో ఇంకా పెరగవచ్చని కూడా హెచ్చరించింది. ఈ దాడులు జరుగుతుండగానే జనవరి 28వ తేదీన డీప్ సీక్–ఆర్ఐ మోడల్ యాప్‌ను మార్కెట్లో ప్రవేశపెట్టింది. ఇది అమెరికన్ ఏఐకి హెచ్చరిక అని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వర్ణించినట్లు సమాచారశాఖ మంత్రి కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. చైనా యాప్ విడుదలకు వారం రోజుల ముందు డోనాల్డ్ ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో సాంకేతిక రంగంలో తనకు అనుకూలమైన కొందరిని సమావేశపరచి కృత్రిమ మేథ, సంబంధిత రంగాలకు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 500 బిలియన్ డాలర్ల మేర ప్రాథమిక సదుపాయాలను కల్పించనున్నట్లు, అది సాంకేతిక రంగ భవిష్యత్‌కు తోడ్పడుతుందని ప్రకటించాడు. చైనాకు అడ్డుకట్ట వేసేందుకు కన్న కలలను అదే చైనా వారం రోజుల్లోనే ఆటతీరునే మార్చి వేస్తుందని ట్రంప్ ఊహించలేకపోయాడు. నిజానికి ఇతర చైనా కంపెనీలు ప్రపంచానికి సుపరిచితం తప్ప డీప్ సీక్ గురించి పెద్దగా తెలియదు. అలాంటి కంపెనీ అమెరికా సాంకేతిక రంగాన్ని, ఖరీదైన ట్రంప్ పథకాలను ఒకేసారి దెబ్బతీసింది. తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్, తరువాత జోబైడెన్ కూడా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక యంత్రాలు చైనాకు అందకుండా చూసేందుకు చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో అనేక రంగాల్లో చైనా ముందున్నప్పటికీ మైక్రో చిప్స్, ఏఐ రంగంలో వెనుకబడి ఉందని వెంటనే అమెరికాను అధిగమించటం జరిగేది కాదని అనేక మంది భావిస్తున్న తరుణంలో అది వాస్తవం కాదని స్పష్టం చేసింది, ఇప్పటికే చిప్స్ తయారీకి శ్రీకారం చుట్టిన చైనా ఆ రంగంలో కూడా త్వరలో తన సత్తా నిరూపించటం ఖాయం. ఏఐలో సంచలనాలు సృష్టించిన చాట్ జిపిటిని రూపొందించిన ఓపెన్ ఏఐ సంస్థ మరికొన్నింటిని పెంపొందించటానికి ట్రంప్ స్టార్‌గేట్ పేరుతో ఈ మొత్తాన్ని ఖర్చు చేసేందుకు పూనుకున్నాడు. ఈ రంగంలో అతిపెద్ద సంస్థలైన గూగుల్, మేటా, ఇతర పెద్ద సంస్థలను దీన్నుంచి మినహాయించాడు. చాట్ జిపిటిపై ప్రతి ఖాతాదారు మీద నెలకు రెండు వందల డాలర్లు ఖర్చు అవుతున్నదని, నష్టాల్లో ఉన్నట్లు ఓపెన్ ఏఐ చెప్పింది. నిజానికి ఇప్పటి వరకు ఈసేవ ద్వారా లాభాలు ఎలా వచ్చేదీ స్పష్టం కాలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉచితంగా అందుబాటులోకి వచ్చిన డీప్ సీక్ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదు. బైట్ డాన్స్ రూపొందించిన టిక్ టాక్, అలీబాబా, మూన్‌షాట్, ఝిపు వంటి చైనా కంపెనీలు ఇప్పటికే ఏదో ఒక రూపంలో అమెరికా సంస్థలను సవాలు చేస్తున్నాయి. మరోసారి అమెరికాను గొప్పదిగా చేయాలన్న ట్రంప్ మీద భ్రమలు పెట్టుకున్నవారు నేడు గాకపోతే రేపైనా కళ్లు తెరవక తప్పదు. డీప్ సీక్ కంపెనీ 2023 చివరిలో ప్రారంభమైంది. అంతకు ముందు దాని అధినేత లియాంగ్ వెన్‌ఫెంగ్ ఒక వెంచర్ కాపిటల్ సంస్థను నడుపుతున్నాడు. దాని వాణిజ్య వ్యూహాలను రూపొందించేందుకు కృత్రిమ మేథను వినియోగించాడు. తరువాత కంప్యూటర్ ప్రాతిపదికగా పని చేసే రెండు కంపెనీలను పదేళ్ల క్రితం ఏర్పాటు చేశాడు. ఆ క్రమంలో తలెత్తిన ఆసక్తి నుంచి డీప్ సీక్ యాప్ వెలువడింది. ఇటీవలి కాలంలో చైనా తనదైన శైలిలో అమెరికన్లకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నది. ప్రపంచంలో అతి పెద్ద నౌకాదళ శక్తిగా రూపొందింది. ఆరవ తరం యుద్ధ విమానాన్ని ప్రయోగించింది. ఇప్పుడు కృత్రిమ మేథ రంగంలో షాకిచ్చింది.

## పారదర్శకంగా స్థానిక సంస్థల

# ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

### - రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్-స్థానిక ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు (లోకల్ బాడీస్) తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి





సిరిసిల్ల, ఫిబ్రవరి 03,(తెలంగాణ పత్రిక):రాబోయే స్థానిక సంస్థ గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి స్థానిక ఎన్నికల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు (లోకల్ బాడీస్) లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా నమోదు, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్ , బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత , సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాల పై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పంచాయతీ, స్థానిక సంస్థ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మం డల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని ఆయన సూచించారు.

ఎంపిటిసి, జడ్పిటిసి ,గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నిర్మించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరిస్తూ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని ఆయన అదనపు కలెక్టర్ లను ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్‌ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకునే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎంపిటిసి ,జడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వదశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నామని , క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాలో మొదటి దశలో 137 గ్రామాల్లో 1188 వార్డులలో, రెండవ దశలో 123 గ్రామాల్లో 1080 వార్డులలో ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జిల్లా పంచాయితీ అధికారి శేషాద్రి, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డిప్యూటి జెడ్పీ సీఈవో గీతా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్బులో అక్రమాలు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కి ఫిర్యాదు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణి సందర్భంగా గిరిజన సంఘ నాయకులంతా కలిసి ఉమ్మడిగా,కొత్తగూడెం క్లబ్ లో జరుగుతున్న అవకతవకలపై ఫిర్యాదు చేయడం జరిగింది,ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్నటు వంటి ఏజెన్సీ ప్రాంతం అని జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్నటువంటి కొత్తగూడెం క్లబ్ సింగరేణి, ప్రభుత్వ ప్రోత్సాహంతో స్థానిక ప్రజల యొక్క ప్రయోజనాల కోసం స్పోర్ట్స్ క్లబ్ మరియు క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందిలి. ఆ తర్వాత సదురు కొత్తగూడెం క్లబ్ ను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు బైలా లో పొందపరచినటువంటి నియమ నిబంధనలు గాలికి వదిలేసి ఏకపక్ష నిర్ణయాలతో వ్యక్తిగత సొంత ప్రయోజనాల కొరకు కొత్తగూడెం క్లబ్ ని ఫంక్షన్ హాల్ ఇతరత్రా మార్పులు చేసి కొత్త వారికి ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీలకు సభ్యత్వం ఇవ్వకుండా పేదలకు సామాన్యులకు అందని విధంగా సుమారు లక్షల నుంచి 2 లక్షల వరకు కిరాయిలు పెంచి సింగరేణి మరియు ప్రభుత్వం యొక్క ఉద్దేశాలను నీరు కారుస్తున్నారు, కొత్త వారికి మెంబర్షిప్ ఇవ్వకుండా జాప్యం చేస్తూ మెజార్టీ ఎస్సీ ఎస్టీ బీసీల విషయంలో నిర్లక్ష్యంగా వివరిస్తున్నా బైలా లో ఉన్నటువంటి నియమ నిబంధనలను ఉల్లంఘించిన, సదురు వ్యక్తులపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి వివరించారు, అదేవిధంగా క్లబ్ కోసం ఏర్పాటు చేసిన నూతన కమిటీలో ఎస్సీ ఎస్టీలకు స్థానం లేనట్టు సమాచారం ఉన్నందున అట్టి కమిటీని వెంటనే రద్దుపరిచి, కొత్తగూడెం క్లబ్ మెయింటన్నాస్ పూర్తిగా ప్రభుత్వం లేదా సింగరేణి యాజమాన్యం బాధ్యతగా తీసుకొని, సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా కిరాయిలను తగ్గించి పేద బడుగు బలహీన సామాన్య వర్గాలు కూడా కార్యక్రమాలు నిర్వహించడానికి వీలుండే విధంగా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి,అందులో ఈ కొత్తగూడెంలో స్థిరా నివాసం నివసిస్తున్నటువంటి సామాన్య ప్రజలకు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మరియు మిగిలిన అన్ని కులాలు, సామాజికవర్గాలలో ఉన్నటువంటి వ్యక్తులను సభ్యులుగా చేర్చుకొని ఇట్టి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కి గిరిజన జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించి కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో,గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడు బాలాజీ నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోతు శివ నాయక్,సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్‌నాయక్, జాతీయ గోర్ బంజారా సమితి జిల్లా అధ్యక్షుడు బానోతు దుర్గాప్రసాద్,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ఇన్చార్జ్ బట్టు అరుణ్ నాయక్,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు నాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి జరుపుల లచ్చు నాయక్, జిల్లా నాయకులు బాలు నాయక్, భూక్య దేవ్ సింగ్ నాయక్,ధారావత్ రామ్నాథ్ నాయక్,రాంబాబు నాయక్,శ్రీనివాస్ నాయక్, ప్రతాప్ నాయక్,పెద్ద ఎత్తున గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3 :ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని వినోదన్న సైన్యం అధ్యక్షులు ఎగదండి రవి ఎర్రవలిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మండలంలోని పలు సమస్యల గురించి చర్చించారు కార్యకర్తల గురించి రవితో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేసినట్టు రవి తెలిపారు


## మల్లీడి నరసయ్య మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 03): ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ నాయకులు, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామ వాస్తవ్యులు మల్లీడి వెంకన్న తండ్రి –మద్దులపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ మల్లీడి అరుణ మామ నరసయ్య సోమవారం ఉదయం పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మల్లీడి వెంకన్నను చరవాణిలో పరామర్శించి, వారి తండ్రి మృతిపట్ల సంతాపం తెలిపారు. మల్లీడి నరసయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మల్లీడి వెంకన్నకు పలువురు పరామర్శ: మల్లీడి నరసయ్య పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, ఖమ్మం రూరల్ మాజీ జడ్పీటీసీ వరప్రసాద్ ముదిగొండ మాజీ ఎంపీపీ హరిప్రసాద్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, వాకదాని కోటేశ్వరరావు తో పలువురు బిఆర్ఎస్ నాయకులు సందర్శించి ఘనంగా నివాళ్లు అర్పించి, అనంతరం మల్లీడి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు అభినందనీయం

### - జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్



జిల్లా కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక): అత్యవసర వైద్య సేవలు, సికిల్ సెల్–తలసేమియా వ్యాధి గ్రస్తులకు, రక్తనిధి కేంద్రం ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ నగర్ లో గల రెడ్ క్రాస్ సొసైటీ ఆనంద నిలయం (వృద్ధులు, అనాధ పిల్లల ఆశ్రమం)లో తల సేమియా–సికిల్ సెల్ వార్డు నూతన భవన నిర్మాణం కొరకు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బొప్పు సతీష్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాలో ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు, గర్భిణులకు అత్యవసర సేవలు అందించడం, తల సేమియా –సికిల్ సెల్ వ్యాధి గ్రస్తులకు వైద్య సేవలు అందించడంలో విశేష సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో తల సేమియా–సికిల్ సెల్ వార్డు నూతన భవన నిర్మాణం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసి వ్యాధిగ్రస్తులకు సేవలు అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో రక్తదాన శిబిరాలు నిర్వహించి ఔత్సాహికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్త నిల్వలను అత్యవసర సేవలు అవసరం ఉన్న వారితో పాటు సికిల్ సెల్ వ్యాధి గ్రస్తులకు అవసరం నిమిత్తం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎం. సి. సభ్యులు మధుసూదన్ రెడ్డి, సత్యపాల్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





నస్పూర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పూదరి సునీల్ తన తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించారని, తనకు ఈ–శ్రమ్ కార్డు ప్రమాద భీమా వర్తిస్తుందని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. టి.వి. జె. ఎస్. జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తన దరఖాస్తులో మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ శివారులో గల భూమిని కొనుగోలు చేయడమే కాకుండా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సి. ఐ. టి. యు. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో విద్యార్థులు, ప్రజల అవసరాలను గుర్తించి ఆధార్ కేంద్రాలు అన్ని మండలాలలో ఏర్పాటు చేయాలని కోరారు. బెల్లంపల్లి మండలం పెద్దన పల్లి గ్రామానికి చెందిన కాదాసీ రాయపోసు తన పేరిట గల భూమిని తన కొడుకు ఫోర్జరీ సంతకాలు చేసి తన పేరిట మార్పు చేసుకున్నాడని, ఈ మార్పును రద్దు చేసి భూమిని తన పేరిట మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం గోపాల్ వాడ ప్రాంతానికి చెందిన కె. భారతి, బుర్ర దేవిక తాము గత సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన పూలబోయిన వెంకమ్మ తనకు భీమిని మండలం చిన్న గుడిపేట గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ధరణి లో ఇట్టి భూమి నిషేధిత భూమి మీద చూపుతోందని, నిషేధిత జాబితా నుండి తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన దుర్గం అంజు గంగారం గ్రామంలో ఆశ కార్యకర్త పోస్టు లేక స్థానిక గర్భిణీలు, వృద్ధులు, పిల్లలు సకాలంలో మందులు అందక ఇబ్బంది పడుతున్నారని, తనకు అవకాశం కల్పించి ఉపాధి అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన ముక్క శ్యాంసుందర్ తనకు మంచిర్యాల పట్టణంలోని బెల్లంపల్లి చౌరస్తా సమీపంలో భూమి ఉందని, ఇట్టి భూమికి గల త్రోవలో కొంత భాగాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేయడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ముంతజబొద్దీన్ తన ఇంటికి ఉన్న ఏకైక దారికి అడ్డుపడుతున్న వారిపై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి ధరలు తగ్గిస్తే మిల్లులపై చర్యలు తీసుకుంటాం..

## - పత్తిని నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకు రాగలరు

### - పత్తిని నీళ్లు చల్లకుండా తేమ శాతం తక్కువ వచ్చేల తీసుకురావాలి- మార్కెట్లో వేసిన ధరలు పై కోత విధించకూడదు..

హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మార్కెట్ పరిది లో ఉన్నటువంటి సమస్త రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా! మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ మీరు పండించిన పత్తిని నేరుగా మార్కెట్ యార్డ్ కి వచ్చి పత్తిని అమ్ముకోగలరు. దళారులను నమ్మి మోసపోకుండా మార్కెట్ కి వచ్చి అధిక ధరలను పొందగలరు. సీసీఐ వారికి అమ్ముకొనే రైతులు మీ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, తీసుకొని వచ్చి జమ్మికుంట పరిధిలో వున్నా సీసీఐ కి కేటాయించిన (08) జిన్నింగ్ మిల్లు లో అమ్ముకోగలరు. రైతులకు మార్కెట్ యార్డ్ లో ఏ ధర పలికిందో మిల్లుల వద్ద కూడ అదే ధరలు ఉండేలా చూడాలి తేడావచ్చిన చోమా ద్రుష్టి కి తీసుకొని వస్తే మిల్లుల పై చర్యలు తీసుకుంటాము. అలాగే రైతులు మీరు పండించిన పత్తిని నీళ్లు చల్లకుండా తేమ శాతం తక్కువ వచ్చేల తీసుకొని వస్తే మంచి ధర లభిస్తుందని మార్కెట్ ఛైర్ పర్సన్



పుల్లూరి స్వప్న – సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , డైరెక్టర్ లు మరియు కార్యదర్శి మల్లేశం మార్కెట్ సిబ్బంది, ఆడ్తి మరియు ఖరుదు దారులు, గుమస్తాలు, హమాలి, దాడువై కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 7న హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు

## గోడపత్రాల ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు యాదగిరి మాదిగ

వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 03తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలోఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో నిర్వహించ నున్న హలో మాదిగ చలో హైదరాబాద్, లక్ష డబ్బులు వెయ్యి గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి పిలుపునిచ్చారు. మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తుందనిఅన్నారు. ఈనెల 7 నిర్వహిం



చను న్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిన అంబేద్కర్ భవనాన్ని రక్షించాలి

## కలెక్టర్కు వివరించిన ప్రజా సంఘాల నాయకులు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ భవన్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని,రక్షణ పర్యవేక్షణ లేక శిధిలావస్థకు చేరుకుంటుందని, ప్రజాసంఘాల చేతిలో ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చెందిన అంబేద్కర్ భవన్ ప్రభుత్వం చేతిలోకి పోయిన తర్వాత ఎవరి పర్యవేక్షణ లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని,అటుగా వెళ్లే ప్రజలకు మరియు హాస్టల్ విద్యార్థులకు. ఇబ్బందిగా మారిందని రాత్రిపూట తాళం పగలగొట్టి మందు బాటిళ్లు కాల్చిన సిగరెట్లు అలాగే కండోమ్, ప్యాకెట్లు కూడా ఉండడం చాలా విచారకరం, అని వాటికి సంబంధించిన ఫోటోలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. కావున కలెక్టర్ వెంటనే స్పందించి ప్రజాసంఘాలతోఅభివృద్ధి కమిటీ జాయింట్ బ్యాంక్ అకౌంట్ ద్వారా లావాదేవీలు జరిగేలా, చూడాలని ప్రజలకు ఉపయోగపడేలా ఇంకా అభివృద్ధి పరచాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాం,ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు మాదిగ,జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు చదలవాడ సూరి మాదిగ,జాక్ నాయకులు మోదుగు జోగారావు, పాల్గొన్నారు.

# మిషన్ మధుమేహ (షుగర్) పరీక్షలు



పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక )పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని ఉప కేంద్రాలలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ మధుమేహ (షుగర్) పరీక్షలు నిర్వహించాలని,వనపర్తి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆదేశాలతో ఉచిత మధుమేహ షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 03 నుండి ఫిబ్రవరి 28వ తారీకు వరకు ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, డాక్టర్లలితా కావ్య తెలియజేశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి, కార్మికులకు ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహిం చడం జరిగింది.పట్టణ,మండల ప్రజలందరూ వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఉచిత మధుమేహ సుగర్ పరీక్షలు కు అందరూ సహకరించగలరు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి సార్, మేనేజర్ గణేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్స్ పార్వతమ్మ, లీలమ్మ, స్వరూప, హెల్త్ అసిస్టెంట్ లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03:కేంద్ర బడ్జెట్?లో తెలంగాణపై చిన్నచూపు చూశారని నుడా ఛైర్మన్ కేశ వేణు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. సోమవారం నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో నిరసన తెలిపరు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు రూ.1,60,000 కోట్ల పన్ను కడుతున్నారని, కానీ బడ్జెట్లో మాత్రం నిధులు కేటాయించక పోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణాకు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. తెలంగాణ ప్రజలు పన్నులు కట్టడం లేదా అని ప్రశ్నించారు. ఈ విషయమై బీజేపీ నాయకులను ప్రజలు నిలదియాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్? అంతిరెడ్డి రాజారెడ్డి, రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, అబుద్ బిన్, రాష్ట్ర మైనారిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉబెద్ బిన్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను మించిన దైవం లేదు

తుర్కపల్లి, ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక తల్లిదండ్రులను మించిన దైవం లేదని సహజ కవి మెరుగు వెంకట దాస్ అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో శ్రీ సత్య ప్రకాశానందగిరి స్వాముల వారి 23వ పుణ్య ఆరాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాహారోహణ, సత్య ప్రకాశానంద స్వాముల విగ్రహానికి అభిషేకాలు, గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్రనామం, మాతృ పితృల పూజ, మాతృ పితృ సేవ సంకల్పితులకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని కంటే మించిన దైవం తల్లిదండ్రులేనని అన్నారు. తల్లిదండ్రులను పూజించడం దేవుని పూజించడంతో కంటే ఎక్కువ అని అన్నారు? ఈ కలియుగంలో తల్లిదండ్రులను పూజించడం డాక్టర్ అంబటి చేన్న కిష్టయ్య విమల దంపతులు చేస్తున్న పూజలు సంతోషకరంగా ఉన్నాయని ,వీళ్లను ఆదర్శంగా తీసుకొని సమాజం మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకర్ణి రమాదేవి, గుడి గంటల రాములు, డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ,



గడ్డం నరసింహారెడ్డి, వేదానంద స్వామి, యాదగిరి ,నిత్యానంద స్వామి, శోకం వేమన కృష్ణ ,మెరుగు సదానందం, గోధుమ కుంట పోచయ్య, డాక్టర్ శ్వేతా వినోద్, శ్రీలత విద్యాసాగర్, డాక్టర్ సునీత డాక్టర్ అరుణ సాగర్, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి ,సహజ కవులు, భక్త బృందం, సామాజికవేత్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామ ప్రజలకు న్యాయం చేస్తాం

## -అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడ్యాల గ్రామస్తులు ములుగు తహసీల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందించారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామమైన మామిడ్యాల గ్రామస్తులు తమకు పరిహారం కింద ప్యాకేజీలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు రాలేదని సోమవారం ములుగు తహసీల్దార్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో మాట్లాడుతూ మాకు ఏడు సంవత్సరాల నుండి రేపు మాపు అని టైం పాస్ చేస్తున్నారని, న్యాయంగా మాకు రావాల్సిన పరిహారాన్ని మాకు అందించాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఇప్పటికీ చాలాసార్లు సంవత్సరాల నుండి ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి మేము అలసిపోయామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మా యందు కనికరం చూపి మాకు పరిహారం ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. మేము పుట్టిన స్థలం, మా పెద్దలు సంపాదించిన స్థలాన్ని కోల్పోయిన న్యాయం చేయరా అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అనర్హులైన చాలామందికి ప్యాకేజీలు ఇల్లులు ఇచ్చారని అర్హులమైన మాకు ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రభుత్వం గుర్తించడం లేదని గ్రామంలోని పెద్ద మనుషులు వారికి సంబంధించిన వారికి మాత్రమే పరిహారం ఇప్పించారని వారు అన్నారు. న్యాయబద్ధంగా మేము పోరాడుతున్నామని మాకు కచ్చితంగా రావాల్సిన పరిహారం ప్యాకేజీలు



ప్రభుత్వం అందించాలని వేడుకున్నారు. గ్రామం కాళీ చేసే సమయంలో అధికారుల మాటలు విని మేము కాళీ చేశామని, అయినా కూడా మమ్మల్ని ఇప్పుడు గుర్తించడం లేదని వారు అన్నారు. గ్రామంలోని పెద్దమనుషులు మాకు న్యాయం చేయకుండా మమ్మల్ని కొండపోచమ్మ సాగర్లో ముంచారని బాధితులు వాపోయారు. ఇప్పటికైనా మాకు న్యాయబద్ధంగా ప్యాకేజీలు ఇప్పించాలని సిద్ధిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ అమీద్ తో గోడు వెళ్ళబోసుకున్నారు. కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామస్తులకు న్యాయం చేస్తాం అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ములుగు తహసిల్దార్ కార్యాలయంలో పంపు గ్రామం మామిడ్యాల బాధితులతో మాట్లాడారు. త్వరలో మీ సమస్యలను తీరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎవరు అధైర్య పడద్దని అందరికీ సమ న్యాయం చేస్తామని అన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో సోమవారం ఎమ్మార్వో ఆరిఫాతో ముంపు బాధితులు ప్యాకేజీల గురించి చర్చించగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఆర్డిఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, ఇందిర దంపతులకు ఘన సన్మానం

## కౌన్సిలర్స్ గా ప్రజలకు మీరు చేసిన అభివృద్ధి,సేవలు మరవలేనివి.. అభినందించిన వార్డు ప్రజలు మహిళలు.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని, 23 వ వార్డు మాజీ కౌన్సిలర్స్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై. శ్రీనివాస్ రెడ్డి, ఇందిర దంపతులను వార్డు ప్రజలు మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పూలమాలలు సాల్వాలువేసి ఘనంగా సత్కరించారు,వార్డు అభివృద్ధి, ప్రజలకు మాజీ కౌన్సిలర్లు వై. శ్రీనివాస్ రెడ్డి, ఇందిర లు చేసిన సేవలను ఎప్పటికీ మర్చిపోమని మాజీ కౌన్సిలర్లు దంపతులను అభినందించారు,ఈసందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, ఇందిర దంపతులు మాట్లాడుతూ, కౌన్సిలర్ అంటే రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ కుడిగా భావించి వార్డు ప్రజలంతా కుటుంబంగా తలచి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరిగిందని, వార్డు ప్రజలు అందించిన ఆదరణ సహాయ సహకారాలను ఎప్పటికీ మర్చిపోలే మని ,ఎప్పుడూ ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ఎప్పుడైనా ఎక్కడైనా తెలిసి తెలియక తప్పులు దొర్లిన ఎవరినైనాబాధించిన క్షమించమని వేడుకున్నారు.పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షమే నిలబడి ముందుకు సాగుతామని వారు ప్రజలకు హామీ ఇచ్చారు.



## మహమ్మద్ అమిద్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కుమారులు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 2): ఖమ్మం నగరం ఖమ్మం వాస్తవ్యులు మహమ్మద్ అమిద్ జయంతి సందర్భంగా అన్న క్యాంటీన్ నందు సుమారు 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారి కుమారులు మహమ్మద్ సమీ, షారుక్ అర్పత్, తన తండ్రి జయంతిని పురస్కరించుకొని తన తండ్రి జ్ఞాపకార్థం వారి యొక్క ప్రేమ అభిమానాలు అన్నా క్యాంటీన్ సభ్యులతో పంచుకున్నారు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అనేది పలు రకాలైనటువంటి మంచి కార్యాల్లో ఇది కూడా ఒక గొప్ప కార్యం అని పలువురు అభినందిం చడం జరిగింది.

## సదరం స్లాట్ ల కోసం మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి : మధుసూదన్ రాజు


పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి): మహబూబాబాద్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా లో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపుల ద్వారా నిర్వహించి, అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ లను ఇచ్చుటకు గాను, ఫిబ్రవరి–2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను, రేపు అనగా 04.2.2025 నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును. కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని, వారికి వచ్చిన తేదీన సదర%శీ% క్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

## పేకాడుతున్న 14 మంది అరెస్ట్



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03:వేల్పూర్ మండలంలోని పడకల్ గ్రామంలో పేకాడుతున్న 14 మందిని అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య తెలిపారు. గ్రామంలోని కోళ్ల ఫారంలో ఆదివారం రాత్రి పేకాడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేశారు. 14 మందిని పట్టుకుని వారి వద్ద నుంచి 13 సెల్ ఫోన్లు, రూ. 35,460 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## హీరా గ్రూప్ స్కూల్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ డిజిఐడిసి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 3) జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల్ హద్నూర్హిర గ్రూప్ స్కూల్ మొదటి వార్షిక ఉత్సవం సందర్భంగా న్యాల్కల్ మండల్ హద్నూర్ గ్రామంలో జామే మజీద్ గ్రౌండ్లో హీరా స్కూల్ మొదటి వార్షిక ఉత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు స్కూల్ డైరెక్టర్ ముఫ్తీ సుబ్బుర్ సబ్ స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా టి జి ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకోవాలని అందుకు ఉపాధ్యాయులు తమ వంతు చొరవ తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మక్సుద్ అక్బర్ అక్రమ్ తదితరులు ఉన్నారు

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

తుర్కపల్లి ,ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక :తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణుడు అప్పల గోపాల శర్మ ఆధ్వర్యంలో సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ఉపాధ్యాయురాలు సంతోషి, రాధా, రాజేశ్వరి ,శైలజ, కల్పన, శిరీష, లావణ్య ,జకియా విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.



# అట్టహాసంగా కొనసాగుతున్న ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపులు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్





ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: బీఆర్ఎస్ ములుగు జిల్లా,నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ములుగు జిల్లా కేంద్రంలోని భూక్య జంపన్న ఆధ్వర్యంలో నేడు 11వ విడత ఉచిత కంటి ఆపరేషన్ క్యాంప్ మరియు బిపి,షుగర్ తదితర సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు క్యాంపు ములుగులో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో బీపీ షుగర్ కంటి చెకప్ దాదాపు 144 ఓపి చూ డగా అందులో 44 మంది కంటి ఆపరేషన్ కు హైదరాబాద్ శంకర హాస్పిటల్ కు పంపించడం జరిగింది. ప్రజలు కంటి సమస్యలతో 100 కు 30 మంది మనము తీసుకునే ఆహారపు అలవాట్లతో అదేవిధంగా సెల్ ఫోన్స్,టీవీలు చూడడం వల్ల చాలామంది కంటి సంబంధ సమస్యలతో బాధపడుతున్నవారు ఉన్నారు.ఇలాంటి క్యాంపులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఫీనిక్స్ ఫౌండేషన్తో కలిసి ఇంకాఎన్నో,ఎన్నెన్నో క్యాంపులు నిర్వహించడం వలన పేద ప్రజల సమస్యలను నివారించావచ్చు నే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని భవిష్యత్తులో కూడా ఆరోగ్యానికి సంబంధించిన వివిధ క్యాంపులు కూడా నిర్వహిస్తామని భూక్య జంపన్న తెలిపారు.

నిరుపేద ప్రజలకు ఏదో ఒక విధంగా సేవ చేయాలనే దృక్పథంతో ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ రోజుల్లో కూడా నేనున్నానంటూ ఏదో ఒక రూపంలో సమాజానికి తిరిగి ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వస్తూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు మళ్లీ ప్రపంచాన్ని చూసే విధంగా చూపు వచ్చే విధంగా పున:జన్మాన్ని తిరిగి వచ్చే విధంగా కృషి చేస్తున్న కృషివలుడు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తూ ప్రజల పెన్నిధిగా పేరుపొందుతూ జీవితాంతం ప్రజల గుండెల్లో నిలిచిపోయే వ్యక్తిగా సేవలు చేస్తున్న జంపన్న గారు ప్రజలపై ఉన్న మమకారంతో ప్రజాసేవకు అంకితమైన వీరికి తప్పక ప్రజల ఆధారాభిమానాలు అందుతాయని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపరేషన్ కు వెళ్తున్న కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు మాట్లాడుతూ మేము మాలాంటిపేద ప్రజల కోసం మా శ్రేయస్సు కొరకు ఇంతటి సదుపాయం కల్పిస్తున్న వీరికి తప్పకుండా మా పెద్ద కొడుకు వలె ఎల్లప్పుడూ మా గుండెల్లో ఉంటాడని మాకు సహాయం చేస్తున్న భూక్య జంపన్న కి జీవితాంతం మేము రుణపడి ఉంటామని వారు తెలిపారు.గుండాలపు రాజు గంగపుత్ర , వీరబోయిన రాజేందర్ ముదిరాజ్,బాదావత్ రాజ్ కుమార్, అన్నారపు నాగర్జున కన్నెబోయిన విక్రమ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్, మంగులాల్, కిట్టు నాయక్, జన్ను దేవేందర్, ప్రసాద్ గౌడ్, నిరంజన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# రోడ్డుని నిర్బంధిస్తున్న వ్యాపారస్తులు పాదరక్షకులకు ఇబ్బందులు అవుతున్న వైనం

**- ట్రాఫిక్ నిబంధన కోసం బార్ గేట్లు ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ- కాసులకు కక్కుర్తి పడి అనుమతులు ఇస్తున్న పంచాయతీ శాఖ- రహదారి దాటే సమయంలో పలు యాక్సిడెంట్లు గురైన పట్టణవాసులు- ప్రజల శ్రేయస్సును పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం- చోద్యం చూస్తున్న వివిధ శాఖల అధికారులు- పట్టించుకోని పంచాయితీ యంత్రాంగం**





సుజాతనగర్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మెయిన్ రోడ్డు పైకి కొన్ని కిరాణా షాపులు నిబంధనలకు విరోధంగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు వ్యాపారస్తులు తమకు ఇష్టానుసారం గా వ్యాపారాలను కొనసాగించడంతో పాదరక్షకులకు అనేక ఇబ్బందులు గురవుతున్నారు ఖమ్మం నుంచి కొత్తగూడెం వస్తున్న బస్సులు రోడ్డు మీద నిలిపివేయడంతో వెనక నుంచి వచ్చిన బస్సులు గాని లారీలు గాని కనిపించకపోవడం పలు సందర్భంలో యాక్సిడెంట్లు జరగటం సర్వసాధారణమైంది

దీంతో అనేక సందర్భంలో ట్రాఫిక్ జామ్ కూడా కావటం అటువంటి సందర్భంలో బస్సు డ్రైవర్ బస్సును కదిలించడంతో బస్సు కిందపడి గతంలో అనేక మంది పేద ప్రజలు మరణించినప్పటికీ ఇటు పంచాయతీ సిబ్బంది కానీ అటు వ్యాపారస్తులు వారి ధోరణి మార్చుకోలేదని తెలుస్తుంది.కూడలిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కొరకు మెయిన్ రోడ్ లో ఉన్న రోడ్డుకి పోలీస్ శాఖ బార్కేట్లతో మూసివేయటం మంచిదే అయినప్పటికీ అక్కడ భారీ వాహనాలు తిరగటానికిచాలా ఇబ్బందికరంగా మారిందని అధికారులు స్పందించి రోడ్డు పక్కన షాపులు తొలగిస్తే కొంతమేరకు యాక్సిడెంట్లు తగ్గే అవకాశం ఉంటుందని పట్టణం వాసులు కోరుకుంటున్నారు

అలాగే కొందరు ఆటోలు బైకు వంటి వాహనాలను రోడ్డుపై పెట్టడం తో కొందరు అధికారులు చలానాల సైతం చేయటం సర్వసాధారణం అయిందని అధికార యంత్రాంగం వెంటనే షాపులు తొలగిస్తే వాహనాలకు గాని పాదచర్లకు గాని ఇబ్బందులు కలగవని ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించాలనే అలాగే కొందరు పంచాయతీ సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి వ్యాపారస్తులు వత్తాసు పలుకుతూ వారి వ్యాపారాలు సాగించేందుకు ద్రోహత పడుతున్నారని అందువల్ల ఇటువంటి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని పంచాయతీ సిబ్బంది స్పందిస్తేనే తప్ప ఇలాంటి వాటిని నిర్మూలించుటకు ఎవరికి అర్హత ఉండదని పట్టణవాసులు మండిపడుతున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి సుజాతనగర్ ప్రధాన రహదారిలో వ్యాపారస్తుల కొట్టును తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు

# రసవత్తరంగా రాష్ట్రస్థాయి అండర్ 15 రగ్బీ పోటీలు



నస్పూర్, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):ఈ నెల 1,2,3 తేదీలలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి ప్రగతి మైదాన్ స్టేడియం లో జరుగిన పోటీలకు రాష్ట్రం లోని 25 జిల్లాల నుండి 550 మంది క్రీడాకారులు, క్రీడాకారిణిలు పాల్గొనగా పోటీలు రసవత్తరంగా సాగాయి. అమ్మాయిల పోటీలలోమొదటి స్థానానికి జరిగిన పోటీలో రంగారెడ్డి 15–0 తేడాతో గెలిచి మొదటి స్థానం సాదించగా మెడక్ జిల్లా రెండవ స్థానం సాధించగా మూడవ స్థానానికి జరిగిన పోటీలో వికారాబాద్ 10–0 తో సంగారెడ్డి పై గెలిచి కాంస్య పతకం సాధించింది. బాలుర విభాగంలో మొదటి స్థానం కోసం జరిగిన పోటీలో రంగారెడ్డి జిల్లా నల్గొండ పై 50–05 తో గెలుపొందగా మూడవ స్థానానికి జరిగిన మ్యాచ్ లో నారాయణపేట నిజామాబాద్ పై 5–0 గొలుపొంది మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఈ క్రీడాపోటీలలో మంచి ప్రతిభ చూపిన 12 మంది అమ్మాయిలను, 12 మంది అబ్బాయిలను జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, జాతీయ స్థాయి పోటీలు ఈ నెల 11 నుండి 17 వ తేది వరకు మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లోని లక్ష్మీ బాయి ఫిజికల్ ఎదుకేషన్ కాలేజ్ లు లో జరుగుతాయని రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, కరణం గణేష్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు మహేష్, అబ్బయ్య, తరుణ్ రెడ్డి, రఘు, పృథ్వి, అజయ్, సందీప్, నిరంజన్, శ్రీకాంత్, మనోహర్, ఆర్గనైజర్ లు నర్సింలు దేవేందర్, సురేష్, లక్ష్మణ్, రాజేందర్, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గుండు సున్నా

### - ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు బడ్జెట్ సాధించింది ఏమీ లేదు



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి03(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు.ఇద్దరు కేంద్ర మంత్రుల ఉండి కూడా రాష్ట్రానికి నిధులను రాబట్టడంలో విఫలమైనారన్నారు.రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలను గెలిపిస్తే నిధులను తీసుకురావడంలో విఫలమైనారని తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి వసూలు చేస్తే తిరిగి తెలంగాణకు 40 పైసలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కూడా అన్యాయం చేసిందని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి అనేక నివేదికల ద్వారా నిధులు కేటాయించాలని, విభజన హామీలు నెరవేర్చాలని తెలిపిన బిజెపి ప్రభుత్వం తెలంగాణపై కక్ష కట్టి నిధులు కేటాయించక పోవడం దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మర్క పద్మ గౌడ్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పల్లె సుధాకర్, కూతురు చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే సమస్యలపై పోరాడుతా



నస్పూర్, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక): టీచర్ ఎమ్మెల్సీ గా అవకాశం ఇస్తే టీచర్ల సమస్యలపై పోరాడుతానాని తిరుమల్ రెడ్డి ఇన్నారేడ్డి తెలిపారు. టీచర్ గా 37సంవత్సరాల అనుభవం ఉన్న నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని వ్యాపారాలు చేసుకునే వారికి అవకాశం ఇస్తే మన సమస్యలపై పోరాడకుండా ఉంటున్నారని, మన సమస్యలు తెలిసిన వ్యక్తిగా నాకు అవకాశం ఇవ్వాలన్నారు. సిపిఎస్ రద్దు కోసం పోరాడుతానని, గత ఎమ్మెల్సీలు మాటల వరకే పరిమిత మైనరాని, సిపిఎస్ వలన కలిగే ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా పోరాడుతనన్నారు. ప్రధాన సంఘాల నుండి టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న అభ్యర్థులు సిపిఎస్ ను రద్దు చేసి వస్తే టీచర్స్ ఆదరిస్తారని అలా కాకుండ ప్రతిసారి లగే ప్రయత్నం చేస్తామంటే టీచర్స్ నమ్మే పరిస్థితి లేదన్నారు. ఐదు రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానం వచ్చినట్లే మన రాష్ట్రంలో కూడా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తానన్నారు. కర్పొరేట్ శక్తులు కావాలా, మీ సమస్యలు తెలిసిన వ్యక్తి కావాలా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా టీచర్స్ అలోచించాలన్నారు. నాకు అవకాశం ఇస్తే ఏకికృత సర్వీస్, గురుకుల, కేజీబీవీ టీచర్స్ సమస్యలు, నగదు రహిత వైద్యం, కోట్ల రూపాయల పెండింగ్ బిల్స్ వచ్చేలా చేస్తానని, ప్రతి జిల్లాకు కమ్యూనిటీ హాల్స్, టీచర్ల సమస్యలు పరిష్కరిస్తానాని తెలిపారు.

## మృతి చెందిన జనసేన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 3: కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామానికి చెందిన బర్మా నాగేష్ అనే జన సైనికుడు ఇటీవల శుక్రవారం రోజు సాయంత్రం 7:30 కు చింతలపేట గ్రామంలో జరిగిన యాక్సిడెంట్లో తన ప్రాణాలను కోల్పోవడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పాడు అదేవిధంగా జనసేన క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కారణంగా 5,00,000 /– ఇన్సూరెన్స్ కు అప్లై చేయడం జరిగింది ఆ చెక్కు రాగానే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు తెలిపారు మరియు ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు రాధారం ప్రభాకర్,ఆరే నరేందర్, మాసం విజయ్, పేట అభినవ్, శశి ప్రశాంత్, మధుకర్ సాయి, కుమార్, రమేష్ అరుణ్, శ్రీకాంత్, వినోద్, లక్ష్మణ్, ఆనంద్, రమేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మండల పరిధిలోని తొమ్మిది ఎంపీటీసీ స్థానాల తుది వివరాలు విడుదల - ఎంపీడీవో సునీల్ కుమార్



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 03,, తెలంగాణ పత్రిక :పినపాక మండల పరిధిలోని 9 ఎంపీటీసీ స్థానాల తుది జాబితా విడుదల చేశామని పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్ తెలియజేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆ జాబితా ను ప్రదర్శించినట్లుగా తెలియజేశారు. ఫిబ్రవరి 2, 3 తేదీలలో అభ్యంతరాలను స్వీకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సోమవారం ఎంపీటీసీ స్థానాల తుది జాబితా ప్రదర్శించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఆఫీస్ సబార్డినేట్ బాల కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు కొండారెడ్డి, లలిత,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## తాటి మాను వాగుపై కను 'విందు'చేసే మంచు పరుపు

పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మున్సిపల్ పట్టణ పరిధిలో చెలిమిళ్ళ ఊరుకు అందుబాటులో ఉన్న తాటిమాను వాగు పై, సోమవారం రోజు సూర్యుడు ఉదయిస్తున్న సమయంలో వాగు, పొలాలపై మంచు కొండలే వచ్చి పరుపుల పరుచుకున్నట్లుగా ఆశ్చర్యానికి గురి చేస్తూ, కనువిందు చేసింది.ఇలాంటి అద్భుత దృశ్యం పంచభూతాల కే సాధ్యం.



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టి జి ఎస్ సి సి డి సి మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది(ఫిబ్రవరి 3)సంగారెడ్డి జిల్లా కేంద్రం కంది ఎల్.ఎన్ కన్వెన్షన్ లో 02-02-2025 రోజు రాత్రి జరిగిన టీజీటీపిసి మాజీ చేర్మెన్ మఠం భిక్షపతి కుమార్తె జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రావు గార్లతో కలిసి టి జి ఎస్ సి సి డి సి మాజీ చేర్మెన్ వైనరోత్తంపాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చేర్మెన్ మంజుళ జైపాల్ రెడ్డి బాలయ్య శివకుమార్ మాణిక్యం బుచ్చిరెడ్డిరవికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



వేదాపురం( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 3:ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు సంబంధించి రైతులకు ఐదు లక్షల రూపాయల వరకు కిసాన్ క్రెడిట్ రుణాలు పెంపుదల మరియు చిన్న మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు మరియు చిరు ఉద్యోగులకు ఆదాయ పన్ను వర్తింపు విషయాల్లో బడ్జెట్ ఆనంద దాయకంగా ఉందని తెలియజేస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లా పార్టీ సూచన మేరకు జిల్లా కౌన్సిల్ మెంబర్ అయినటువంటి సునీల్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సంక వేమ సుందర్ , జిల్లా సెక్రటరీ రఘురాం ,మండల జనరల్ సెక్రెటరీ సాధన పల్లి విజయ్ ,,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోకిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిమ్మిడి సడలమ్మ దశ దినకర్మలకు హాజరై సంతాపం తెలిపిన బొమ్మెర శ్రీనివాస్ మాదిగ



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో జిమ్మిడి సడలమ్మ దశ దినకర్మ పినపాక మండలం మల్లారం గ్రామంలో సోమవారం సంతాప కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. సడలమ్మ లేని లోటు ఆ కుటుంబానికే కాదు ఉద్యమానికి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల హక్కుల కోసం తపించిన రాష్ట్ర కమిటీ మెంబర్ సడలమ్మ ఆశయాల కోసం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కండె రాములు, ఇనమల వెంకటేశ్వర్లు,పినపాక మండల కమిటీ కన్వీనర్ జాడి కిరణ్, బిల్లా రాధా, గౌరవ సలహాదారులు, వల్లపాక నాగేశ్వరరావు, జాడి లక్ష్మయ్య, జాడి రాంబాబు, గోమాస్ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న చిగురుమామిడి మండల కళాకారులు

చిగురుమామిడి,ఫిబ్రవరి03 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ మార్కెట్ చౌరస్తాలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండలానికి చెందిన సుందరగిరి, చిగురుమామిడి,రేకొండ, లంబాడిపల్లె గ్రామ కళాకారులు భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కీర్తనలు ఆలపించారుఈ భజన కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికి దేవాలయ కార్యక్రమ నిర్వాహకులు ప్రశంస పత్రం ఇచ్చి స్వామివారి మెమొంటోతో పాటు శాలువాతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్,గందె కొమురయ్య,జవ్వాజి రాములు,చందబోయిన పరశురాములు,ఎను కుల తిరుపతి,మొగిలి బొందయ్య, దుడ్డెలా రవి,మెడబోయిన రాజయ్య, చిట్టంపల్లి మురళి, గూళ్ళ కొమురయ్య,పెసరి బాలయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, మల్లం బాలయ్య,నిలిగొండ కిషన్,అనుబోజు బాలకృష్ణ, చంచల శ్రీహరి,మోరా వెంకటమల్లు,శ్రీరామోజు రాములు,చల్లారపు శేఖర్, గందె రాములు,సంపత్ రెడ్డి, కుమార్ రెడ్డి,గంగుల లింగం, చందబోయిన మల్లయ్య, అశోక్,సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు

## కష్టపడి చదివితేనే ప్రయోజకులు అవుతారు

### - విద్యా సరస్వతి అమ్మవారి కటాక్షం ఉంటుంది - వర్గల్ విద్యా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక):విద్యకు సంబంధించిన ఆస్తి ఎన్నటికీ తరగనిదని, మిగతా ఆస్తులను పోగొట్టుకోవచ్చు కానీ విద్య గొప్ప ఆస్తి అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని బాగా చదివించి ప్రయోజకులను చేయాలని ఆయన కోరారు. సోమవారం వర్గల్ విద్యా సరస్వతి అమ్మవారిని వసంత పంచమి ఉత్సవాల సందర్భంగా మంత్రి పొన్నం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమ పిల్లల చదువుపట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని బాల కార్మికులుగా మార్చకుండా మంచి చదువును అందించి విద్యావంతులను చేసి రాష్ట్రంలో దేశంలో ఉన్నత స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. తమ పిల్లలు ప్రతిభావంతులు, ఉన్నత విద్యావంతులై అన్ని రంగాల్లో నిలబడితే తల్లిదండ్రులతో పాటు రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. సరస్వతి అమ్మవారి కటాక్షంతో పిల్లలు మంచి ఉన్నతులు అవుతారని దానికి తల్లిదండ్రుల సహకారం ఉండాలని కోరారు. తెలంగాణలో వర్గల్, బాసర సరస్వతి అమ్మవారుల పుణ్యక్షేత్రాలు ఉన్నాయని ఈ ఆలయాల అభివృద్ధితో పాటు ఇక్కడున్న విద్యాలయాల




అభివృద్ధికి కూడా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఆదర్శ పాఠశాలలు ఇతర మౌలికసౌకర్యాల కల్పన ద్వారా విద్యా వ్యవస్థను సంస్కరించి అన్ని వర్గాలకు, అన్ని ప్రాంతాల ప్రజలకు విద్య అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంత్రి వెంట గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ విద్యా సరస్వతి క్షేత్రంలో

# వసంత పంచమి వైభవం

## పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

### శ్రీ పంచమి పర్వదినాన పదివేల అక్షరాభ్యాసాలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక):శ్రీ పంచమి పర్వదినం సందర్భంగా వర్గల్ విద్యా సరస్వతి క్షేత్రం ఆధ్యాత్మిక వైభవం సంతరించుకుంది.వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకొని క్షేత్ర సముదాయం అమ్మవారి నామస్మరణతో మార్మోగగా, సోమవారం తెల్లవారుజామున శ్రీవిద్యాసరస్వతి అమ్మవారికి వేదమూర్తులైన బ్రాహ్మణోత్తముల మంత్రోశ్చరణల మధ్య ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి శ్రీ పంచమి వేడుకలకు అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష పంచామృతా భిషేకం,



పల్లకి సేవ, లక్ష పుష్పార్చన, చెప్పన్ బోగ్ నివేదన, శ్రీ విద్యాజ్యోతి దివ్యదర్శ నం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. క్షేత్రానికి 50వేల మందికిపైగా భక్తులు తరలిరాగా, పదివేలకుపైగా అక్షరాభ్యాసాలు జరిగినట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఆది సోమవారాలు రెండు రోజులపాటు ఆలయ సముదాయం భక్తులతో కిటకిటలాడింది. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఎఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అం దజేశారు. సరస్వతీ క్షేత్రం ఆసాంతం ఆధ్యాత్మికను సంతరించుకోవడంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. వేల కుటుంబాలు పిల్లాపాపలతో అమ్మవారిని దర్శించుకొని భక్తిని చాటుకున్నారు.

# అడిగినంత ఇస్తేనే రిజిష్ట్రేషన్

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03:నిజామాబాద్ అర్బన్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అధికారులు పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నారు. తాము అడిగినంత ఇస్తేనే..రిజిస్ట్రేషన్లు చేసి పెడుతున్నారు. లేకపోతే లేనిపోని కొర్రీలతో డాక్యుమెంట్లను వెనక్కి పంపుతున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ.. ఏదో ఒక సాకుతో డాక్యుమెంట్లు చేయకుండా తిప్పించుకుంటున్నారు. ఇలా రోజుకు రూ.లక్ష వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రచారంలో ఉంది.

**ఆది నుంచి వివాదాస్పదమే..**

నిజామాబాద్ అర్బన్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కొత్తగా బదిలీపై వచ్చిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల వ్యవహార శైలి ఆది నుంచి వివాదాస్పదమే. గతంలో వీరు ఒక్కో డాక్యుమెంట్‌కు ఒక్కో రేటు నిర్ణయించగా పలువురు డబ్బులు ఇవ్వకపోవడంతో డాక్యుమెంట్లు నిలిపివేశారు. మరోవైపు పార్టీ(ప్లాటును విభజించి అమ్మడం) డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కొద్దిరోజుల పాటు కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు కలుగజేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. అయినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ల వైఖరి మారలేదు.




**ముందుగా ఇస్తేనే..**

ఇంటి నంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ల కోసం పెద్దఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేకించి ఇదివరకు రిజిస్ట్రేషన్ జరిగిన నాన్ లేఅవుట్ డాక్యుమెంట్ లావాదేవీలు జరిపేందుకు ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. పార్టీ ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం ఒకప్పుడు కొర్రీలు పెట్టిన అధికారులే.. ఇప్పుడు ఒక్కో డాక్యుమెంట్ కోసం రూ.10 వేల చొప్పున తీసుకుంటున్నారు. ఇలా నిత్యం రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నట్లు ప్రచారంలో ఉంది. వీరి బలవంతపు వసూళ్లపై రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి తాజాగా ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచారం.

## నాటుసారా తయారీ స్థావరాలపై

# ఎక్సైజ్,పోలీసుల దాడులు

## ఎనిమిది కేసుల్లో ఎనిమిది మందిపై కేసు నమోదు.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: నాలుగు ఎక్సైజ్ టీమ్‌లు సివిల్ పోలీస్‌లు కలిసి సంయుక్తంగా సోమవారం ములుగు, వెంకటాపురం మండలాల్లోని ఏడు గ్రామాల్లో నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ములుగు మండలంలోని మల్లంపల్లి, జకారం, అబ్బాపూర్, శ్రీరాములపల్లి, వెంకటపురం మండలంలోని ఎంచన్‌చర్లపల్లి, మల్లయ్యపల్లి, నల్లగుంట గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 46 లీటర్ల నాటుసారాను, 150 కేజీల పంచదారను, 4 కేజీల యేస్టు, 1300 లీటర్ల బెల్లం పానకం, మూడు మొబైయిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిది కేసులు నమోదు చేసి ఎనిమిది మందిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. పట్టుకున్న సామాగ్రి విలువ రూ.5 లక్షల మేర ఉంటుంద%-%ని అంచనా వేశారు. ఈ దాడుల్లో హైదరాబాద్ ఎస్ టి ఎఫ్ బి టీమ్ లీడర్ ప్రదీప్‌రావు, ఎస్సై బాలరాజు, ములుగు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ బృందం, డి టి ఎఫ్ భూపాల్‌పల్లి రాజసమ్మయ్య, లింగయ్య బృందం, ఎసీ ఎన్ ఫోర్స్‌మెంట్ సీఐ రజిత బృందం, వెంకటపురం పోలీస్ స్టేషన్ఎస్సై బృందంనాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నాటు సారా బట్టిలపై దాడులు నిర్వహించడం పట్ల ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ వివి కమలా సన్ రెడ్డి సిబ్బందిని అభినందించారు.

## సౌర శక్తితో రైతులకు ఆదాయం:డిఈ నాగేశ్వరరావు



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి3 తెలంగాణ పత్రిక ము లుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లాలోని రైతులు వారికి సంబంధించిన బంజరు భూములు , వ్యవసాయానికి అనుగుణంగా లేని భూముల్లో సౌర శక్తిని ఉత్పత్తి చేసి ఆదాయాన్ని పొందవచ్చు అని టిజిఎన్పి డిసిఎల్ ములుగు డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. అర్హత గల లబ్ధిదారుల నుండి సోలార్ ప్లాంట్లు పెట్టుకోవడానికి వాళ్ల పేర్లు పొందుపరచడానికి అవకాశం ఉందన్నారు. 4000 ఎం.డబ్ల్యూ సోలార్ ప్లాంట్లు, 500 కి.డబ్ల్యూ నుండి 2 ఎమ్ డబ్ల్యూ వరకు ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చని , ఒక మెగావాట్ పవర్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు 3.5 నుండి 4 ఎకరాల భూమి అవసరం ఉంటుందని తెలిపారు .వివరాలు దరఖాస్తు నమోదు చేసుకోవడానికి www.tgredco.tela ngana. gov.in% వెబ్సైట్లో లాగిన్ కావాలని కోరారు. ఆసక్తిగల రైతులు ఈనెల 22 తేదీ వరకు దరఖాస్తు చేసుకో వాలన్నారు. టీజీ రెడ్కో డిజియం 6304903933, జిఎం 900055 0974 నెంబర్లను సంప్రదించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని డిఈ కోరారు.

## ఈదమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన వనపర్తి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి



తెలంగాణ పత్రిక పానుగల్ మండలం ప్రతినిధి :పాన్‌గల్ మండల కేంద్రంలోని ఈరోజు జరగబోయే ఈదమ్మ జాతర ఏర్పాట్లను స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు తో కలసి వనపర్తి సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జె.వెంకటేశ్వర్ రావు పర్యవేక్షించారు. రథోత్సవం రోజు ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎస్సై శ్రీనివాస్ లు కు సూచించారు. జాతర సమయంలో ప్రయాణికులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనగా నిర్వహించారు. సరస్వతిదేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సామూహిక అక్షర అభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హోమము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు. చిన్నారులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిత్రురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తోటి విద్యార్థులు

యాచారం ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):–ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితురాళ్ళ కుటుంబాలకి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి జంగమ్మ,సునీత కుటుంబానికి సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ తమ తోటి స్నేహితురాలి భర్త మరణించడం వల్ల కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకున్న మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎస్ సి 2008 –2009 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తమ స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత వేసుకొని ఒక్కొకరికి 20000 రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం 40000 రూపాయలను సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో 2008–2009 బ్యాచ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ నిరసనలు...

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైంసాలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం బైంసాలోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ షఫీ మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు విషయంలో ప్రతిసారి వివక్ష చూపుతోనే ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో తెలంగాణకు నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని ఎద్దేవా చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఇద్దరూ కేంద్ర మంత్రులుగా ఉండి కూడా తెలంగాణకు ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కనీసం పక్క రాష్ట్రాన్ని చూసి అయినా సిగ్గు తెచ్చుకోవాలని విమర్శించారు. బడ్జెట్ కేటాయింపులో ప్రతిసారి తెలంగాణ రాష్ట్రాన్ని ఇదేవిధంగా వివక్ష చూపితే కేంద్ర ప్రభుత్వానికి భవిష్యత్తులో యువజన కాంగ్రెస్ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి



పిలుపు మేరకు ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ నుమాన్, భైంసా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ షాహిద్,మాజీ వైస్ చైర్మన్ ఓంప్రకాష్ లడ్డా, అధికార ప్రతినిధి అహద్ సాహిల్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోవర్ధన్, భైంసా,ముధోల్, లోకేశ్వరం, కుంటాల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దీక్షిత్, దుడ్డు ప్రసాద్, అర్ష ప్రసాద్, మహేష్,కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు మక్సూద్,బారి,సాయినాథ్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్

**-హాజరైన వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు**

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 03,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీవోగా రాంప్రసాద్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని రోజుల క్రితం కుకునూరుపల్లి ప్రజాపరిషత్ గా ఏర్పడ్డ విషయం అందరికీ తెలిసిందే. అందులో భాగంగా కుకునూరుపల్లి మండలంలో పంచాయతీరాజ్ కార్యకలాపాలను ప్రభుత్వం ఇక్కడి నుంచే కొనసాగించనుంది. కొండపాక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి రాంప్రసాద్ కుకునూరుపల్లి మండల ఎంపీడీవోగా ప్రభుత్వం నియమించింది. కుకునూరుపల్లి మండల కేంద్రంలో గల మహిళా భవనంలో తాత్కాలిక ప్రజా పరిషత్ కార్యాలయాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం అట్టహాసంగా జరిగినటువంటి ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి మండల నూతన ఎంపీడీవో



రాంప్రసాద్, కొండపాక మండలం ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కుకునూరుపల్లి తహసిల్దార్ సుజాత, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, కుకునూరుపల్లి పంచాయతీ కార్యదర్శి స్వప్న, వివిధ గ్రామాల నుండి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు రాంప్రసాద్, నాగరాజు, సంతోష్, కృష్ణ, మమత, కారోబార్లు రాజు, కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ వార్డు ప్రజలకు రుణపడి ఉంటా

**- మాజీ కౌన్సిలర్ నస్రిన్ నసీరుద్దీన్.**
**- మాజీ కౌన్సిలర్ ను సన్మానించిన వార్డు ప్రజలు.**

సదాశివపేట పట్టణంలోని నాలుగవ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ నశ్రీన్ నసీరుద్దీన్ ను ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది.

వార్డు ప్రజలు మాట్లాడుతూ మా మాజీ కౌన్సిలర్ నస్రిన్ నసీరుద్దీన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి పరిచారన్నారు. మా వార్డులో మురికి కాలువలు రోడ్ల ఇబ్బంది చాలా ఉండేదని నసీన్ నసీరుద్దీన్ కౌన్సిలర్ అయిన తర్వాత ఐదు సంవత్సరాలలో వార్డు ఎంతగానో అభివృద్ధిని నోచుకుందన్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నస్రిన్ నసిరుద్దీన్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తను పదవిలో ఉన్నప్పటి నుంచి ఎంతగానో వార్డు ప్రజలు సహకరించారని వారి సహకారం వల్లనే



నాల్గవ వార్డు అభివృద్ధి పథంలోకి దూసుకెళ్లిందన్నారు. వార్డు ప్రజలు తనకు కుటుంబ సభ్యులాంటివారన్నారు. నాలుగవ వార్డు ప్రజల దీవెనలు తనకు ఎల్లప్పుడూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో డప్పు నర్సింలు, బాబేష్, కరీం, కామీల్,రహమత్, మోసిన్, ఖదీర్, మహబూబ్, షారు మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవంన్ని నిర్వీర్యం చేస్తున్న అధికారుల పైన చర్య తీసుకోవాలని

**-ప్రజాసంఘాల ఆధవర్యంలో కలెక్టర్ వినతిపత్రం అందజేత**

సిరిసిల్ల, ఫిబ్రవరి 03,(తెలంగాణ పత్రిక)అంటరానితనం నిర్మూలన ఎస్సీ ఎస్టీ అత్యాచారములను నిరోధించడానికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఏర్పాటు చేస్తున్నటువంటి పౌర హక్కుల దినోత్సవాన్ని అధికారులు గైహాజర్ కావడంతో వారి పైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కదా కొన్ని సంవత్సరాలుగా ప్రతినెల 30న ఏర్పాటు చేస్తున్నటువంటి పౌర హక్కుల దినోత్సవం అధికారులు ఎవరూ హాజరవుతలేరని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలకు చేరేలా చేసి అంటరాని తనం కులవివక్ష వంటివి ఎలా దూరం చేయాలి,కులాల మధ్య సమన్వయం చేసేలా ,వారిలో చైతన్యం చేయాల్సిన అధికారులే ఇలా డుమ్మా కొట్టడం ఏంటని ప్రశ్నించారు, అలాగే ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా ఎవరు హాజరు అవుతలేరని అలాంటి వారిని ఎందుకు కమిటీ లో తిన్నకున్నారని అన్నారు,వెంటే హా కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు



చేయాలని కోరారు, ఇప్పటికి అయిన పౌర హక్కుల దినోత్సవం న్ని ప్రగడ్బంధిగా అమలు చేసి నిర్లక్ష్య రాసులు అయిన దళిత గిరిజనుల హక్కుల పరిరక్షించేల చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఇరవెల్లి నాగరాజు, భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, లంబాడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ , బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, అంబేద్కర్ సంఘం యువజన సంఘం యూత్ అధ్యక్షులు మాసం సుమన్ , మరియు నాయకు నరేష్ ,స్వామి, సురేష్, తదితరులు పాల్గొన్నారు,

# గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం...

ధర్మసాగర్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుబ్బపు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ముగింపు కార్యక్రమంలో ధర్మసాగర్ ఎస్సై నర్సింగరావు ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు రాజేంద్ర ప్రసాద్ విచ్చేసి గెలుపొందిన విజేతలకు నగదు ప్రథమ బహుమతి కొలిపాక గణేష్ జట్టుకు 10,116 రూపాయలు ద్వితీయ బహుమతి బొడ్డు వంశీ జట్టుకు 5,116 రూపాయల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ ఎస్ ఐ నరసింగరావు గుబ్బపు రాజేంద్ర ప్రసాద్ లు మాట్లాడుతూ ఆటల వల్ల యువకులకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని అంతే కాకుండా ఐక్యమత్యం గెలుపు కోసం ప్రయత్నించే గుణం .అలవడుతుందని అన్నారు. మరో మూడు నెలల తర్వాత మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మసాగర్ పి ఏ సి ఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ యాసిన్ బొడ్డు ఇమాన్ మాజీ క్రికెట్ క్రీడాకారులు నంగునూరి వేణు ఇస్మాయిల్ అనిల్ ధర్మసాగర్ మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జాలిగాపు శ్రీనివాస్ ముజ్జు చందు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**
**-సొంత గూటికి చేరిన గుంటుకు మహేష్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక): త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ మున్సిపాలిటీని హస్తగతం చేసుకోవాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. గజ్వేల్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని నర్సారెడ్డి సూచించారు. గజ్వేల్ పట్టణ మాజీ సర్పంచ్ స్వర్గీయ గుంటుకు రాములు చిన్న కుమారుడు గుంటుకు మహేష్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మహేష్ కు నర్సారెడ్డి పార్టీ కండువా వేసి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో రాబోయే పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి కౌన్సిలర్స్, సింగిల్ విండో ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే విధంగా వ్యూహరచన చేస్తున్నట్టు నర్సారెడ్డి పేర్కొన్నారు. త్వరలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో ప్రజల వద్దకు వెళ్లే విధంగా ప్రణాలిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సమన్వయంతో కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన గుంటుకు మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ



తనకు పుట్టినిల్లని, తిరిగి సొంత గూటికి చేరడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, డిసిసిబి మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, సమీర్, మొలుగు శ్రీను, సలీం బాయ్, గాడిపల్లి శ్రీను, గుంటుకు బిక్షపతి, జగదేవపూర్ రవీందర్ రెడ్డి, లాయర్ స్వామి, మొలుగు నరసింహారెడ్డి, కొడకండ్ల బాబు, డప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు పంపిణి చేసిన భూములకు హద్దులు చూపించాలి

**-కలేక్టరేట్ ఏఓకు డిబిఎఫ్ వినతి.**

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి03(తెలంగాణ పత్రిక):దళితులకు పంపిణీ చేసిన భూమికి హద్దులు చూపించాల ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి కె.అబ్దుల్ రెహమాన్ కు డిబిఎఫ్ అధ్వర్యంలో సోమవారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రాజక్కపేట మదిర గ్రామం ఎల్లాపూర్ కు చెందిన 12 దళిత కుటుంబాలకు భూమి కొనుగోలు పథకం కింద 2008 లో 24 ఎకరాలు కొనుగొలు చెసి భూ పంపిణీ చేసి పట్టాలు ఇచ్చారన్నారు. భూమిదళితుల ఆధీనంలో ఉన్నప్పటికీ మొత్తం




భూమిని సర్వే చేసి వ్యక్తిగత హద్దులు చూపాలన్నారు.

# మత్తు వదలరా మిత్రమా...

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక..

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో మత్తు వదలరా మిత్రమా అనే కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ లోని వివిధ పాఠశాల,కళాశాల లోని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక డిసిపి రాజేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ అందమైన జీవితాలను విద్య తో మంచి భవిష్యత్తును రూపుదిద్దుకోవాలని తెలిపారు మత్తుకు బానిసలైన వారు కుటుంబానికి సమాజానికి చివరకు తనకు తాను కూడా శత్రువుగా మారిపోతాడని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు జల్లపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడు నాగేందర్



రెడ్డి, రాజేంద్రనగర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చందు, శంషాబాద్ మున్సిపల్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ అభిలాష్, మణికంఠ కార్యదర్శులు అజయ్ వరుణ్ చౌదరి పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్ దేవేందర్ రెడ్డి

**- బాధిత కుటుంబానికి పదివేలు రూపాయలు అందజేత**


కొండపాక, జనవరి 03, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండల కేంద్రానికి చెందిన మర్కంటి ప్రశాంత్ మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మర్కంటి ప్రశాంత్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి చనిపోయిన మర్కంటి ప్రశాంత్ తండ్రి మర్కంటి ఎల్లయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అధైర్య పడద్దని, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా అందించారు. మృతుని



అంత్యక్రియల్లో చిట్టి దేవేందర్ రెడ్డి పాల్గొని బాధ్యత కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాహాయం అందజేశారు.

# ఘనంగా వాసవి మాత ఆలయంలో పూజలు..

మల్లాపూర్ ఫిబ్రవరి 3 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండల కేంద్రంలో వాసవి మాత ఆలయంలో మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని పూజించారు. అంతేకాకుండా అమ్మవారికి కుంకుమార్చన చేసి తమ కోరికలు తీరాలని వేడు కున్నారు. తమ పిల్లలతో సామాజిక అక్షరాభ్యాసంలో పాల్గొన్నారు. తమ పిల్లలకు సద్బుద్ధి, ప్రవర్తన,మంచి నడవడిక కలగాలని ఆ దేవుని కోరుకున్నామని పలువురు మహిళలు తెలిపారు. వసంత పంచమి



రోజు తమ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం చేసి తర్వాత శుభం కలగాలని కోరుకున్నారు. వీరితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు మహిళలు, పిల్లలు, యువకులు, పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం...





**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-మొత్తం 122 దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల, ఫిబ్రవరి03, (తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 67, సిరిసిల్ల మున్సిపల్ 18, జిల్లా పంచాయతీ అధికారి2, జిల్లా వైద్యాధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి 4, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ 3, ఎస్సీ కార్పొరేషన్ 1, ఎస్సీ సంక్షేమ అధికారి 4, ఎస్ డి సి 5, డిఆర్డిఓ, వ్యవసాయ శాఖకు 2 చొప్పున, పౌరసరఫరా శాఖకు 3, విద్యాశాఖ, మత్స్యశాఖ, నీటిపారుదల శాఖ, ఎస్పీ ఆఫీస్, ఉపాధి కల్పన శాఖ, ఎంపీడీవో కొనరావుపేట, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట తంగళ్లపల్లికి ఒకటి చొప్పున, వచ్చాయి.ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్....

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 03 తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని లబ్ధిదారులకు సోమవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు. పెద్ద షాపూర్ గ్రామానికి చెందిన అంబటి నరసింహ కు రూ.60,000 చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన సార. జంగయ్యకు రూ .60,000 రషీద్ కూడా గ్రామానికి చెందిన ఎండి. ఇస్మాయిల్ కు రూ.24,000, కవ్వగూడ గ్రామానికి చెందిన రోడ్డ .శ్రీను కు రూ .48,000, అల్లికోల్ తండ గ్రామానికి చెందినపి.శంకర్ కు రూ.29,000 , బావగారు కూడా గ్రామానికి చెందిన ఏర్పుల. స్వామికి రూ.60,000 రూపాయల చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి అనేది ఒక వరం లాంటిది అందుకు ప్రతి ఒక్కరు వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు .అందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్,



దండు ఇస్తారి, ఫాక్స్ చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనెగౌని.శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచులు రమేష్ యాదవ్ సతీష్ యాదవ్,రవి,వెంకటేష్ గౌడ్, ఉదయ్ గౌడ్,జర్కి రమేష్,హెమ్లు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి పోటీ తత్వం

నర్సంపేట ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) బ్రెయిన్ డి అకాడమీ హర్ష అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన లిజనింగ్, డ్రాయింగ్, చెస్ కాంపిటీషన్స్ పోటీలలో గీతాంజలి డిజి, ప్రైమరీ స్కూల్స్ నర్సంపేట విద్యార్థుల ప్రభంజనం. సీనియర్ చేస్ కాంపిటీషన్, డ్రాయింగ్ కాంపిటీషన్ లోఫస్ట్ ప్రైజ్ పొందిన సి.హెచ్. దేవాన్ష్ , సిరి పాటిల్. గీతాంజలి డీజీ ప్రైమర్ స్కూల్ నుండి పి .అభిరామ్ గ్రాండ్ ఛాంపియన్ ఇన్ విజువల్ లిజనింగ్, ఈ. సాయికృతి బెస్ట్ స్టూడెంట్ ఇన్ విజువలైజేషన్, ఎస్.డి. అర్ఫా అంజుమ్ బెస్ట్ స్టూడెంట్ ఇన్ విజువలైజేషన్, జి. ధ్రువాన్ష్ ఛాంపియన్ ఇన్ లిజనింగ్, ఎస్.కె. మదీనా ఛాంపియన్ ఇన్ విజువల్ కాంపిటీషన్స్ లో ప్రైజులు పొందడం జరిగింది. దీనిని పురస్కరించుకొని గీతాంజలి డిజి స్కూల్ గీతాంజలి ప్రైమరీ స్కూల్ లో ఏర్పాటుచేసిన విద్యార్థిని, విద్యార్థుల సన్మాన కార్యక్రమానికి హాజరైన గీతాంజలి డిజి స్కూల్స్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సులను పెంచే ఇలాంటి పోటీల లో పాల్గొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న ప్రతిభను బయటకు తీయడానికి ఇలాంటి



పరీక్షలు ఇంతగానో ఉపయోగపడతాయని ఇలాంటి పోటీలలో విద్యార్థులందరూ పాల్గొనీ మరిన్ని విజయాలు సాధించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య సహాయ ప్రధానోపాధ్యాయురాలు విమల పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కార్మికుల ఖాతాలో నేరుగా జమచేయాలి

**-మీసం లక్ష్మణ్ ,ఏఐటీయూసీ నాయకులు.**
**-కలెక్టరేట్ వద్ద కార్మికుల నిరసన.**

రాజన్న సిరిసిల్ల బ్యూరో సిరిసిల్ల ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు జీతాలు నేరుగా వారి ఖాతాలోనే జమ చేయాలని ఏఐటియుసి నాయకులు మీసం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లు సిబ్బంది ఆవేదనను అర్థం చేసుకొని నేరుగా వేతనాలు కార్మికుల ఖాతాలు వేయాలని డిమాండ్ చేశారు. ఈ మేర కు అధికారులకు వినతి పత్రం అందజేశారు.




నిరసన కార్యక్రమంలో పలువురు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం..

**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మ స్కీం లో వివి రావు పేట లబ్ధిదారులు మోడీకి కృతజ్ఞత

మల్లాపూర్ ఫిబ్రవరి 3 2025 (తెలంగాణ పత్రిక)కేంద్రం ప్రవేశ పెట్టిన పిఎం విశ్వకర్మ స్కీం లో భాగంగా పలు విశ్వకర్మలకి పలు సెక్షన్ లో ట్రైనింగ్ సమయంలో రోజుకు 500/- తరువాత, అర్హులకు సర్టిఫికెట్ తో పాటు 15000/- రూపాయల విలువ గల టూల్ కిట్ మరియు లక్ష నుండి 3 లక్షల వరకు లోన్ పొందే అవకాశం కలదు.ఈ స్కీం లో భాగంగా వేంపల్లి వెంకట్రావుపేట గ్రామం నుండి వడ్రంగి విభాగం లో అర్హులు అయిన వారికి 15000/- రూపాయల టూల్ కిట్ రావడం జరిగింది. దీనికి లబ్ధిదారులు మాట్లాడుతూ మా విశ్వకర్మలకు ఎన్నడూ లేని విధంగా వారిని గుర్తించి వాళ్ళకంటూ ఒక ప్రత్యేక స్కీం ప్రవేశ పెట్టి వారికి అందులో భాగస్వామ్యులను చేసి 15000/- రూపాయల విలువ గల టూల్ కిట్ అందించిన ప్రధాన మంత్రి మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.అంతే కాకుండా లోన్ సౌకర్యం కల్పించడం కూడా చాలా ఆనంద దాయకమని వాళ్ళు హర్షం వ్యక్తం చేశారు. ఈ స్కీం వల్ల వారి అభివృద్ధి కి ఒక ప్రత్యేక మెట్టు పడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్, సంతోష్, లక్ష్మి




నారాయణ, రాజశేఖర్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.ఇలాంటి ప్రత్యేకమైన స్కీం లో అర్హులు అందరు అప్లై చేసుకొని లాబ్ధి పొందగలరని వాళ్ళు తెలిపారు.

# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన గోనెల వేణు కుమార్ గ్రామ పెద్దలు

ధర్మసాగర్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి గ్రామానికి చెందిన గోనెల వేణు కుమార్ అదే గ్రామానికి చెందిన తమ స్నేహితుడు బూర రాజు ప్రమాదవశాత్తు ఇటీవల మరణించగా తమ స్నేహితుడి కుటుంబానికి 1,30.000 వేల రూపాయలు తాను, కొందరు గ్రామస్తుల సహకారంతో విరాళాలు సేకరించి ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటి కుటుంబానికి అండగా నిలిచాడు. సోమవారం ధర్మసాగర్ మండల తాసిల్దార్ జి సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయాన్ని బూర రాజు భార్య జ్యోతి ఇద్దరు కూతుళ్లకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్ తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ బాధితుడి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందే ఏ సహాయమైనా ఇవ్వడానికి మేము సహకరిస్తామని ఇందిరమ్మ ఇళ్లు, వితంతు పెన్షన్ వచ్చేలా చూస్తామని మాట ఇచ్చారు. బూర రాజు కూతుళ్ళతో బాగా చదువుకొని మంచి పేరు తీసుకురావాలని




సూచించారు. తమ స్వార్థం తాము చూసుకునే ఈ ప్రపంచంలో బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి కుటుంబానికి భరోసా ఇచ్చిన గోనెల వేణును గ్రామ పెద్దలను ఎంపీడీవో ఎమ్మార్వో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజుల కిష్టయ్య పోలు మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ పెద్దలు వెంకటేష్ పోలు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది శాతం దూదేకుల కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి....

**-ఆల్ బీసీ మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్..**
**- ఇప్పటికైనా ప్రభుత్వం దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.**
**- నాలుగు నుండి ఆరు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలి.**

హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన కుల బీసీ కుల గణన సర్వే ఫలితాలను నిన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారిక లెక్కలను వెల్లడించడం జరిగిందని . తెలంగాణ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే అందులో 10.08 శాతం బీసీ ముస్లింలు ఉన్నారని అధికారిక లెక్కలు చెప్పడం జరుగుతుందని . దీని ఆధారంగా జమ్మికుంట కొత్తపల్లిలో ఆల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . దీనిలో భాగంగా మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ బీసీ దూదేకులమైన మేము రాష్ట్రంలో 10% ఉన్నామని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కడు దారిద్రంలో బ్యాండ్ మేళాలు వాయిస్తూ, పరుపులు కుడుతూ, పాత ఇనుప సామాన్ పనులు చేస్తూ, చికెన్ సెంటర్లు నిర్వహిస్తూ చాలీచాలని బ్రతుకులతో బ్రతుకుతున్నటువంటి దూదేకుల కులస్తులు. పేరుకే ముస్లింలు కానీ ఇప్పటివరకు ముస్లిం కార్పొరేషన్



ద్వారా వీరికి ఎటువంటి లబ్ధి జరగలేదని ఎవరైతే ఫార్వర్డ్ ముస్లింలుగా ఉన్నటువంటి ప్రభుత్వం ప్రకటించిన 2.48 శాతం ముస్లింలు ఎవరైతే ఉన్నారో వీరికి మాత్రమే కార్పొరేషన్ సౌకర్యాలు అందుతున్నాయని, జనాభా పరంగా మాత్రమే 10% దూదేకుల వారు కౌంటుకు వస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మాత్రం వెనుకబడి పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ద్వారా ఇప్పటికీ మా బలం మా బలగం ఎంతో తెలిసిపోయిందని, దీనినే ప్రభుత్వాలు గుర్తించి దృష్టిలో పెట్టుకొని దూదేకుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వీరిని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందేరకంగా ప్రయత్నం చేయాలని లేనియెడల ప్రభుత్వాలకు మా 10% బిసి ముస్లింలు ఎవరైతే ఉన్నారో వారికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో బీసీ ముస్లిం నాయకులు మహమ్మద్ రియాజ్, మహమ్మద్ ఇలియాజ్, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖాదర్ లు పాల్గొన్నారు.

# ప్రగతిలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

జగిత్యాల ఫిబ్రవరి 3(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో జ్ఞాన స్వరూపిణి సరస్వతీ మాత జన్మదినాన్ని(వసంత పంచమి) పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. సరస్వతీ మాత విగ్రహాన్ని రూపొందించి,పూలమాలతో, వీణతో అలంకరించి,సరస్వతి ప్రార్థన మధ్య పూజలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు సరస్వతీ మాత వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ సరస్వతి మాత కృపా కటాక్షము అందరిపై ఉండాలని, విద్యార్థులను మనసారా దీవించారు.ఈ సందర్భంగా ఉచిత అడ్మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బాలె శేఖర్ జయశ్రీ,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందము,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడీలో కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం

జగిత్యాల ఫిబ్రవరి 3(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మున్సిపల్ పరిధిలో గల 2,8,9 .అంగన్వాడి కేంద్రాలలో ప్లే స్కూల్ పిల్లలకి వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉప్పుల రమాదేవి, మిట్టపల్లి పద్మ ,దీకొండ ఉమాదేవి ,ఆయమ్మలు సుభద్ర, స్వరూప మరియు ప్లే స్కూల్ పిల్లలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# చలో హైదరాబాద్ లక్ష డబ్బులు, వెయ్యి గొంతుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రంలో, లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు.. చలో హైదరాబాద్ విజయవంతం చేయుటకై వాల్ పోస్టర్లు, గంగారం మండల అధ్యక్షుడు మెంతినీ సురేష్ మాదిగ, ఇంఛార్జి తీగల ప్రేమ్ సాగర్ మాదిగ, అధికార ప్రతినిది దార చిరంజీవి మాదిగ, సీనియర్ నాయకులు మెంతినీ వెంకన్న మాదిగ ఆధ్యర్యంలో ఆవిష్కరించారు. ఎం ఆర్ పి ఎస్. గంగారం మండల అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ.. పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపులో భాగంగా, ఫిబ్రవరి 7 న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గంగారం మండల ఎం.ఆర్.పి.ఎస్. అనుభంద సంఘాల నాయకులు, మాదిగ ఉప కులాలు డప్పు కళాకారులు, మేధావులు పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం మండల ఎం ఆర్ పి ఎస్. కోశాదికారీ పెరకా కిరణ్ మాదిగ, కార్యదర్శి పేరక ప్రసాద్, పెరక రమేష్, రామస్వామి, ఎళ్ళక్క, తీగల ప్రిన్స్, జాషువా, బిట్టు పాల్గొన్నారు.

# తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారక్క మినీ జాతర

అభివృద్ధిలో భాగంగా పూనుగొండ్ల పగిడీద్దరాజు దేవస్థానానికి నిధుల జాతర పనులు ప్రారంభించిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 3. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క కృషితో, గంగారం మండలం పూనుగొండ్ల గ్రామంలో, శ్రీపగిడిద్దరాజు మినీ జాతరకు కేటాయించిన పనులను ప్రారంభించిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పూజారులు పెనక వంశీయులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజీ జెడ్పిటిసి ఈసం రామసురేష్, మాజీ వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్రపోతయ్య, కోఆప్షన్ ఎస్కే సయ్యద్, మండల ప్రధాన కార్యదర్శి రాదారపు కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మండల యూత్ అధ్యక్షుడు ముడిగా విజయ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, మాజీ సర్పంచ్ చెరుకుల సారలక్ష్మి కాంతారావు,సురేందర్, పెనక నరసింహారావు,







పెనక లక్ష్మీనర్సు, సమ్మయ్య, వెంకన్న ,సుధాకర్, రాహుల్ ,చెరుకుల ఆదినారాయణ, కుంజ కిషోర్, శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెనుక వంశీయులు పాల్గొన్నారు.

# మాదాసి/మాదారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ ఇవ్వొద్దు

## -డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బిఎస్పీ నేతలు

ఫిబ్రవరి, 03గద్వాల్/మల్దకల్తెలంగాణ పత్రికజోగులాంబ గద్వాల్ జిల్లా,మల్దకల్ మాదాసి మాదారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని బహుజన్ సమాజ్ పార్టీ మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ఝాన్సీరాణికి వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలో కొంతమంది మాదాసి మాదారి కురుమలు అక్రమంగా ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమెకు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మాదాసి మాదారి కురువలు లేరని ఆయన అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమలు ఎస్సీ కులధ్రువీకరణ పొందడానికి అర్హులు కారని



అన్నారు.తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ అధికారులు సైతం మాదాసి మా దారి కురుమలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని సూచించారు.ఆయన వెంట వెంకటన్న, మద్దిలేటి,తిమ్మప్ప మరియు ఇతరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సి వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గ్రీన్ వుడ్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

జగిత్యాల ఫిబ్రవరి 3(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):
రాయికల్ మండల కేంద్రంలో శ్రీ గ్రీనువుడ్ పాఠశాలలో పిల్లలు భక్తిశ్రద్ధలతో తమ తమ క్లాసులను అలంకరించుకుని బాసర దేవి నిలయ సరస్వతి అమ్మవారిని పూజించుకున్నారు. పిల్లలు చేసినా పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఆధ్యాత్మికత భక్తి కూడా అవసరమని అందుకే పిల్లలు మంచి సత్ప్రవర్తనతో మంచి నడవడికలతో భవిష్యత్తులో ముందుకు సాగాలని కోరుకున్నారు. పిల్లలు తాము తెచ్చిన పుష్పాలతో అమ్మవారి శ్లోకాలు చదువుతూ పూజలు చేశారు. వసంత పంచమి సందర్భంగా దాదాపు 30 మంది పిల్లలకు ఫ్రీ అడ్మిషన్లు



ఇచ్చామని మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,యజ్ఞశ్రీ,అనిత, హెడ్మాస్టర్ రాజేష్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ని కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి

ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంనిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెరపడింది. ఎల్లుండి (ఫిబ్రవరి 5) 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈరోజు సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ, అధికారం దక్కించుకోవాలని బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీగా ప్రచారం నిర్వహించాయి. బీజేపీ ఈ రోజు నగరంలో 22 రోడ్డు షోలు నిర్వహించింది.ఎల్లుండి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతో పాటు ఉత్తరప్రదేశ్, తమిళనాడులోని ఒక్కో అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 5న ఎగ్జిట్ పోల్స్, ఇతర సర్వేలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈ మేరకు ఈసీ ఇప్పటికే నోటిఫికేషన్ కూడా జారీ చేసింది.

# వాసవి క్లబ్ మరియు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పెన్లు పంపిణి స్థానిక మండల కేంద్రం లో గల గీతంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వసంత పంచమి సందర్బంగా వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్బంగా సరస్వతి దేవి విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమం లు నిర్వహించారు అనంతరం విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పెన్లు పలకలు పంచారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు మరియు ఆర్య వైశ్య మహా సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ లు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరు క్రమ శిక్షణ తో కూడిన చదువు చదవాలి అని ఉపాధ్యాయ లను గౌరవించి వారి చెప్పినా విద్య బుద్ధులను అలవార్చుకోవాలి అని ఈ గీతంజలి స్కూల్లో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు చేస్తున్నారు అని మీరు కూడా ఉన్నత శిఖరాలు చేరాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ మెడిది వెంకట రత్నం దమ్మపేట మండల మరియు పట్టణ అధ్యక్షులు పసుమర్తి రాంబాద్రం, దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, అత్తులూరి పోసి,ప్రదీప్ వినోద్, మనో, జగదీష్, సాయి, స్కూల్ ఉపాధ్యానీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాబా ప్రతి పాధకన ప్రకారం ఓసిలకు ప్రత్యేకంగా స్థానాలు కేటాయించాలి

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 3, (తెలంగాణ పత్రిక)త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కులగనన సర్వే ప్రకారం రిజర్వేషన్లను కేటాయించాలని, క్యాబినెట్ సమావేశంలో తీర్మానించి కులగణన సర్వే ప్రకారం ఓసీలు 16 శాతం కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డి ని ట్విట్టర్ వేదికగా కోరినట్లు మండల పరిధికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లను కేటాయించిన విధంగానే ఓసీలకు కూడా 16 శాతం రిజర్వేషన్లను కేటాయించి వారికి కేటాయించిన స్థానాలలో వారే పోటీ చేసే విధంగా చట్టం తేవాలని అప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుంన్నారు. ఈ దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేసి అమలు చేయాలని ఏ ఒక్కరికి స్థానిక సంస్థల ఎన్నికలలో



అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు.

# సెలెస్టియల్ విద్యార్థులకు ప్రశంస...

రాజన్న సిరిసిల్ల బ్యూరో ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) సిరిసిల్ల పట్టణంలోని సెలెస్టియల్ హై స్కూల్ విద్యార్థులకు ప్రశంస లభించాయి. వసంత పంచమి సందర్భంగా సోమవారం స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ అంతరిక్షంలో మొక్కలు పెంచవలసి వస్తే అనే అంశంపై వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆన్లైన్ పరీక్షల్లో పాఠశాలకు చెందిన తాళ్లపల్లి అక్షర, సాప మేఘన, బండారి లావణ్య ఉత్తమ ఫలితాలు సాధించి ప్రశంసలు సర్టిఫికెట్లు పొందినట్లు తెలిపారు. విద్యార్థులను మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బుర్ర రాధ, మచ్చ



ఇందిరా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకల పంపిణీ

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 03, తెలంగాణ పత్రిక):వసంత పంచమి పర్వదినం సందర్భంగా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవవార్డు క్యాసారంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, క్యాసారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్ ల ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ పిల్లలందరికీ పలకలను పంపిణీ చేసి, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పలుకలతో పాటు బల్పాలు, బిస్కెట్లు చిన్నారులకు సయ్యద్ బాబా భాస్కర్ లు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,



ఆయమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 50% కేటాయించాలి...

బీసీ సంక్షేమ సంఘం జిల్లా నేత,సతీష్ గౌడ్.(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 3: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు బొమ్మెర సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..త్వరలో నిర్వహించే కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోవాలని



కోరారు.జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు లేని కారణంగా బీసీలు ఆర్థికంగా రాజకీయంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా, ప్రైవేటు,ప్రభుత్వ ఉద్యోగాలలో 50 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై లోక్‌సభలో ఈటల ప్రశ్న

**- లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అడిగిన ఈటల రాజేందర్**

**- హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? అని ప్రశ్నించిన ఎంపీ**

**- యువతకు బ్యాంకులు అవసరమైన లోన్లు ఇచ్చేలా చూడాలన్న ఈటల**

హైదరాబాద్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించి బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ లోక్ సభలో ప్రశ్నించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ, అగ్రికల్చర్, డైరీ వంటి లైవ్ స్టాక్ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లైవ్ స్టాక్ పథకాలు కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అమలు చేస్తున్నట్లు చెప్పారు.భారతదేశంలో యువశక్తి చాలా ఎక్కువగా ఉందని, ఐటీ, తయారీ, సేవల రంగాల్లో పనిచేసేవారికి నాణ్యతతో కూడిన శిక్షణ ఇవ్వడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? విదేశాలకు వెళ్లే పిల్లలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు ఏమిటి? అని ప్రశ్నించారు. పాస్‌పోర్టు తీసుకోవడం, వీసా రావడం నుంచి... మంచి కంపెనీలో ఉద్యోగం వచ్చే వరకు ప్రభుత్వం సాంకేతిక సహకారం అందించాలన్నారు.విదేశాలకు వెళ్లే విద్యార్థులు ధృవీకరణ లేని కంపెనీలలో ఉద్యోగాలు చేస్తూ జైలుపాలు కాకుండా చూసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు వివరించాలన్నారు. వికసిత్ భారత్-2047 కోసం ప్రధాన మంత్రి మోదీ ప్రయత్నిస్తున్నారని, ఇందుకోసం యువతకు బ్యాంకులు అవసరమైన లోన్లు ఇచ్చేలా చూడాలన్నారు.

# జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తారోకోలు నిరసన ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు.

# ప్రజావాణి లో ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు



**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 11 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. నేడు ప్రజావాణిలో మొత్తం 11 ఫిర్యాదులు, 01,భూ ఫిర్యాదులు 09, పరస్పర గొడవలు 01, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు ?కలెక్టర్ ?తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన మోహన్ బాబు, మంచు మనోజ్

టాలీవుడ్ సినీ నటుడు మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ ఈరోజు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లోని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేశారు. తల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద తనకు రక్షణ కల్పించాలంటూ కొన్ని రోజుల క్రితం తన ప్రతినిధి ద్వారా మోహన్ బాబు ఒక లేఖను పంపించారు. బాలాపూర్ మండలం జల్‌పల్లి గ్రామంలో తాను నివాసం ఉంటున్న ఇంట్లోకి మనోజ్ అక్రమంగా ప్రవేశించారని, ఆస్తులు కావాలంటూ డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. మోహన్ బాబు వేసిన పిటిషన్‌పై ఇటీవల రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఎదుట మంచు మనోజ్ విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో నేడు మోహన్ బాబు కలెక్టర్‌ను కలవడానికి వచ్చారు. ఆ తరువాత మంచు మనోజ్ కూడా కలెక్టరేట్‌కు వచ్చి అధికారులను కలిశారు.

# మహిళల, విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పిస్తున్న జిల్లా షీ టీం, పోలీస్ అక్క...

**-జిల్లాలోని విద్యాసంస్థలలో,మహిళలు పని చేసే ప్రదేశాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు.**

**-గడిచిన నెల రోజుల వ్యవధిలో మహిళలను వేధిస్తున్న వారిపై మూడు కేసులు,08 పెట్టి కేసులు నమోదు.**

సిరిసిల్ల, ఫిబ్రవరి 03,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో మహిళల ,విద్యార్థుల రక్షణయే లక్ష్యంగా ఏర్పాటు చేసిన షీ టీం, పోలీస్ అక్క లు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళ చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ , పొక్సో, ర్యాగింగ్, ఈవ్ టీసింగ్,వేధింపులకు గురైతే ఎవరిని సంప్రదించాలి అనే మొదలగు అంశాలపై అవగాహన కల్పిస్తూ మహిళల,విద్యార్థినీల భద్రతకు భరోసా కల్పించడం జరుగుతుంది. గడిచిన నెల రోజుల వ్యవధిలో పోలీస్ అక్క అనే కార్యక్రమం ద్వారా జిల్లాలోని విద్యాసంస్థలలో 134 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో విద్యార్థిని,మహిళలను వేధిస్తున్న ఆకతాయిలపై 03 కేసులు,08 పెట్టి కేసులు నమోదు చేసి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. విద్యార్థినులు,మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి లేదా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలుఅపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలనిసూచించారు. మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కైంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విద్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కైర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై



వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 లేదా మీ పరిధిలోని పోలీస్ అక్కకు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. జిల్లాలో విద్యాసంస్థల వద్ద షీ టీం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మరణించిన కూలీ కుటుంబాలకు 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**-డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పి.శంకర్.**

సిద్దిపేట, ఫిబ్రవరి03(తెలంగాణ పత్రిక):పని ప్రదేశంలో జరిగిన ప్రమాదంలో మరణించిన, గాయాల పాలైన అక్కన్నపేట మండలం గొవర్దనగిరి ఉపాధి హమి కూలీలకు ఒక్కో కుటుంబానికి 25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి యస్ కే.అబ్దుల్ రహెమన్, డిఅర్డిఓ కార్యాలయ సూపరింటెండెంట్ రఘుపతి, సతీష్ లకు మరణించిన గాయాలపాలైన కూలీలకు నష్టపరిహారం చెల్లించాలని డిబిఎఫ్ అధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జనవరి 30 నాడు ఉపాధి హమి పని చేస్తున్న సమయంలో బండ రాళ్ళు, మట్టి పెళ్ళలు పడి మరణించిన గొవర్దనగిరికి చెందిన తల్లి కూతుళ్ళైన సరొజన, మమతలకు, గాయాల పాలైన స్వరూప తదితరుల కుటుంబాలను ఆదుకొవాలని కొరారు. ఉపాధిహమి చట్టం ప్రకారం మరణించిన వారికి రెండు లక్షలు, గాయాలపాలైన వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రమాద సహాయాన్ని పది లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన సరొజ, మమత, పూర్తిగా ఒక కాలును కొల్పొయిన స్వరూప కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని. రెండు ఎకరాల భూపంపిణి చేయాలని, అన్నపూర్ణ రేషన్ కార్డులను జారి చేయాలన్నారు. కాలు కొల్పొయి శాశ్వత వికలాంగురాలైన స్వరూపకు దివ్యాంగుల పెన్షన్ ను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగె అవకాశం ఉన్నా పనుల పై అధికారుల కనీస పర్యవేక్షణ లేకపొవడం వల్లనె ప్రమాదం జరిగిందని కూలీలు మరణించిన సంఘటన పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గాయాలపాలైన కూలీలు తిరిగి పనికి వచ్చే వరకు వెతనాలను చెల్లించాలని, స్వరూప శాశ్వత వికలాంగురాలై పని చెయని స్థితికి చెరినందున ఈ ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల వేతనం చెల్లించాలన్నారు. మూడు కుటుంబాలకు శాశ్వతంగా ఉపాధి కల్పించెందుకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్



చేశారు. మమత,స్వరూప పిల్లల ఉన్నత చదువుల బాధ్యతను ప్రభుత్వం తీసుకొవాలన్నారు. మృతుల కూలీ కుటుంబాలను మంత్రులు కలెక్టర్ లు పరామర్శించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ కేటీఆర్ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ

**- విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం**

**- బీఆర్ఎస్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం**

**- తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసిన సుప్రీంకోర్టు**

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొంది, ఆ తర్వాత అధికార కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్



బి.ఆర్. గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రలతో కూడిన ధర్మాసనం

విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించారు. ఇదే అంశానికి సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌కు కేటీఆర్ వేసిన పిటిషన్‌ను ధర్మాసనం జత చేసింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌ను దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల అనర్హత పిటిషన్‌తో కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 10కి వాయిదా వేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన పిటిషన్‌పై రెండు రోజుల క్రితం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడానికి ఇంకా ఎంత సమయం కావాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ప్రశ్నించింది.

# మా మూలాలు కాపాడుకోవడానికే సాంస్కృతిక కార్యక్రమం: మంద కృష్ణ మాదిగ

**- ముప్పై ఏళ్ళ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని వ్యాఖ్య**

**- చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయన్న మంద కృష్ణ**

**- లక్ష డప్పులు - వేయి గొంతుకల కార్యక్రమానికి అనుమతివ్వాలని విజ్ఞప్తి**

తమ మూలాలను కాపాడుకోవడానికి త్వరలో సాంస్కృతిక కార్యక్రమం చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ ఉద్యమం 1994లో ప్రారంభించామని, 1996లో మొదటి బహిరంగ సభను నిర్వహించామన్నారు. ముప్పై ఏళ్లలో ఎన్నో ఆందోళనలు, సభలు నిర్వహించినప్పటికీ ఎప్పుడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమం 1994లో ప్రారంభమైనప్పటికీ, మొదటి రెండేళ్లు ఉద్యమ విస్తరణ కోసం పనిచేశామని ఆయన అన్నారు. వర్గీకరణ కోసం హైదరాబాద్‌లో ఎన్నో ఆందోళనలు నిర్వహించామని, లక్షల మందిని సమీకరించామని, ఎప్పుడూ సమస్య రాలేదని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఉంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఇన్నేళ్లు నిలబడి ఉండేది కాదని వ్యాఖ్యానించారు. తమ అస్తిత్వం కోసం సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. చెప్పుల తయారీ, డప్పు వాయిద్యం తమకు వారసత్వంగా వచ్చాయని ఆయన అన్నారు. తమ మూలాలను కాపాడుకునేందుకే లక్ష డప్పులు- వెయ్యి గొంతుకల సాంస్కృతిక కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఆరు అంశాలను



కారణంగా చూపుతూ తమ కార్యక్రమానికి అనుమతి నిరాకరిస్తూ నోటీసు ఇచ్చారని, ఇది అన్యాయమని ఆయన అన్నారు. వారు పేర్కొన్న అంశాలకు సమాధానం ఇస్తూ మరో వినతిపత్రం ఇస్తామని ఆయన చెప్పారు. తాము మాత్రం గాంధేయ మార్గంలోనే ప్రయాణం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గిన్నిస్ బుక్కులో చోటు దక్కేలా తమ కార్యక్రమం ఉండబోతుందని ఆయన పేర్కొన్నారు.

# ఐదు లక్షల మందితో మాజీ సీఎం కేసీఆర్ భారీ బహిరంగసభ..

**- త్వరలోనే గజ్వేల్‌లో భారీ బహిరంగ సభ నిర్వహణ..!**

**- రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలే బిఆర్ఎస్ ఎజెండా అవుతాయా..!**

**- అపరచాణిక్యుడు రాజకీయ వేడిని పుట్టిస్తారా..!**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, పిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు బిఆర్ఎస్ సిద్ధమవుతోందని తెలుస్తోంది. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు బిఆర్ఎస్ సన్నద్ధమవుతోంది. "నేను కొడితే దెబ్బ మామూలుగా ఉండదు.. తొందర్లోనే భారీ బహిరంగసభ పెడదాం.." అని బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇటీవలే పార్టీ శ్రేణులతో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే భారీ బహిరంగ సభ నిర్వహణకు గులాబీ దళం కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పరిపాలనా వైఫల్యమే అజెండాగా ఈ భారీ బహిరంగ సభను నిర్వహించాలని బిఆర్ఎస్ భావిస్తోంది. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. కేసీఆర్ ఆదేశాలతో బిఆర్ఎస్ నేతలు బహిరంగ సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. త్వరలోనే ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సభకు అన్ని రకాలుగా అనువైన స్థలాన్ని గుర్తించిన తర్వాత ఏర్పాట్లు, జనం తరలింపు, ప్రజలను ప్రభావితం చేసేలా ఏయే అంశాలను ప్రస్తావించాలన్న దానిపై మాజీ సీఎం కేసీఆర్ పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. కాగా, ఇటీవల జహీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్.. "గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నా.. ఎన్నో ప్రభుత్వాలను చూశా కానీ, ఇలాంటి సర్కారును ఎన్నడూ చూడలేదు.. ఏడాదిలోపే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత వచ్చింది.." అని చెప్పిన విషయం తెలిసిందే.. రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు ఆత్మహత్యలు, నేతన్నలు, ఆటో కార్మికులు ప్రాణాలు తీసుకోవడం వంటివాటిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేసీఆర్ నిలదీస్తారని గులాబీ శ్రేణులు పేర్కొంటున్నాయి. కాంగ్రెస్ సర్కారు సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తున్న అంశంతో పాటు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఈ సభలో లేవనెత్తుతారని చర్చించు కుంటున్నాయి. అపరచాణిక్యుడు మాజీ సీఎం కేసీఆర్ ఈ భారీ బహిరంగ సభ ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేడిని పుట్టిస్తారని బిఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. ఈ భారీ బహిరంగ సభ ద్వారా కేసీఆర్ కాంగ్రెస్ పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెత్తించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీని ఆత్మరక్షణలో పడగొడతారని, ప్రజలలో బిఆర్ఎస్ కు ఆదరణ పెరగడం తధ్యమని బిఆర్ఎస్ శ్రేణులు ఉవ్విళ్లూరుతున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన





మందమర్రి టౌన్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక)కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియచేసారు అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ , సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్ మాట్లాడుతూ, కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా బడ్జెట్ ప్రవేశపెడితే తెలంగాణ ప్రాంత బిజెపి ఎంపీలు బల్లలు చరచి తెలంగాణ సమాజం సిగ్గుపడేలా వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం...

**- ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ప్రయోజనం శూన్యం**

**- ఐటిఐఆర్ సంస్థకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరం**

**- పారదర్శక బడ్జెట్ ప్రవేశపెట్టడంలో బీజేపీ ఘోరంగా విఫలం**

**- గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడివల్లి భాస్కర్**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక):కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక బడ్జెట్ రాజకీయ బడ్జెట్ గా పరిగణిస్తున్నామని గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీజేపీ రాజకీయ బడ్జెట్ను ప్రవేశపెట్టడం దురదృష్టకరమని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా పారదర్శక బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బడ్జెట్ ప్రవేశపెట్టేముందు ఎన్నికలు ఎక్కడ జరిగితే ఆ రాష్ట్రానికి పెద్ద పీట వేస్తూ కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో బీజేపీ సర్కార్ బడ్జెత్ లో మొండి చేయి చూపిస్తూ ప్రవేశపెడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ప్రయోజనం శూన్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయకుండా ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడం లేదని, రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు పార్లమెంటు సభ్యులు ఉన్నా కూడా రాష్ట్రంలోని ఐటిఐఆర్ సంస్థకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ ను నమ్మి మూడుసార్లు గెలిపిస్తే ఇచ్చిన మాటకు నిలబడకుండా గజ్వేల్ నియోజకవర్గం ప్రజలను మోసం చేశారని, రెండుసార్లు అధికారంలో ఉండి ఏ ఒక్క భూనిర్వాసితులకు కేసీఆర్ న్యాయం చేశాడా అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ లు ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నారని రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని నియోజకవర్గంలో ఏ ఒక్క పేద రైతుకైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేసీఆర్ ఇచ్చాడా అని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. అధికారం కోల్పోయి, అసహనంలో ఉన్న కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక గత ఏడాది నుండి ఫాంహౌస్ లో పండుకున్న కేసీఆర్ అధికారం కోసం ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు ప్రజల ముందుకు వస్తున్నారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కేసీఆర్ఆర్ అధికారం కోసం పాకులాడం తప్ప ఆయన ప్రజలకు చేసింది ఏమీ లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ లు ఘాటుగా విమర్శించారు. కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేస్తే సెక్రటేరియట్ కు రారని, ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ కు వెళ్లరని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి రారని ఫామ్ హౌస్ లో పండుకొని నేను కొడితే మామూలుగా ఉండదని మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం కాదు ఏ ఒక్క నిరుపేదైనా నీ పాలనలో సంతృప్తిగా ఉన్నాడా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి, బీఆర్ఎస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ సమీర్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులరామారంలో లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్/ ఫిబ్రవరి/ 03 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం చెన్నకేశవరెడ్డి నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లండన్ కిడ్స్ ప్లే స్కూల్ ను ప్రారంభించారు అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నాలుగు గోడల తరగతి గదిలో భద్రపరిచి ఉంటుందన్నారువిద్య ద్వారానే బంగారి భవిష్యత్తుకు బాటలు పడతాయన్నారుఈ కార్యక్రమంలో స్కూల్ సీఈఓ నరేష్ చావా, ప్రిన్సిపాల్ రోజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు


## శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి రాజు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 03 సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో నూతనంగా స్థాపించిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ మరియు శిఖర, ధ్వజస్తంభ, ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని ఆ స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఎల్లారం గ్రామంలో ఇంత చక్కటి ఆలయాన్ని మరియు ధ్వజస్తంభమును ఏర్పాటు చేసినటు వంటి శ్రీ హనుమాన్ భక్తులందరికి శుభాభివందనాలు తెలియజేస్తూ, ఇట్టి మహోన్నతమైన కార్యక్రమానికి కృషి చేసినటువంటి ప్రతి ఒక్క భక్తునికి ఆంజనేయ స్వామి యొక్క ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆ ఆంజనేయ స్వామిని కోరడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో ఎల్లారం గ్రామ ప్రజలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ పై వివక్ష...

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్/ఫిబ్రవరి 03/(తెలంగాణ పత్రిక):కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తాను మాట్లాడుతు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై ఉన్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుందని ఆయన విమర్శించారు తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించక నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ బడ్జెట్ వల్ల సామాన్యులకు లబ్ది చేకూర పోగా రాష్ట్రం అడిగిన నిధులకే ఎలాంటి కేటాయింపులు జరగలేదని మండిపడ్డారు రాష్ట్రం నుంచి గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ కేంద్రం నుంచి తెచ్చింది ఏమీ లేదని ఆరోపించారు. ఈ కార్యాక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, జీహెచ్ఎంసీ 8 డివిజన్ల అధ్యక్షులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా షేక్ రఫియా బేగం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, నియోజకవర్గ సీనియర్ నాయకులు, సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడా మైదానాలను ఏర్పాటుచేసి కుత్బుల్లాపూర్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం...

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**






కుత్బుల్లాపూర్ /ఫిబ్రవరి /03 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్లోని సెయింట్ మోసెస్ హై స్కూల్ వేదికగా కుత్బుల్లాపూర్ మండలం స్కూల్ మేనేజ్మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిటరరీ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, సీనియర్ వెటరన్ అథ్లెట్ మర్రి లక్ష్మారెడ్డి హాజరై స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినట్లయితే మానసిక పరిపక్వతతో పాటు శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభ సూచికగా బెలూన్లను గాలిలోకి వదలడంతో పాటు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల విద్యాధికారి జెమిని కుమారి, నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అసిస్టెంట్ ఎంఈవో రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ ముంతాజ్ అలీ, గిరి, రాజు, చైర్మన్ శివయ్య, ప్రెసిడెంట్ సీహెచ్.మహేష్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బంగారు ఆభరణాలు,నగదు చోరీ

# నిందితుడు అరెస్ట్

## 18 గ్రాముల బంగారం నగదు స్వాధీనం వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ వీరబాబు



తెలంగాణ పత్రిక, వేములపల్లి ఫిబ్రవరి 03: తాళం వేసి ఉన్న ఇల్లు నే టార్గెట్ గా చేసుకొని చోరీకి పాల్పడిన నిందితుని అరెస్ట్ చేసినట్లు మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు తెలిపారు. సోమ వారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో దొంగత నం చేసిన నిందితుడి వివరాలు సీఐ మండల పోలీస్ స్టేషన్లో వివరాలను వెల్లడించారు. వేములపల్లి గ్రామానికి చెందిన పూల కల్పన అనే మహిళ గత కొంతకాలంగా కుటుంబ సమస్యలతో సతమతమవుతూ జనవరి 2 తేదీన అనారోగ్యంతో తల్లిగారింటికి వెళ్ళింది. కల్పన కుటుంబాన్ని గమనిస్తున్న ఎదురింటి వ్యక్తి దాసోజు నరేష్ కుమార్ జనవరి 2 తేదీన రాత్రి సమయంలో ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో దాచిన బంగారం, 20000 నగదు దొంగిలించి జల్సాగా తిరుగుతూ దొంగిలించిన బంగారా న్ని సూర్యాపేట పట్టణంలో అమ్ముటకు బయలుదేరిన నిందితుల్ని సోమవారం నాడు శెట్టిపాలెం ఎక్స్ రోడ్ వద్ద వేములపల్లి ఎస్సై బృందం తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో నిందితులపై అనుమానంతో పట్టుబడి చేసి విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. నిందితుడు వివరాలు:

దాసోజు నరేష్ (36) వేములపల్లి గ్రామం & మండలం. నిందితుడు నుండి 18 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు, వారి సిబ్బందిని మిర్యాలగూడ డిఎస్పి ఆదేశాల మేరకు రూరల్ సీఐ కె.వీరబాబు అభినందించారు.

## తెలంగాణలో

# కులగణన పూర్తి చేశాం

## లోక్‌సభలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు



(తెలంగాణ పత్రిక బ్యూరో) ఫిబ్రవరి03 రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చలో భాగంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దేశంలో 90 శాతం జనాభా ఉన్న ఓబీసీలు,దళితులు, ఆదివాసీలు,మైనారిటీలకు హక్కులు దక్కడం లేదంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వహించిన కులగణన గురించి ప్రస్తావించారు,తెలంగాణలో కులగణన పూర్తి చేశామని,90 శాతం జనాభా ఈ వర్గాలే ఉన్నట్లు తేలిందన్నారు. తెలంగాణ జనాభాలో 90 శాతం మంది ఓబీసీలు, దళితులు,ఆదివాసీలు, మైనారిటీలు ఉన్నారంటూ రాహుల్ గాంధీ వివరించారు. బీజేపీలో కూడా 50 శాతం మంది ఎంపీలు ఓబీసీ వర్గానికి చెందిన వాళ్లేనని,కానీ వాళ్లకు మాట్లాడే అధికారం లేదంటూ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. దీని కోసం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఏబిసిడి వర్గీకరణకు

# రాజకీయ పార్టీల మద్దతు

### మాదిగ ఐక్యవేదికఆధ్వర్యంలో సుజాతనగర్లో రౌండ్ టేబుల్ సమావేశం



. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం ఫిబ్రవరి 3( తెలంగాణ పత్రిక) సుజాతనగర్ సుజాతనగర్ మండల కేంద్రంలో రాజకీయ పార్టీల ,మిగతా ప్రజా సంఘాల మద్దతు కోరుతూ సోమవారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశం మాదిగ ఐక్య వేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది సమావేశంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని వారి సంఘీభావని వ్యక్తం చేసి వారి మద్దతును ప్రకటించారు మాదిగల ఏబిసిడి వర్గీకరణ న్యాయ మైనదేనని, మీరు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతును తెలియజేస్తుమని ,సుజాతనగర్ లో గల కాంగ్రెస్ సిపిఎం ,సిపిఐ, బిఆర్ఎస్, బిజెపి పార్టీల ముఖ్యులు ఈ సమావేశంలో పాల్గొని మద్దతు ప్రకటించడం జరిగింది ,సుదీర్ఘ పోరాటానికి అంతిమ తీర్పులో భాగంగాచలో హైదరాబాద్ ఈనెల 7 తారీఖున జరగబోవు వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం కావాలని తాము ఆకాంక్షిస్తున్నామని తెలిపారు ,ఈ సమావేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టిసిసిపి సభ్యులు నాగ సీతారాములు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరన్నమంతరావు ,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ బత్తుల వీరయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్, సిపిఐ పార్టీ మండల నాయకులు బొడ్డు కేశవరావు జలగం యువసేన ముఖ్య నాయకులు చింతలపూడి జగన్, గూని భద్ర రావు , బిజెపి పార్టీ సుజాతనగర్ మండల నాయకులు కూరపాటి రామారావు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ గండమాల భాస్కరరావు, బీసీ సంఘం సుజాతనగర్ మండల నాయకులు నల్ల గోపు పుల్లయ్య, గాజుల సీతారామయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లక్ష్మణ్, ఉపేందర్, మక్కల నరసింహారావు ,మాజీ వార్డ్ నెంబర్ ఓర్సు ఉపేందర్ ,వారి మద్దతును పూర్తిగా ప్రకటించారు ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ జి ఎం ఆనందరావు , సుజాతనగర్ మండలం ఐక్యవేదిక మండల కార్యదర్శి గుం డేటి వెంకట రాములు, ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు, గౌరవ సలహాదారులు కనుకుంట్ల రాములమ్మ, కత్తి వెంకన్న, కాకాటి బాబు ,మండల సహాయ కార్యదర్శి కేసుపాక వెంకటేశ్వర్లు , మండల నాయకులు, గుండేటి పెదరాములు, గుండేటి గోపయ్య, గుండేటి బాలక్రిష్ణ ,గార్ల రవి, మురిపిటి నాగేషు, గుండేటి దుర్గ గంగపురి వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు ,చర్ల అమృతరావు, పెంబల నరసింహారావు, గంగపురి వెంకటేశ్వర్లు, ప్రముఖ అభ్యుదయ వాది సిద్ధల రవి, మురిపిటి నాగయ్య, సిద్దెల నరేందర్ ,మంద నరసింహారావు , జల్లారపు చందు, రాయల రఘుపతి ,ఇనపనూరి రమేష్, ఇనుపనూరు బద్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి

## వేల గొంతుకలు లక్ష డప్పుల

# కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### భారీ ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాలి



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : ( షేక్ జానీ ) ( తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 3. తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి తెలంగాణ తల్లి విగ్రహం భారీ ర్యాలీ, వరకు ఎస్సీ వర్గీకరణ కోసం ఈనెల 7న హైదరాబాద్ నడిబొడ్డున కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే వేల గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుంగతుర్తి మాదిగ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. భారీ సాంస్కృతిక ప్రదర్శనకు సంఘీభావం తెలుపుతూ తుంగతుర్తి మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబాతో పాటు మాదిగ జర్నలిస్టులు మాట్లాడుతూ... మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు. న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలో ప్రజాసంఘాలు కుల సంఘాలు సంఘీభావం తెలపడం చారిత్రాత్మకమన్నారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి వర్గీకరణ చేయాలని కోరారు. ఈ భారీ ప్రదర్శన కార్యక్రమానికి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ శంకరం డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొండగడుపుల లక్ష్మణ్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు ఎల్లయ్య,పోతురాజు వెంకన్న, ఇరుగు సైదులు, తడకమల్ల రవికుమార్,వంగాల వెంకన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండగడుపుల శ్రీనివాస్, మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్, నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు, మండల అధ్యక్షుడు చింతకుంట్ల అంబేద్కర్, నూతనకల్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాం, పోలేపాక అంజయ్య,ఆకారపు సైదులు,సామాజిక ఉద్యమ నాయకులు ఎనగందుల మల్లేష్ నేత, కలకోట్ల మల్లేష్, మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కత్తుల నరేష్, మంగళపల్లి ఆనందరావు,కొండగడుపుల నవీన్, బొంకూరి నవీన్, లక్ష్మీకాంత్, రవిశంకర్,ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరమానుజ ట్రస్ట్ వారి క్యాలండర్ ఆవిష్కరణ

### 6 లక్షలకు చేరుకున్న రామానుజ పొదుపు సంస్థ



నర్సంపేట ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక): వర్ధన్న పేట డివిజన్ ఇల్లంద గ్రామం ఎస్పీ. భార్గవ్ కార్యదర్శి స్వగృహంలో ఏర్పాటు చేసిన వర్ధన్న పేట చాత్తద శ్రీవైష్ణవ డివిజన్ శాఖ అధ్యక్షులు ఎస్పీ. శేషగిరి స్వామి గౌరవ అధ్యక్షులు పరవస్తు.కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో ముఖ్య అతిధిగా వరంగల్ జిల్లా గౌ.అధ్యక్ష ప్రతినిధి దాస్యం.రంగనాధస్వామి ముఖ్య అతిధిగా హాజరయ్యారు, కార్యక్రమంలో కుటుంబాల యోగక్షేమాలు కరుణాకర్ చెప్పి విశృత స్థాయి చర్చలు జరిగా యి కార్యవర్గ బృందం చర్చించిన ఆనంతరం, గత 2 సంవత్సరాల నుండి ప్రారంభమైన రామానుజ పొదుపు సంస్థ జమలెక్కలు 6 లక్షలు పైన, ప్రస్తుత లాభలు రు.65000/- వేల రూపాయలు ఉన్నాయని ఆడిట్ వివరించారు ఆర్ధికంగా వెనుకబడిన వారికి తొడ్పాటు వుండే విధంగా డబ్బులు ఆదా చేసుకోవాలని వార్షిక వివరాలు బాధ్యులు శేషగిరి స్వామి చెప్పారు, కార్యక్రమంలో మున్ముందుగా జిల్లా గౌ.అధ్యక్ష ప్రతినిధి దాస్యం.రంగనాధస్వామి వారి ఆధ్వర్యంలో రామానుజ ఫిలసా ఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్ వారి 2025 కాలమానిని ప్రతి ఇంటికి ఒక్కటి చోప్పున అంద´జేసీనారు ట్రస్ట్ చైర్మన్ మాచవరం.వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్రములో జిల్లాల స్థాయి క్యాలండర్ పంపిణి చేసారాణి అట్లాగే ట్రస్ట్ ఆర్ధికంగా దేశ విదేశాల నుండి నిధులు పెంచుకు%శీ%టు సేకరిస్తూ అవసరమున్న వారికీ మేమున్నాము అని నిరంతర ప్రక్రియగా చేయూతనం దిస్తూ వారి కార్యవర్గం ముందుకు వేలుతున్నారని చెప్పారు, ఆనంతరం అన్న ప్రసాదముతో సభ ముగిసింది కార్యవర్గం ఎస్పీ. భార్గవ్ భరద్వాజ,తాడూరి. వెంకటేశ్వర్లు, ఎస్పీ. ప్రవీణ్ శ్రీముఖి, సుజాత, వినయ్, ఎస్పీ.సంపత్, కుమార్ మాలతీ, తొర్రుర్ నుండి తిరుణహరి. శ్రీనివాస్ స్వామి, కళావతి నర్సంపేట నుండి తిరుక్కోవలూరి శేషగిరి,దాస్యం. సంధ్యసురేష్, శారద తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్

### కార్పొరేట్లకు అనుకూలం కష్టజీవులకు వ్యతిరేకం కేంద్ర బడ్జెట్..

- తెలంగాణపై తీరని వివక్ష చూపెట్టారు.
- జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన.
- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పై వివక్షకు నిరసనగా యువజన కాంగ్రెస్
- కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.





హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక): యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి దక్కించారని ., బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు రూపాయి కూడా తేకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ఆర్ ఎస్ ఎస్ డైరెక్షన్ లో రూపొందిన కేంద్ర బడ్జెట్ ప్రధాని మోడీ సమక్షంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చదివి వినిపించారని ఇదీ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. నిర్మలా సీతారామన్ తెలుగు కవి అయినా గురజాడ అప్పారావు కవిత్వం దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని బడ్జెట్ మొదలు పెట్టి ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు నిధుల కేటాయింపుతో ముగించారని బుడిగె శ్రీకాంత్ ధ్వజమెత్తారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశం అంటే మనుషులోయ్ అని గొప్ప కవిత్వాన్ని మాటల్లో చెప్పి బీజేపీ ప్రభుత్వం చేతల్లో మాత్రం దేశమంటే ఎన్నికలున్న రాష్ట్రాలు, దేశమంటే బీజేపీ పాలిత రాష్ట్రాలు అన్న చందంగా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఇది పూర్తిగా తెలంగాణ వ్యతిరేక బడ్జెట్ అని బుడిగె శ్రీకాంత్ తెలిపారు. కేంద్రం బడ్జెట్ పేదరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్ ఇది ముమ్మాటికీ అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. నాగపూర్‌లో ఉన్నటువంటి ఆర్.ఎస్.ఎస్ డైరెక్షన్ చేస్తే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చదివి వినిపించారని అన్నారు. తెలంగాణపై అత్యంత నిర్లక్ష్యంగా ఉన్న కేంద్ర బడ్జెట్ పై ఇక్కడి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రమే మీ అభివృద్ధి అజెండా అయితే ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బడ్జెట్ పై ప్రధానిని కేంద్ర ఆర్థిక మంత్రిని పునరాలోచింప చేయాలని తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను వెంటనే కేటాయించాలని యువజన కాంగ్రెస్ గా డిమాండ్ చేస్తున్నాం అని బుడిగె శ్రీకాంత్ హెచ్చరించారు. కరీంనగర్ ప్రజలు ఎంపీగా గెలిపించి, కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం కల్పిస్తే కనీసం కరీంనగర్ జిల్లాకు ఒక్క రూపాయి, ఒక్క నూతన ప్రాజెక్ట్ తేలేని అసమర్థుడు ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించడం కరీంనగర్ ప్రజల దురదృష్టం అని శ్రీకాంత్ అన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరీంనగర్‌కు ఏఐఐఎంఎస్ తరహా వైద్య కళాశాల మరియు హాస్పిటల్ ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లాలో నవోదయా విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి, కరీంనగర్ రైల్వే ప్రాజెక్టును వేగవంతం చేయాలి, ఎక్స్ ప్రెస్ హైవేలు అభివృద్ధి చేయాలి. నీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలి తదితర అంశాలపై దృష్టి సారించి నిధులు కేటాయించేలా తెలంగాణ కేంద్ర మంత్రులు బాధ్యత వహించాలి. బడ్జెట్ పై కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల పునరాలోచించకపోతే యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటాలు తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేభూషి అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజ్ కుమార్, శ్రీకర్, ఆకాష్, అరుణ్, సందీప్, రణదీర్, సంతోష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### 6 కోట్ల 89 లక్షల కోట్లతో మండల అభివృద్ధికి శ్రీకారం

### విలేకరుల సమావేశంలో వెల్లడించిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో కేశంపేట కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలోనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో మండల అభివృద్ధి పనులకు ఆరు కోట్ల 89 లక్షల రూపాయలు నిధులు వెచ్చించి పనులు జరగడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాట్లూరి జగదీశ్వర్ తోపాటు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లు పరిపాలించిన మండలని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు గడుస్తున్న గ్రామాలలో ఉన్న సమస్యలను తీర్చడానికి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. గ్రామాలలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాల కోసం నిధులను వెచ్చించినట్లు వారు తెలిపారు. రాబోవు నాలుగు సంవత్సరాలలో గ్రామాలలో ఉన్న అన్ని సమస్యలు తీర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే చెరువుతో మండలానికి భారీగా నిధులు రావడం పట్ల నాయకులు హరీష్ హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజులలో మండల అభివృద్ధికి నాయకులమందిరం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ బిస కరుణాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగిళ్ల భాస్కర్, రావుల పెంటయ్య , గిరి యాదవ్,రాజేందర్ రెడ్డి ,సురేష్ రెడ్డి ,గ్యార సురేష్, తుమ్మల గోపాల్, కోడూరు రాములు, భీమయ్య, రూప్ల నాయక్, హరీశ్వర్ రెడ్డి, మనోహర్ గౌడ్, ఉస్మాన్, శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు..



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సరస్వతీ శిశుమందిర్ లో ఘనంగా "అక్షరాభ్యాసం"

- వసంత పంచమి రోజే సరస్వతీ దేవి జన్మదిన.
- పంచమి రోజు విద్యాభ్యాసం మొదలుపెడితే
- వారు ఉన్నత విద్యావంతులు అవుతారని నమ్మకం.

హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)సోమవారం రోజు వసంత పంచమి ని పురస్కరించుకుని జమ్మికుంట స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. వసంత పంచమి పురస్కరించుకొని హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది మాఘ మాసంలో శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున సంగీతం, కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ పవిత్రమైన రోజే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఈ పండుగ పర్వదినాన ప్రతి ఒక్క పాఠశాల, కళాశాలతో పాటు ప్రముఖ బాసరలోని సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈరోజున సరస్వతీ దేవిని పూజించిన వారికి ఎంతో పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.



అంతేకాదు పిల్లలకు ఈరోజున అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని, ఇంట్లో కూడా సానుకూల శక్తి ప్రవాహం పెరుగుతుందని, మనసు ఏకాగ్రతతో ఉంటుందని నమ్ముతారు.వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యావంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు.వసంత పంచమి ని పురస్కరించుకుని జమ్మికుంట స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూలులో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పలకలు




స్వీట్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్, ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్, కోశాధికారి రేణికుంట రాజు, ఐపిసి తంగళ్ళపల్లి రాజ భాస్కర్, జిల్లా బాధ్యులు ఆకినపల్లి శ్రీనివాస్, రావికంటి నీలకంఠం, ఆర్ సి అయిత రమాదేవి, జెర్సీ సుద్దాల శ్రీనివాస్, పాస్ట్ ప్రెసిడెంట్ అయిత సుధాకర్, వాసవి క్లబ్ సభ్యులు, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి, తదితర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసాలు



మల్లాపూర్:ఫిబ్రవరి03 2025 (తెలంగాణ పత్రిక) మండలంలోని ముత్యంపేట అంగన్వాడి పాఠశాలలో వసంత పంచమి పురస్కరించుకొని అంగన్వాడి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అంగన్వాడీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు జరిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొత్త పలకలు బలపాలతో అక్షరాభ్యాసాలు నిర్వహించగా ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోబిన్, అంగన్వాడీ టీచర్లు ఆమెటి శ్రీలత,లక్ష్మి, కృష్ణవేణితో పాటు విద్యార్థుల తల్లులు, ఆశా వర్కర్లు సుజాత,లయ,వనితతో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ



తెలంగాణ పత్రిక..కోడిమ్యాల ఫిబ్రవరి 03.కొడిమ్యాల మండల కేంద్రంలో 1983-1984 ఎస్ ఎస్ సి. బ్యాచ్ పూర్వ విద్యార్థులు మన చదువులమ్మ ఒడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొడిమ్యాల శ్రీసరస్వతీ ధ్యాన పీఠంలో శ్రీ పంచమిని పురస్కరించుకొని సోమవారం ఎస్ఎస్సి బ్యాచ్ అందరి ఆధ్వర్యంలో ఉదయం ఘనంగా వసంత పంచమి వేడుకలు, కోడిమ్యాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ. 1983-84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.భూమేశ్వర్, బి.రవినందన్ రావు,ఉపాధ్యక్షురాలు సి.హెచ్ వెంకటలక్ష్మి,కార్యవర్గ సభ్యులు జి.నర్సయ్య,జి.విజేందర్ రావు,కె.సుజాత,డి.శంకర్ కె.గంగరాజం,బి.శ్రీనివాస్,ఎ.లక్ష్మీరాజం,ఎ.శ్రీనివాస్,సి.హెచ్ దేవయ్య,ఎన్.మల్లేశం,ఆదిరెడ్డి,ఎన్.రామయ్య చెన్న దేవయ్య తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.అలాగే చిన్నారులకు అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

# వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక ) వసంత పంచమి ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమని, గత 50 సంవత్సరాలుగా వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినం



రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందని, ప్రతి యేట పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం చేపడతామని, పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని అమ్మ వారిని వేడుకున్నారు. వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. ఈ నేపథ్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ చిన్నారులతో సందడిగా మారింది. అనంతరం అక్షరాభ్యాసం చేయించిన తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు, అధ్యక్షులు బండారి సూరిబాబు, ఆచార్య శ్రీజ, మాస్టర్ రమేష్ రాజా, చిన్నారుల తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేగుంట లోఘనంగా ద్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం



మల్లాపూర్ ఫిబ్రవరి 3 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం లోని రేగుంట గ్రామంలో బైరినేని ప్రదీప్ రావ్-కవిత దంపతులు వారి కుమార్తె అమృత (చిన్మయి) ల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ద్వజస్థంభ ప్రతిష్టాపన, యంత్రస్థాపన, అష్ట భలిహరణం, పూర్ణ హుతి, అన్నదానం కార్యక్రమాలను ఘనంగా



నిర్వహించారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడు దేవాలయాలలో మకర తోరణ ప్రతిష్టా కార్యక్రమాలను ధర్మపురి వేద పండితుల చే అంగరంగ వైభావంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో..గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## సెంట్రల్ జైలును సందర్శించిన జైళ్లశాఖ డీజీ



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03 నగర శివారులోని సారంగపూర్ సెంట్రల్? జైలును జైళ్ల శాఖ డైరెక్టర్? జనరల్? డా:సౌమ్యమిశ్రా సోమవారం సందర్శించారు. అనంతరం జైలులో వీవింగ్? యూనిట్?(కుట్టు శిక్షణ)ను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో జైళ్ల శాఖ వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్?, సీపీ సింధూశర్మ, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంట రవికుమార్



- గజమాలతో సత్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటనా పర్వ్ 2024 ఎన్నికల నియామావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ ఈరోజు వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గంట రవికుమార్ ని నియమించడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన గంట రవికుమార్ ని గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నర్సంపేట నియోజకవర్గం అన్ని మండలాల అధ్యక్షులు బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు యువమోర్చా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది



## బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా దినేష్ కులాచారి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03భారతీయ జనతా పార్టీ నిజామాబాద్? జిల్లా అధ్యక్షుడిగా దినేష్ కులాచారి నియమితులయ్యారు. రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ నియమించగా.. జిల్లా ఎన్నికల అధికారి కాసం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఒకే నామినేషన్ రావడంతో ఆయనను అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నల్లబెల్లి ఫీబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)నందిగామ గ్రామానికి చెందిన పృధ్వీరాజ్- నవ్య ల వివాహమహోత్సవానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అభినందన సంచిక గురు సత్కారం అందుకున్న భుజేంశీధర్



పాలకుర్తి ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక):ఆదివారం రోజున యాదాద్రి జిల్లా ఆలేరు పట్టణంలోని ఓ వేడుకల మందిరంలో కవి సౌజన్య,వ్యాసాల వ్యాసుడు, మహా ఉపాధ్యాయుడు డాక్టర్ లింగంపల్లి రామచంద్ర 80 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రామ చంద్రామృతం అనే పేరుతో సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా బమ్మెర గ్రామవాసి శ్రీ పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజే%శీ%దర్ ను గురువర్యులు, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర దంపతులు, మరియు డాక్టర్ నందిని సిద్ధారెడ్డి శాలువాతో సన్మానించి రామచంద్ర అమృతం పుస్తకం, జ్ఞాపికతో సత్కరించారు. గురు సత్కారం అందుకున్నందుకు బుజేందర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పోరెడ్డి రంగయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. సభా అధ్యక్షత డాక్టర్ నందిని సిద్ధారెడ్డి వహించారు. ముఖ్య అతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, కుడుదుల నాగేష్, మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు, ఆచార్య బన్న ఐలయ్య, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి నామోజు బాలా చారి, జనగామ, యాదాద్రి కవులు, రామచంద్ర సార్ శిష్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌదీలో జిల్లావాసి మృతి

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03మండలంలోని చంద్రాయన్?పల్లి పంచాయతీ పరిధిలోని గోల్యా నాయక్ తండాకు చెందిన మోహన్ నాయక్(43) సౌదీలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజుల క్రితం అతను అనారోగ్యానికి గురవడంతో తోటి కార్మికులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మోహన్?నాయక్? మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారు. మృతదేహాన్ని త్వరగా రప్పించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# వ్యవసాయం మాటున నిలువ దోపిడి...

- గిరిజన గ్రామాలలో చీకటి వ్యాపారాలు
- వాల్టా చట్టానికి తోంగలో తొక్కుతున్న బడా బాబులు
- ఏజెన్సీ చట్టాలు మాటున పత్తి వ్యాపారాలు
- అనధికారికంగా తెల్ల బంగారం కొనుగోలు
- ఇంటర్నేషనల్ లైసెన్సులు ఉన్నాయంటూ ప్రచారాలు
- ఎన్ని వార్తల రాసుకున్న ఒరిగేది లేదంటూ ఛాలెంజ్ లు
- పత్తి కొనుగోలులో తోకాల్లో భారీ మోసాలు
- ఫిర్యాదులు ఇచ్చిన స్పందించని%ఎ% యంత్రాంగము

అశ్వారావుపేట ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక)నియోజకవర్గంలోని కొందరు బడా బాబులు గరీబోళ్ల నే వ్యవసాయానికి పెట్టుబడులుగా మలుసుకొని వారికి విత్తనాలు నుండి పంట చేతికి వచ్చే వరకు రకరకాలు నిదానంగా వ్యవసాయానికి పెట్టుబడులు పెడుతున్నామని చెప్పి వారికి నకిలీ మందులను అంటగట్టి వ్యవసాయంపై ప్రయోగం చేయించి పంట చేతికి వచ్చే సమయానికి వడ్డీ కాసులోడు వల్లే గణిత లెక్కలు వేసి పండిన పంటకు తీసుకున్న రుణానికి సరిపోయిందని చెప్పి గరీబోళ్ల రక్తపు మాంసాల పై రాబందుల పీకు తింటూ దర్జాగా ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ కోట్లు గడిస్తూ అక్రమ వ్యాపారాలైన తెల్ల బంగారాలను యదేచ్ఛగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి ఒక్క పైసా కూడా పన్ను కట్టకుండా ఉండే వ్యాపారం చేస్తున్నారు ఇటువంటి వ్యాపారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం మరికొన్ని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న కొందరు బడా బాబుల అక్రమ వ్యాపారాలపై సంబంధిత అధికారులకు ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యమైన చెప్పాలి కేవలం వ్యవసాయం పేరుతో అమాయక గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా కోట్ల రూపాయలను అర్జిస్తున్నారు

**ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు వ్యాపారాలు కొనుగోలు చేసే విధానం రద్దు...**



తెలంగాణ రాష్ట్రం ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు1/70 యాక్ట్ ప్రకారం కనీసం ఇంటి నిర్మాణం కూడా చేపట్టకూడదు అంతేకాకుండా గ్రామంలోని వాల్టా చట్టం ప్రకారం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలోని నిర్వహించాలి ఎటువంటి వ్యాపారాలైన ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా నిషేధించబడినవే ! కానీ కొందరు బడాబాబులు అధికారులతో మిలాకాత జరిపి ఒప్పందాన్ని పొదురుకొని అమాయక గిరిజనుల పేరుతో చీకటి వ్యాపారాలు కొనసాగిస్తుంటారు కానీ ప్రభుత్వ పరంగా ఇటువంటి వ్యాపారాలు నిషేధితమే!

**పత్తి కొనుగోలు భారీ( తునకలు) కాటా లో మోసాలు!...**

ఏజెన్సీ ప్రాంతమైన ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం వంటి పలు గ్రామాలలో పట్టణానికి చెందిన బడాబాబులు వ్యవసాయం పేరుతో పెట్టుబడులు పెట్టి వారి వద్ద నుండి పంటను కొనుగోలు చేసే సమయంలో కంప్యూటర్ కాటాను వినియోగిస్తుంటారు ఇటువంటి సందర్భంలో కొందరు రహస్యంగా కంప్యూటర్ కాటాను కంట్రోల్ చేసే (రిమోట్) పరికరంతో కంట్రోల్ చేస్తూ 50 కిలోల తెల్ల బంగారం మూటకు రెండు కేజీల చొప్పున తరుగు పేరుతో తగ్గించటం గత కొన్నేళ్ల నుంచి ఆచారంగా కొనసాగిస్తూ అమాయక గిరిజనుల వద్ద నుండి భారీ స్థాయిలో నిలువు దోపిడి కొనసాగిస్తున్నారు.

**ఇంటర్నేషనల్ లైసెన్సులు సైతం కలిగి ఉన్నాయంటూ బెదిరింపులు..**

నిజానికి ఏజెన్సీ ప్రాంతాల్లో అమాయక గిరిజనుల పక్షాన కొన్ని పత్రికలు పనిచేస్తున్న సందర్భాల్లో అనేక సమస్యలు తో కూడుకున్న సంఘటనలు పత్రిక ప్రజాప్రతినిధులకు ఎదురయ్యే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి పట్టణానికి చెందిన కొందరు బడాబాబులు పత్తి కొనుగోలు చేసే సమయం నందు షాపుకు లైసెన్సులు తెల్ల బంగారాన్ని కొనుగోలు లైసెన్సు కాటా విక్రయాలు చేసే సందర్భంలో అధికారుల ధ్రువీకరణ పత్రాలు బోర్డులు వినియోగంలో సంబంధిత తూకాల అధికారుల ధ్రువీకరణ పత్రాలు అన్ని కలిగి ఉన్నప్పుడే ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యాపారాలు కొనుగోలు చేయుటకు అనుమతులు సైతం ఉంటాయన్నది నగ్నసత్యం కానీ కొందరు పత్రిక ప్రతినిధులు ఇటువంటి దగాని వెలుకులు తీసేందుకు ప్రయత్నం చేసే సమయంలో వ్యాపారస్తులను సంప్రదింపు అయిన సందర్భంలో మాకు అన్ని లైసెన్సులు కలిగి ఉన్నాయని అది కూడా చట్టబద్ధం కలిగి ఉన్నాయని చెప్పటం నిజంగా ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కినట్లే ఇటువంటి వాటికి ఏ శాఖ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందించారు తేల్చవలసిన అధికారులు మౌనంగా ఉండటం వ్యాపారస్తులు మీడియా ప్రతినిధులను బెదిరించటం అంతర్గత రహస్యంగానే మిగిలిపోతుంది.

**ఫిర్యాదులు ఇచ్చిన స్పందించిన యంత్రాంగం..**




నిజానికి ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న చీకటి వ్యాపారాలపై కొందరు అధికారులకు స్వయంగా సమాచారాన్ని చేరవేసినప్పటికీ వారు దాన్ని కొట్టి పారేస్తున్నారు ఏజెన్సీలోని చట్టానికి విరోధంగా చీకటి వ్యాపారాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవటలేదో ఇప్పటికీ గిరిజనులకు తెలియని ప్రశ్న. 1/ 70 యాక్టు కేవలం అమాయక ఏదైనా విక్రయాలు జరిపిన సందర్భంలో మాత్రమే అధికారులు వారిపై ప్రయోగిస్తారు తప్ప కోట్ల రూపాయల తెల్ల బంగారం వ్యాపారస్తులపై ఎందుకు ప్రయోగించటలేదు తెలియని విధంగా ఉందని ఇప్పటికైనా ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం గ్రామ సమీపంలో కొనసాగుతున్న చీకటి వ్యాపారస్తులపై నిఘా పెట్టాలని లైసెన్సులు ఎవరు ఇచ్చారో ! వాటిని బహిర్గంగా ప్రదేశంలో ఉంచాలని వ్యాపారస్తులకు సూచనలు సలహాలను చూపాలని అసల వ్యాపారానికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఏజెన్సీ గిరిజన సమైక్య గ్రామ కమిటీలు కోరుకుంటున్నారు.

## ఎంపిడివోకు పిఆర్టియు వినతి



జగిత్యాల ఫిబ్రవరి 3 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని ఎంపిడివో సుష్మా కు పిఆర్టియు టిఎస్ మండల శాఖ ఆధ్వర్యంల వినతి పత్రం సమర్పించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, గాజంగి రాజేశం,జిల్లా కార్యదర్శి దొంతి సతీష్,కడకుంట్ల అభయ్ రాజ్,సిలివేరి రమేష్,మాచర్ల మహేష్,ఊకోలు రాము, బెజ్జంకి హరికృష్ణ, ద్యావనపల్లి సురేష్, తాటిపాముల రమేష్ లు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

**- వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 03శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం మాఘమాసం శిశిర రుతువు పంచమి సోమవారం ఫిబ్రవరి 3 తేదీ కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సోమవారం రోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.సోమవారం రోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ ఆటల పోటీలు

**- వెంకటాపురం కా ఫెడ్ సంస్థ క్రీడా ప్రాంగణంలో**

వాజేడు తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3. వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఈనెల ఫిబ్రవరి 5 మరియు 6 తేదీలలో వెంకటాపురం కాఫేడు సంస్థ క్రీడా ప్రాంగణంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించుటకు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు యువతరం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ యొక్క ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుంది, నిర్వహించే క్రీడలు యువకులుకు: వాలీబాల్ (గ్రూప్, రన్నింగ్, షెటిల్ సింగిల్స్, పోటీలను నిర్వహించడం జరుగుతుంది యువతులకు: కబడ్డీ (గ్రూప్, షటిల్ సింగిల్స్, రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క ఆటలు ఆడే క్రీడాకారుల వయస్సు 18 నుండి 29 వయసు గల యువతి యువకులు పాల్గొనవచ్చని తెలియజేయడం జరుగుతుంది.కావున వెంకటాపురం %ఒ% వాజేడు మండలాల పరిధిలో యువతీ యువకులు పాల్గొనవచ్చు మరియు గెలుపొందిన విన్నర్స్ కి సర్టిఫికెట్ మరియు మెమొంటోను ఇవ్వడం జరుగుతుంది కావున క్రీడాకారులు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి కింది నెంబర్లను సంప్రదించగలరు కామేష్ మరియు హనుమంతు ఫోన్ నెంబర్స్ 8897675741, 9553782024 లలో సంప్రదించగలరు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి....

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 03 1-19 ఏళ్ళ వయసున్న పిల్లల్లో అనారోగ్యానికి, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని, ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలోనే విద్యార్థులకు ఈ మాత్రలు తినిపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు.ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు.1 నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 2-3 సంవత్సరం పిల్లలకు 400 ఎంజి ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్ల వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్ , గురుకుల, కే.జీ.బి.వి ల్లో ఒక మాత్ర 400 ఎంజి మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల,కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలను ఎన్నుకోవాలి....

### -మండల ఇన్చార్జి గుండు భూపేశ్



నంగునూరు, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను గెలుపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి, పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు అహర్నిశలు పాటు పడాలని బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జీ భూపేశ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు వేముల వెంకటరెడ్డి, రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్ పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని అక్కెనపల్లి, గట్లమల్యాల, సంతోష్ నగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కెనపల్లిలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, గట్లమల్యాలలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర బాబు, సంతోష్ నగర్ లో మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ లు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చర్చ గోష్ఠి సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెలలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందని కాంగ్రెస్ పెద్దలు చెప్పినట్లుగానే బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన పథకాలకు ఎగనామాలు మార్పు మొదలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిజమైన మార్పు తెచ్చిందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే గత పథకాలను రెట్టింపు చేసి ఇస్తా మని చెప్పిన అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మేరుగు మహేష్, పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బీ ఆర్ ఎస్ నాయకులు కిష్టారెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## ఎస్సీ వర్గీకరణ పై ప్రత్యేక అసెంబ్లీ సమావేశ నిర్ణయం పట్ల హర్షం

### మాదిగ జేఏసీ జిల్లా కార్యదర్శి యాసం శ్రీను



వెంకటాపురం( తెలంగాణ పత్రిక ఫిబ్రవరి. 3: నూగూరు వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం. ఎస్సీ వర్గీకరణపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మానవతా తీర్పుతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన ఏకసభ్య కమిషన్ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తున్న తరుణంలో ఈనెల 5 6 తేదీలలో ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి తుది నిర్ణయం తీసుకుపోతున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను హర్షిస్తూ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి,ఆదేశాల మేరకు మాదిగ చేసి రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తుందని మాదిగ చేసి ములుగు జిల్లా కార్యదర్శి యాసం శ్రీను, తెలిపారు. వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ చేసి నాయకులు కార్యకర్తలు కొడారి అభినయ్, బొంతల సమ్మయ్య, యాసం చరణ్, గౌతమ్, చిట్యాల శేషు, గుద్దేటి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపడం సరికాదు: టీపీసీసీ సభ్యులు బాలసౌరి



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో వివక్ష చూపిన విధానాన్ని నిరసిస్తూ కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు, కొత్తగూడెం నియోజకవర్గం కన్వీనర్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ జేబీ శౌరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం విచారకరమని, 8 మంది బీజేపీ ఎంపీలు కలిసి తెచ్చిన నిధులు గుండు సున్న అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి దేశానికి పన్నుల రూపంలో చెల్లించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉన్నప్పటికీ, కేవలం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందనే ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఇలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం పట్ల చిన్నచూపు, కక్ష సాధింపు ఉండడం సహజమైనప్పటికి గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలుగా గెలిచి,ఇద్దరు కేంద్ర మంత్రులుగా ప్రధాన శాఖలలో ఉండి కూడ తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోవడం సరికాదన్నారు. వారు కళ్ళు లేని కబోదులా లేక కళ్ళు ఉండి చూడలేని గుడ్డివారా అనేది అర్థం కాని పరిస్థితి తెలంగాణ ప్రజల్లో ఉందన్నారు. తెలంగాణ నుండి గెలిచిన 8 మంది ఎంపీలకు కచ్చితంగా తెలంగాణ ప్రజలు రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో వారికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్.యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, మాజీ వార్డ్ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరు రామదాసు, లక్ష్మణ్, వినయ్, రెడ్డి ఏలియా, గాండ్ల సురేష్, వంశి, దామోదర్, నరసింహారావు, నరేంద్ర, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జినుగు అరుణ్, కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉర్సు శివ, యువజన నాయకులు నయీమ్, ఎన్ఎస్.యుఐ నాయకులు ఆదర్శ్, శివ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వేదిస్తున్న కెనరా బ్యాంక్ అధికారులు

# -అకౌంట్లను బ్లాక్ చేయడం సరికాదు

### -బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతిరావు:



నంగునూరు, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):రైతులు వ్యవసాయ రుణాలకు షూరిటీ ఉన్న రైతుల అకౌంట్లను బ్లాక్ చేయడం సరికాదని, రైతులను వేధిస్తున్న బ్యాంక్ అధికారులపై చర్య తీసుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పేరాల తిరుపతిరావు డిమాండ్ చేశారు. పంట రుణాలను ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికీ వాటిని బ్యాంక్ అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో ఉన్న కెనరా బ్యాంకుపరిధిలో ఉన్న గ్రామాల్లోని పంట రుణాలు తీసుకున్న రైతులు వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల కట్టలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. వారికి నోటీసులు ఇవ్వకుండా జామీను ఉన్న వారి అకౌంట్లను బ్లాక్ లిస్టులో పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. క్రాపు లోన్ల రెన్యూవల్ తో పాటు వరి ధాన్యం అమ్ముకున్న డబ్బులు అకౌంట్ లో పడితే వాటిని బ్లాక్ లిస్టులో పెట్టి ఇబ్బందులకుగురిచేస్తూ డబ్బులు రైతులకు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇతర బ్యాంకుల్లో అలా చేయకుండా కేవలం కెనరా బ్యాంకు అధికారులు మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. షూరిటీ ఉన్న రైతులను బ్యాంక్ అధికారులు తీవ్రస్థాయిలో వేధిస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కల్పించుకొని కెనరా బ్యాంకు పరిధిలో ఉన్న రైతులకు ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల వేధింపులు ఇలానే కొనసాగితే బ్యాంకు ముందు నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## వేములకొండ పెద్ద చెరువుకు వచ్చే కాలువ మరియు తూములు షటర్లు మరమతు లు చేయాలి:ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనియానకొండ గ్రామంలో ఉన్న పెద్ద చెరువుకు వచ్చే కాలువ చెరువుకు సంబంధించిన షటార్లు విరిగిపోయినాయని తూములు కూలిపోయినాయని దీనివలన నీరు నిలిచే అవకాశం లేదు దయచేసి కాలువను మరియు చెరుకు సంబంధించిన మనమతులు వెంటనే చేపట్టాలని డీఈ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లు వెంటనే స్పందించి మన్మధులు చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున ప్రతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రామిరెడ్డి , జిల్లా నాయకులు మండల నాయకులు, కేసిరెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి, పులిపాలపుల రాములు గౌడ్, రసూల్ ఏర్పుల వెంకటేశం కడిగళ్ల లింగయ్య గ్రామ శాఖ కమిటీ సభ్యులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



పాలకుర్తి ఫిబ్రవరి 03(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శాల్వతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగయ్య గౌడ్ మాజీ ఎంపీపీలు శ్రీనివాస్ గౌడ్ , గడ్డం యాక సోమయ్య, గాదెపాక భాస్కర్, జలగం కుమార్, మండల యూత్ అధ్యక్షులు మదసు హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, మనసా భాస్కర్, పన్నీర్ వెంకన్న, పెనుగొండ రమేష్, కామరపు సునీల్, మాజీ సర్పంచ్ యాకాంతరావు గోనే మహేందర్ రెడ్డి, పోగు శ్రీనివాస్, ఆకుల నాగరాజు, కమ్మగాని రమేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మన కుటుంబంలో శ్రేష్టమైనది దేవునికి ఇవ్వాలి

## ఫాదర్ మార్టిన్ పసల విచారణ గురువులు

### ఘనంగా కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 02కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం సందర్భగా విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల ఆధ్వర్యంలోదివ్య బలి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ఫాదర్ మాట్లాడుతూ. మఠంపల్లి మండల కేంద్రంలోని గత 26 సంవత్సరాలుగా మఠంపల్లి ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న కానుక మాత తల్లి మాకు తోడుగా ఉంటూ తమ సన్నిధికి వచ్చిన భక్తులందరిని చల్లగా దీవిస్తూ అందరి కోరికలు తీరుస్తున్న ఆ తల్లి పండుగను నేడు కొనియాడం శుభ సంతోషదాయకమని లోక రక్షకుని అందించిన మరియ తల్లి మన బాధలను వ్యాధులను ఇతర సమస్యలను తమ కుమారుని మన కొరకు ప్రార్థించి మన అవసరాలను తీర్చి తల్లి కానుక మాత ఆ తల్లి దీవెనలు పొందుటకు ప్రతి ఒక్క క్రైస్తవ విశ్వాస భక్తులు వచ్చి దేవుని ఆశీస్సులు పొందారు. మధ్యాహ్నం రెండు గంటలకు వత్తుల సమర్పణ సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ పురవీధులలో కానుక మాత తేరు ప్రదక్షణలో భక్త మహిళలు పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విచారణ గురువులు బాల జ్యోతి రెడ్డిగోలి ఇన్నయ్య తంబీ జోసెఫ్ జోజి బాబు వేముల సాగర్ విజయ్ సిస్టర్స్ కమిటీ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# షటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై తోట తిరుపతి




హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని అడిగొప్పుల సాయి తేజ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ అడిగొప్పుల సంపత్ కుమారుడు లండన్ కు పై చదువుల నిమిత్తం వెళ్ళగా రెడ్డిపల్లి గ్రామ స్నేహితులు యూత్ అందరూ కలిసి సాయి తేజను షటిల్ టోర్నమెంట్ కు సంబంధించిన క్రీడాకారులకు టీ షర్ట్స్, షీల్డ్ లు , బ్యాట్లతో సహా రెడ్డిపల్లి గ్రామ ప్రజలను స్నేహితులను, గుర్తుంచుకొని క్రీడాలో మన గ్రామం కూడా ముందు ఉండాలనే సంకల్పంతో దాదాపు 35 వేల రూపాయల సామాగ్రిని ఇప్పిచ్చిన సాయి తేజను అభినందిస్తు , వారి తండ్రి అడిగొప్పుల సంపత్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. సాయికుమార్, చింతల అరవింద్, ఎట్టవేనా గణేష్ , గట్టు నాగరాజు , చిన్నాల శ్రీకాంత్, చింతల తిరుపతి , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచన విధానం పైననే విజయావకాశాలు...

## సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ జీవన్ కుమార్



సిద్దిపేట, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):తమ ఆలోచన విధానం పైన యువకుల విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని సిద్దిపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ జి జీవన్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు యువతను 21 వ శతాబ్దపు నైపుణ్యాలతో శక్తివంతం చేసేందుకు యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్(వై ఎఫ్ ఎస్ ఐ) ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ జి. జీవన్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న ప్రపంచంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని తెలిపారు. యువత వ్యవస్థాపక మనస్తత్వాన్ని పెంపొందించుకుని, అందుకనుగుణంగా మేధస్సుకు పదును పెట్టుకుని నూతన భావజాలాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యువత ఆలోచన విధానమే వారి భవిష్యత్తును నిర్దేశిస్తుందని చెప్పారు. మారుతున్న పరిస్థితులను ఆకళింపు చేసుకుని అందుకు అనుగుణంగా నూతన ఆవిష్కరణలకు సన్నద్ధం కావాలని యువతకు సూచించారు. వై ఎఫ్ ఎస్ ఐ కన్వీనర్ డాక్టర్ సువర్ణా దేవి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో నూతనంగా ఆలోచించే వారే విజయవంతం అవుతారని చెప్పారు. నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హరి ప్రసాద్, తిరుపతి, బాల్ లక్ష్మి, నాగరాణి, వీణ, సంతోష్, ఉమారాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 100శాతం

# విద్యార్థులు ఉత్తీర్ణతా సాధించాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్-సరస్వతీదేవికి ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 03: సరస్వతీ దేవి ఆశీస్సులతో జగిత్యాల జిల్లాలో పది, ఇంటర్, డిగ్రీ తదితర పరీక్షలు రాసే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతా సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. వసంత పంచమిని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల పట్టణంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కొలువై ఉన్న మహా సరస్వతి దేవికి సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చు మహా సరస్వతి దేవి స్థానికంగా కొలువై ఉండడం జగిత్యాల జిల్లా ప్రజల అదృష్టమన్నారు. పూజా కార్యక్రమాలు గతంలో వైభవంగా నిర్వహించుకున్న విధానమును ప్రశంసిస్తూ రాబోవు కాలంలో ఈ ప్రాంత విద్యార్థులంతా మంచి ఉత్తీర్ణతనుపొంది ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. ఆలయ పూజారి విప్ లక్ష్మణ్ కుమార్ గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు.మహాసరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచామృతాభిషేకము చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాలజిల్లా జిల్లా ఆర్ టి ఎ సభ్యులు కమటాల శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు మారకైలాసం, కాసం మధు, మంత్రి శ్రీనివాస్, చెట్ల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి03(తెలంగాణ పత్రిక):రాష్ట్రస్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో దుబ్బాక పట్టణ విద్యార్థులు 10 గోల్డ్ మెడల్స్, 9 సిల్వర్ మెడల్స్, 1 బ్రౌన్జ్ మెడల్ సాధించారని సోమవారం యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు అండ్ స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వరల్డ్ నకాయమ సోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కోరుట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ ఇన్విటేషన్ ఛాంపియన్ పోటీలు నిర్వహించారు. పలు రాష్ట్రాల నుంచి 3,000 మంది విద్యార్థులు పాల్గొనగా దుబ్బాక, మిరుదొడ్డి మోడల్ పాఠశాలల విద్యార్థులు, వివిధ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు గోల్డ్, సిల్వర్, మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. లచ్చపేట, మిరుదొడ్డి మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్ లు బుచ్చిబాబు, అర్చన ప్రియదర్శిని కరాటే మాస్టర్ శ్రీకాంత్ ను అభినందించారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



శ్రీరంగాపురం మండల ఫిబ్రవరి 3 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బీసమ్మ గారి శాంతయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీహరిరాజు తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబం కు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు సయ్యద్ వాహిద్దిన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కాంగ్రెస్ నాయకులు కురుమయ్య చేతుల మీదుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, కాంగ్రెస్ నాయకులు బి. కురుమయ్య కె ఆంజనేయులు రమేష్, బి రాజేందర్ ప్రసాద్ బి. వెంకటేష్, బోయ రాఘవేంద్ర కె రవి, జల్లాపురం కృష్ణయ్య, బి పుల్లయ్య, పి రాములు, జల్లాపురం రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమ%శీ%లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కే సి రెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, పులిపలుపుల రాములు గౌడ్, రసూల్, గ్రామ శాఖ అధ్యక్షులు వెర్పుల వెంకటేశం, బద్ధం సంజీవరెడ్డి, సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీర్తిశేషులు నూతి అండాలు దిశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే .మండల నాయకులు జిల్లా నాయకులు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు వారి తల్లిఅనారోగ్యం చేత స్వర్గస్తులైనారు. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. పూజశ్రీ, శ్రీమతి నూతి అండాలుదశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించినారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు పాశం సత్తిరెడ్డి, కనుకలకిష్టయ్య, కూనపురి శంకర్, తుమ్మల శ్రీనివాసు, కేసిరెడ్డి నీరజరెడ్డి, పాలకూర్ల వెంకటేశం పులిపలుపుల రాములు, బోల శ్రీనివాస్, గౌడ్, జక్క జంగారెడ్డి, దయ్యాల శ్రీశైలం, బండారు నరసింహారెడ్డి, కొండూరు సాయి, కొండూరు భాస్కర్, భువనగిరి మాజీ ఎంపీపీ, భీమ్లా నాయక్, బత్తిని పాండు, పల్లెర్ల రాజు, మాద శంకర్, పాండు గుండు దానయ్య నూతి చలపతి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## సరస్వతీ ఆలయానికి పోటెత్తిన భక్తులు
# సరస్వతిదేవి అవతారంలో శ్రీలలితమాత

### వసంత పంచమికి చిన్నారులకు అక్షర అబ్యాసం-



జగిత్యాల సమీపంలోని నూకపెల్లి సరస్వతీ ఆలయం, జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ లలితామాత ఆలయంలో అమ్మవార్లకు భక్తులు, సుహాషిణిలు దర్శించుకుని భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేసిన మహిళలు ఆలయంలో లలిత సహస్రనామా పారాయణం చేశారు. వసంత పంచమి సందర్భంగాలలితామతాను సరస్వతి దేవిగా అలంకరించగా భక్తుల లలితామాతా నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఆలయ అర్చకులు పాలెపు అజయ్ శర్మ ,ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూపలు సరస్వతీ మాతాకు ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి పుస్తకాలు, పలకలు అందజేసి చిన్నారులను ఆశీర్వధించారు. జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు బొడ్డు వనిత, రుచిత, అయిలేని శ్రీనివాస్ రావు, తదితర భక్తుల గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వధించారు. కార్యక్రమంలో 108 శ్రీ చక్ర సహిత లలితామత ఆలయ ఫౌండరి ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప, ఆలయ ట్రస్టీ సభ్యులు, సభ్యులు,మాతలు పాల్గొన్నారు. వసంత పంచమి సందర్భంగా జగిత్యాల నూకపల్లి సరస్వతి మాతా ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఆలయ పూజారి చిన్నారులకు అక్షరాభ్యసం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఆలయాలైన ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి, కొండగట్టు ఆంజనేయ స్వామి, పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి, కోటిలింగాలలో కోటేశ్వరా స్వామి ఆలయాలు వసంత పంచమి సందర్భంగా భక్తులు దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేయగా ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.

## నులిపురుగుల నిర్మూలనకు
# సమన్వయంతో పనిచేయాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక): జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయడానికి అధికారులందరూ సమన్వయంతో పని చెయ్యాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పైన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 10న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం (ఎన్ డిడి) నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు 1-2 సంవత్సరాల పిల్లలకు 1/2 టాబ్లెట్, 2-3 మూడు సంవత్సరాల పిల్లలకు 1 టాబ్లెట్ పొడిచేసి అందించాలని, 3-19 సంవత్సరాల పిల్లలకి ఒక టాబ్లెట్ చప్పరించేలా ఇవ్వాలని వైద్యాధికారులు తెలిపారు. విద్యాశాఖ అధికారులు మండలస్థాయిలో ఎంఈఓ, ఎచ్ఎం లకు ఈ సమావేశం గూర్చి తెలియజేసి ఏ ఒక్క విద్యార్థి కూడా మిస్ కాకుండా మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో అంగన్వాడీ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చెయ్యాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు తెలిపారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు సైతం ఈ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ట్రస్మా యాజమాన్యాలకు తెలిపారు. జూనియర్ కళాశాలలో సైతం ఈ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియెట్ శాఖ అధికారులకు తెలిపారు. జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవం గూర్చి గ్రామాల్లో టాం టాం, అన్ని మున్సిపాలిటీ లలో మెప్మా మరియు మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలకు చేతుల పరిశుభ్రత పైన, వ్యక్తిగత పరిశుభ్రత పైన అవగాహన కలిగించాలని దానితో వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. అన్ని పాఠశాల యాజమాన్యాలు ముందుగానే వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం గురించి తెలియజేసి 100 శాతం పిల్లలకు ఆల్బెండజోలు మాత్రలు అందించాలని తెలిపారు. అందరూ అధికారుల సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వన్ కుమార్, డీడబ్ల్యూఓ లక్ష్మి కాంత్ రెడ్డి, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం

### -డీసీసీ అధ్యక్షుడు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి
### -జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నిరసన





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక):-బడ్జెట్ కేటాయింపులో రాష్ట్రానికి కేంద్రం తీరని అన్యాయం చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్ లోని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలతో కలిసి మాట్లాడుతూ బడ్జెట్ నిధుల కేటాయింపులో రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వివక్ష చూపిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని ప్రధాన ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఇంతమంది ఎంపీలు ఉండికూడా రాష్ట్రానికి ఏమి సాధించలేకపోయారని దుయ్యబట్టారు. రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వివక్షతపై మనమంతా కలిసి పోరాడాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్,సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్,దేప భాస్కర్ రెడ్డి,జక్కిడి ప్రభాకర్ రెడ్డి,పారిజాత నర్సింహా రెడ్డి,రామ్మోహన్ గౌడ్,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణపై వివక్ష చూపిన బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

### -ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశానుసారంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 03 ( తెలంగాణ పత్రిక): కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారని, ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశానుసారంతో పెబ్బేరులో సోమవారంకేంద్ర బడ్జెట్ తెలంగాణపై ప్రభుత్వ వివక్ష వైకరి చూపించిందని నిరసనగా సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం పరుస్తూ బిజెపి ప్రభుత్వ దృష్టి బొమ్మ దగ్ధం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదని . ఏపీలో పోలవరం నిర్మాణనికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు..కేంద్ర బడ్జెట్లో మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు అన్ని విధాలుగా నిధులు ఇవ్వగా, తెలంగాణ ప్రజలు బిజెపికి చెందిన 8మంది ఎమ్మెల్యేలు,8 మంది ఎంపీలను గెలిపిస్తే,రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందన్నారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ అభివృద్ధి గురించి పట్టించుకోరని పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, టీపి సీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,గంధం రాజశేఖర్, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అక్కమ్మ, బి రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రాజేషు, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, మోతే రాములు, వీరస్వామి, అయ్యవారిపల్లి వేణు, రాజ గౌడు, బాలగౌడు, భగవంతు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాల పంపిణీ



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో :కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భక్తులకు అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ ) ప్రసాదాలను పార్టీ సీనియర్ నాయకులు కే. చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న గోల్కొండ బ్యాంక్ చైర్మన్ దవణాకర్ గౌడ్, మాజీ సర్పంచులు దండు ఇస్తారు, రమేష్ యాదవ్, వెంకటేష్ గౌడ్, రవి, సతీష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, నీలా శ్రీధర్ గౌడ్, రమేష్ పటేల్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, భక్తుల సంక్షేమం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం నిరంతరం విశేష సేవలు అందిస్తోందని ప్రశంసించారు. భక్తులపై శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## యూత్ సభ్యునికి అండగా నిలిచిన గల్లీ బాయ్స్



ధర్మపురి 03: ధరపురి మండలం గోవిందుపల్లే నెరేళ్ల గ్రామానికి చెందిన అంగలి మనోజ్ కు ఆర్థిక చేయూత 32000/-ఇవ్వడం జరిగింది ఇతనికి అమ్మ నాన్నలు లేరు ఇద్దరు అక్కలు వారికి పెళ్లిలు కాగా మనోజ్ దినసరి కూలీగా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో కరీంనగర్లోని సూర్య చెస్ట్ హాస్పిటల్లో ICU లో చికిత్స పొందుతున్నాడని విషయం తెలుసుకుని గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు అందరూ తలో ఇన్ని వేసుకొని 32000/- రూపాయలు అంద చేయడం జరిగింది ఇంకా ఎవరన్నా దాతలు ఉంటే ముందుకు వచ్చి సహాయం చెయ్యాలని అంగలి మనోజ్ గారు వేడుకోవడం జరిగింది

## స్టూడెంట్స్ కు ఎగ్జామ్ ప్యాడ్స్ వితరణ..



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 3: మండల కేంద్రం ఇనుగుర్తి జెడ్ పి హెచ్ ఎస్ టెన్త్ స్టూడెంట్స్ కు బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి పరీక్ష అట్టలు వితరణ చేశారు. అంతకు మునుపు 1993-94 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలోపోతుల ప్రేమ్ చందర్,అనుమాండ్ల యాకుబ్ రెడ్డి,కొలిపాక నారాయణ,ఎండీ అమీర్, పెద్దురి రమేష్,సామల వెంకన్న,బైసా ఉపేందర్, నాగేంద్ర చారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసిన అభ్యర్థి నరేందర్ రెడ్డి...



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 03ు02ు2025 నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్- మెదక్ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిసి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అలాగె జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను జగిత్యాలలో కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్శన్ జ్యోతి,నాగభూషణం, నాయకులు గాజంగి నందయ్యా,రాజేందర్,నేహాల్, భూమేశ్వర్,లక్ష్మణ్,గుండా మధు, రఘువిర్, ధ్యావరా శ్రీనివాస్,బాల ముకుందం, రాజ్ కుమార్, నారాయణ, ప్రభాత్ సింగ్ ఠాగూర్, పోతునుక మహేష్,రామకృష్ణ రెడ్డి, మనోహర్, శశి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03:ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను 141 అర్జీల రూపంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం నియోజకవర్గం, జూలూరుపాడు మండల పరిధిలోని, యల్లంకి గార్డెన్స్ నందు జక్కుల నర్సింహారావు –శివకుమారి దంపతుల కుమార్తె నవ్యశ్రీ వెడ్స్ సుమన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన , టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగా జయరాం, కె.పి,కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్,సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన. లక్ష్మణ్, బానోత్. రామనాథం, ఉపేందర్,గాజుల. సీతారాములు, జాలె. రామారావు, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 03, (తెలంగాణ పత్రిక):మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల కేంద్ర బడ్జెట్ ద్వారా నెరవేర్చిన, ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలుపుతూ మంగళ వారం పాలాభిషేకం నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ పేర్కొన్నారు. సోమవారం ఆ యన గజ్వేల్ లో మాట్లాడుతూ ఈనెల 4న మంగళవారం ఉదయం 10:30 గంటలకు గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున బీజేపీ కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనోహర్ కోరారు.

## ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించిన తుంగతుర్తి వికలాంగుల సంఘం..



తుంగతుర్తి నియోజకవర్గం:ప్రతినిధి ( షేక్ జానీ )(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 3: తుంగతుర్తి మండల కేంద్రంలో సోమవారం రోజున వికలాంగులకు సంఘీభావంగ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ. వికలాంగులకు నెలకు 6000 రూ. ఇవ్వాలని మరియు తుంగతుర్తి మండలంలో సదరన్ క్యాంపు ఏర్పాటు చేయాలని అందరికీ ట్రై సైకిల్ ఇవ్వాలని వారు ఎంపీడీవోకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి వికలాంగుల సంఘ సభ్యులు తదితరులు. పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక )ఉప్పల్ విద్యార్థిని ప్రతిభలి జిహెచ్ఎంసి ఉప్పల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి యువజన క్రీడోత్సవాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ కి చెందిన బిఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని కుమారి పి.ప్రనూష వంద మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించారు. మేడ్చల్ జిల్లా యువజనాధికారి ఐజయ్య, సిఐ ఎలక్షన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, క్రీడా సమన్వయ కర్త డా.జి.తిరుపతయ్య, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ విశ్వనాథ్ తదితర అధ్యాపక సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు. - దాసరి రాజు, కీసరి స్వామి

దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి03(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో వసంత పంచమి సందర్భంగా సోమవారం లైబ్రేరియన్ రాజు, కీసరి స్వామి, సరస్వతి మాతకు పూలమాలలు వేసి, అనంతరం మత్తు పదార్థాలకు దూరమవుదాం పుస్తకాలకు దగ్గర అవుదాం అంశం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ రాజు, స్వామి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని యువత మర్చిపోవద్దన్నారు. చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. విద్యార్థి దశ నుండే పుస్తకాలను చదవడం గ్రంథాలయాన్ని అలవర్చుకోవలని. విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. గ్రామాలలో ఉన్న యువత మత్తుపదార్థాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. యువత స్మార్ట్ ఫోన్ లో కాలక్షేపం చెయ్యకుండా లైబ్రరీ పుస్తకాల వైపు ప్రయాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు రాకేష్, అఖిల, సారిక, శ్రావణి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు దళిత బంధు అమలు చేయాలని కలెక్టరేట్లో వినతి పత్రం

తెలంగాణ పత్రిక: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో చారకొండ మండలం దళిత బంధు లబ్ధిధారులు కలెక్టర్ ని కలవడం జరిగింది. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం లో, దళిత బంధు పైలట్ ప్రాజెక్టు క్రింద చారకొండ మండలాన్ని సెలక్ట్ చేయడం జరిగింది. అందులో భాగంగా మండలంలోని అన్నిగ్రామాలలో దళితులకు దాదాపుగా పథకాలు ఇవ్వడం జరిగింది. కానీ గ్రామాల అధికారుల, నిర్లక్ష్యము వలన కొంతమంది కి పథకాలు రాలేదు, తర్వాత మండలం లోని తగిన అర్హత గల 279 మంది లబ్దిదారులను రెండవ విడతలో సెలక్ట్ చేసి బడ్జెట్ విడుదలై, కలెక్టర్ అకౌంట్ లో నుండి లబ్ధి దారుల ఖాతాలో పడే సమయానికి అసెంబ్లీ ఎన్నికలలు రావడం, డబ్బులు కలెక్టర్ ఫ్రీజింగ్లో ఉంచడం జరిగింది. అప్పటినుండి దాదాపు సంవత్సర కాలం ,లబ్దికారులు కలెక్టర్ మరియు,సంబందిత ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి కలవడం జరుగుతూనే ఉంది. అందులో బాగంగానే ఈ రోజు ప్రజావాణీ లో అడిషనల్ కలెక్టర్ సీతారామ్ , %SC CORPORATI ON..E.D%



రాంలాల్ ని కలిసి వీలైనంత త్వరగా లబ్దికారులకు పథాకాలు మంజూరు చేసి,అకౌంట్ లలో డబ్బులు వేయగలరని వినతి పత్రాలను అందజేయడం జరిగింది..చారకొండ మండల దళిత బంధు లబ్ధి దారులు గోకారం గ్రామ పంజుగుల శంకర్ ,జేపల్లి గ్రామ వంకేశ్వరం రమేష్ , బండపల్లి నాగార్జున ,చంద్రాయన్ పల్లి గ్రామ గణేష్, గోకారం చిత్తారి మల్లేష్, చిత్తారి యాదగిరి, కవిత తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ప్రభుత్వంలో

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం....!

### హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం

**- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- కూసుమంచిలో పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం-**

తెలంగాణ పత్రిక ప్రతినిధి /పాలేరు:కూసుమంచి : అర్హులైన ప్రతీ జర్నలిస్టు కి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి లోని విజయ రామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడు తూ.... ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న



లోపాలను సవరిస్తామని తెలిపారు. అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన , న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

# కూల్చివేతలకు రంగం సిద్ధం



తెలంగాణ పత్రిక:చారకొండ మండలంలో పత్రిక సమావేశంలో ఎమ్మార్వో సునీత మాట్లాడుతూ జడ్చర్ల వయా కోదాడ 165 నేషనల్ హైవే 2022లో ప్రారంభమైనప్పటికీ బైపాస్ రోడ్డు నిర్మాణానికి చారకొండ గ్రామంలో అడ్డుగా ఉన్న ఇళ్లను కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కూల్చివేయడానికి రంగం సిద్ధం చేసిన అధికారులు . మంగళవారం రోజున తెల్లవారుజామున 5 గంటలకు సమయంలో ఇండ్లను తొలగించడానికి సిద్ధమైన అధికారులు. చారకొండ గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణంకు అడ్డుగా ఉన్న 29 ఇండ్లను ఒక ప్రభుత్వ స్కూల్ కాంపౌండ్ను తొలగించడం జరుగుతుంది అని ఆమె అన్నారు. అలాగే ఈ 29 ఇండ్లలో 24 ఇండ్లకు ఇప్పటికే చెక్కులను అందించారు. మర్రిపల్లి స్కూల్ కాంపౌండ్ వాల్ కి చెక్కులను అందించలేదు, అలాగే 5 ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు ఆ ఇండ్ల చెక్కులను తిరస్కరించారు. ఆ చెక్కులు ఆర్డిఓ ఆఫీస్ లో అందుబాటులో ఉన్నాయి, ఎప్పుడు కావాలన్నా అప్పుడు ఇవ్వడానికి సిద్ధంగా అధికారులు ఉన్నారు. కానీ వారు అధికంగా ఎక్కువ డబ్బులు కావాలంటూ ఇండ్లకు సంబంధించిన వ్యక్తులు తీసుకోలేదు అని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలకు ప్రకారం మంగళవారం రోజున ఉదయం 5 గంటల సమయంలో ఇండ్లను తొలగించడం జరుగుతుంది. అందరూ సమన్యాయం పాటించి శాంతియుతంగా బాధితులు అందరూ సహకరించాలని ఆమె కోరారు. లేకుంటే అధిక సంఖ్యలో అధికారులు 150 మందికి పైగా పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది, డాక్టర్స్, ఎక్సైజ్ మరియు వివిధ శాఖలో సంబంధించిన అధికారుల తో సహకరించకపోతే సెంట్రల్ ఆదేశాలు ప్రకారం ప్రకారం ఈసారి కచ్చితంగా తొలగించవలసి జరుగుతుంది. కాబట్టి గ్రామ ప్రజలు, నాయకులు, బాధితులు అందరూ సహకరించాలని ఎంఆర్ఓ సునీత ప్రత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు.

## కేంద్ర బడ్జెట్లో సమావేశాల్లో తెలంగాణకు తీరని అన్యాయం చేసిన బిజెపి

**- బిజెపి నాయకులకు ప్రజలు ఓటేసి గెలిపిస్తే తెలంగాణకు నిధులు తీసుకురాని వైనం-**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.పాయం రామ నరసయ్య**

తెలంగాణ పత్రిక:ఫిబ్రవరి 3:ఆళ్లపల్లి మండలం:కేంద్ర బడ్జెట్ సమావేశం లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినందుకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు మండల కాంగ్రెస్ పార్టీ నిరసన. ఈ కార్యక్రమంలో పాయం రామనర్సయ్య మాట్లాడుతూ పార్లమెంటు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసి రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతుందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు అంటేనే కేంద్ర బిజెపికి నరేంద్ర మోడీకి ఎక్కడ లేని కోపం వస్తుందని విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి ఎంపీలు ఇద్దరూ కేంద్ర మంత్రులుగా వ్యవహరిస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి నిధులు తేలేక అసమర్థులుగా తెలంగాణ ప్రజల ముందు నిలబడ్డారని విమర్శించారు నిధులు తీసుకురాని ఎంపీలు బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లుతూ నిందలు వేస్తూ సంక్షేమ పథకాలకు అడ్డుపడుతూ బిజెపి పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం తెలంగాణ



ప్రభుత్వాన్ని అభాష్పాలు చేయడం సరికాదని హిందుత్వ ముసుగులో ప్రజలను మోసం చేస్తూ ఆనంద పడుతున్నారని తెలిపారు కేంద్ర ఆర్థిక బడ్జెట్ సమావేశంలో నిధులు ఇవ్వకుండా చేస్తున్న చేతకాని కేంద్ర బిజెపి పార్టీపై ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నామనీ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్,ఎండి అతహర్,ముద్దు లింగం,బుర్ర వెంకన్న, కృష్ణ, పోతయ్య, శ్రీను,కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ప్రతాప శ్రీనివాస్ ఎన్నిక



హుజురాబాద్ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ప్రతాప శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి మేక శ్రీనివాసు, కోశాధికారి సారంగపాణి, ఉపాధ్యక్షులుగా మొగిలి, రవి, కుమారస్వామి, కుర్ర శ్రీనివాసు, సంపత్ రెడ్డి, నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ప్రతాప్ సురేష్, పల్లె శ్రీధర్, సమ్మయ్య, కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప శ్రీనివాస్ మాట్లాడుతూ... రైస్ మిల్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను యజమానులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆపరేటర్లకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. మిల్లుల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ ఆరోగ్య రక్షణ పరికరాలు అందించాలన్నారు.

## అగ్గి తెగులు కి నివారణ చర్యలు చేపట్టాలి



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 3, (తెలంగాణ పత్రిక): ఆకుపాముల గ్రామంలో గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ వ్యవసాయ పొలాలను పరిశీలించారు. గ్రామానికి చెందిన కందగట్ల సాంబయ్య అనే రైతు అంకూర్ కంపెనీకి చెందిన శ్రీ–101 వరి విత్తనాలను 20 ఎకరాలలో నాటారని ఇప్పుడిప్పుడే కొద్దిగా కంకులు వస్తున్నాయని తెలియజేయడంతో మండల అధికారులు సోమవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. నవంబర్ 15 కంటే ముందు నారుమడి వేసుకోవడం వల్ల వాతావరణంలో మార్పుల వలన ఇలా జరిగిందని, ప్రస్తుతం మూడో దఫా ఎకరానికి ఒక బస్తా చొప్పున యూరియాతో పాటుగా ఎకరానికి 25 కిలోల పొటాష్ కూడా వేసుకోవాలని సూచించారు. పొలంలో అగ్గి తెగులు గమనించడం జరిగింది. అగ్గి తెగులు నివారించకపోతే మెడ విరుపు తెగులుగా మారి, పూర్తి కంకి విరిగిపోయి, పూర్తి స్థాయిలో నష్టం వాటిల్లె అవకాశం ఉంది. రైతులందరూ ముందస్తుగా అగ్గి తెగులుకి నివారణ చర్యలు అయిన ఐసోప్రోథయోలిన్ 300 ఎంఎల్ లేదా కాసుగామైసిన్ 500 ఎంఎల్ లేదా టేబ్యు కొనజోల్ ం ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 80 గ్రాములు లేదా అజోక్సి స్ట్రోబిన్ ప్లస్ డైఫనో కొనజోల్ 200 ఎంఎల్ లేదా ట్రోఫీకోనజోల్ ం ట్రై సైక్లజోల్ 280 ఎంఎల్ లను ఎకరానికి పిచికారి చేయాలని, సూచించారు. మొగిపురుగు, ఆకుచుట్ట పురుగును కూడా గమనించడం జరిగింది కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60 ఎంఎల్ పిచికారి చేయాలని తెలియజేయడం జరిగింది. కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి రాజు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 03:వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలో కస్తూర్బాగాంధీ బాలికల వసతి గృహాన్ని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేసినారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోతుల బెడద తో ఇబ్బంది ఉందని చెప్పడంతో వెంటనే స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. వంటశాలను పరిశీలించిన అనంతరం వండిన అన్నం ని పరిశీలించారు. వంట చేసే సమయంలో వంట గదిని శుభ్రగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు సరిపడా పప్పు ఇ వటం లేదని సంబంధిత టీచర్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఎస్ఆర్పి ఓసి లో కేబుల్ చోరీ ప్రయత్నం విఫలం 120 మీటర్ల కేబుల్ స్వాధీనం



నస్పూర్, ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ ఆర్పి ఓసిపీ లో ఐదుగురు దొంగలు కేబుల్ చోరీకి ప్రయత్నం చేసి విఫలమయ్యారు. వివరాల్లోకెళితే.. శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ఆదివారం రెండవ షిఫ్ట్ లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు 10 గంటల సమయంలో కరెంట్ సేవలు నిలిచిపోవడంతో ఎంటిఎఫ్ సిబ్బందికి సమాచారం అందించారు. అప్రమత్తమైన ఎంటిఎఫ్ సిబ్బంది క్వారీ లోపల గాలింపు చర్యలు చేపట్టగా పంపులకు వచ్చే కేబుల్ చోరీకి గురైందని గమనించారు. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డికి విషయం తెలిపగా వారు జూనియర్ ఇన్స్పెక్టర్ సిర్ర రాజయ్య, జమ్మేదార్లతో కలిసి ఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బందిని గమనించిన దొంగలు ఏడు చుట్టల రాగికేబుల్, గొడ్డలి, వా టర్ బాటిల్ క్వారీలోనే వదిలేసి పారిపోయారు. క్వారీ పరిసర ప్రాంతాలను పరిశీలించగా భూమిలో పాతిపెట్టిన రెండు కేబుల్ చుట్టలు దొరికినట్లు, వీటన్నిటిని ఎస్ అండ్ పిసి కార్యాలయంలో భద్రపరిచినట్లు సమాచారం ఉంది.

## నెహ్రూ నాయక్ కు కాంగ్రెస్ పరామర్శ.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 3: మానుకోట మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ తల్లి భూక్య లక్ష్మి ఇటీవల కన్నుమూయడంతో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ నాయక్ తో పాటు ఆ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. స్వర్గీయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ కిసాన్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, ఓ బి సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వీరన్న యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి,ఇస్లావ సుందర్ నాయక్,బానోతు బాలాజీ నాయక్ తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకుల కోట్లాది ప్రజల

# ఆకాంక్ష సభను జయప్రదం చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాదిగ





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03 మఠంపల్లి మండలంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల వాల్ పోస్టర్ను ఎమ్మార్పీఎస్ మఠంపల్లి మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఎం ఈ ఎఫ్ , ఎం జె ఎఫ్, ఎం ఎస్ ఎఫ్, విహెచ్పిఎస్ మరియు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు మఠంపల్లి మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు దళిత నాయకుల సమక్షంలో ఫిబ్రవరి 7వ తారీఖున జరుగు వేల గొంతులు లక్ష డప్పులు గోడ వాల్ పోస్టర్ను మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయ సముదాయంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వాల్ పోస్టర్ను చేత పట్టుకొని ప్రధాన రహదారి వద్దనున్న అంబేద్కర్ కూడలిలో జై మాదిగ జై జై మాదిగ మందకృష్ణ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆగస్టు 1న షెడ్యూలు కులాల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని తీర్పుని ఇవ్వడం జరిగింది సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తూ ఈ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందు షెడ్యూల్ కులాల వర్గీకరణ ముందు వరుసలో ఉండి మాదిగ మాదిగ ఉప కులాల సమస్యలను పరిష్కరిస్తామని విద్యా ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో వారికి అండగా ఉంటామని తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాలయాపన చేయకుండా వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో పలు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దళిత నాయకులు పాల్గొన్నారు

## రైతుబంధు రాకుండ చేసిన అధికారులు

# .. నారాయణదాసు వెంకన్న ఆవేదన



తుంగతుర్తి నియోజకవర్గం: ప్రతినిధి (షేక్‌జానీ )(తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 3. తుంగతుర్తి మండలానికి చెందిన నారాయణదాసు వెంకన్న పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం నా భూమి 20 గుంటలు ఉండగా నాకు పాస్ బుక్ కూడా ఉన్నది అట్టి భూమిపై నాకు రైతుబంధు గతంలో డబ్బులు వచ్చినాయి. గత రెండు సంవత్సరాల నుండి ఈ పాస్ బుక్ పై నాకు 20 గుంటల భూమి ఉన్నది ఈ భూమి మా తాతలనాడు నుండి మా నాన్న నుండి నాకు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఎవరో ఆన్లైన్లో నా భూమిని ఎమ్మార్వో ఆఫీసులో నా పేరును తీసివేసి వేరే వారి పేరు ఎక్కివ్వడంతో నాకు రైతుబంధు రాకపోవడం తో నేను గత ఆరు నెలల నుండి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ నాకు కొత్త పాసుబుక్ ఉన్నప్పటికీ నాకు 20 గుంటల భూమి రైతుబంధు ఇవ్వకపోవడంతో నేను గత ఆరు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిరిగినప్పటికీ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పట్టించుకోకపోవడంతో నాకు న్యాయం చేయాలని పత్రికల వారిని సంప్రదించడం జరిగింది. కావున నాయందు దయ ఉంచి నాకు తక్షణమే తాసిల్దార్ కార్యాలయంలో నా సర్వే నంబర్ పై ఉన్న వేరే రైతు పేరును తొలగించి నా పేరును ఎక్కియాలని కోరుతున్నాను నాకు రైతుబంధు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కార్యాలయ సిబ్బందిని కోరడం జరుగుతున్నది లేనియెడల నేను తాసిల్దార్ కార్యాలయం ముందు పురుగుమందు తాగడం జరుగుతుంది కావున నాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

# ఊరుకొండలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



ఊరుకొండ ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక )తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కెసిఆర్ పిలుపుమేరకు తన ఎమ్మెల్యే పదవికి తొలి రాజీనామా చేసిన ప్రజా ఉద్యమ నాయకులు,మాజీ మంత్రి,జడ్చర్ల మాజీ శాసనస భ్యులు, మహబూబ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా ఊరుకొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ద్యాప వీరారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోజు ఉదయం ఊరుకొండపేట శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో లక్ష్మారెడ్డి పేరు మీద అర్చన అభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. తదనంతరం ఊరుకొండ గేటు దగ్గర లక్ష్మారెడ్డి బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఆ తర్వాత జడ్చర్ల నియోజకవర్గంలో ప్రేమ్ రంగా గార్డెన్ లో జరిగే రక్తదాన శిబిరానికి ర్యాలీగా అధిక సంఖ్యలో నాయకులు బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లక్ష్మారెడ్డి అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై

# సవతి ప్రేమ చూపిస్తున్న భాజాపా

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ

పాలకుర్తి ఫిబ్రవరి 03(తెలంగాణ పత్రిక):టి పి సి సి, పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సి రెడ్డిఆదేశాల మేరకు నేడు పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బడ్జెట్ కేటాయిం పులో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షకు నిరసనగా చేతకానితనానికి నిదర్శనం అని, బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని కేవలం ఓట్ల కోసం మాత్రమే చూస్తుంది అని విమర్శిం చారు, ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి ఈ బీజేపీ మతత్వ నాయకులకు ప్రజల మధ్య కులం మతం పేరుతో గోవులు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునే నాయకులకు బుద్ధి చెప్పాలి అని కోరారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్ ఎక్స్ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య కారు పోతుల శ్రీనివాస్ జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షు జలగం కుమార్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్



నేడు పాలకుర్తి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రోడ్డు మీద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణాకు కేంద్ర బడ్జెట్ కేటాయించ కపోవడం దారుణ అని అన్నారు. రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు 2 మంత్రులు ఉండి రాష్ట్రానికి బడ్జెట్ తీసుకోకపోవడం బీజేపీ నాయకుల నాయక్‌ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక భాస్కర్ ,బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకానిఐలేష్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మా దాస్ హరీష్,ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు లావుడియా భాస్కర్ ,సీనియర్ నాయకులు పెనుగొండ రమేష్ పన్నీర్ వెంకన్న నలమాస రమేష్ఎల్లయ్య తదితర ముఖ్య సీనియర్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు భగాయతులో 5 ఎకరాల భూమి, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

### రజిత పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఉప్పల్ భగాయత్ లో 5 ఎకరాల భూమిని కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారులకు ఆదేశించారు. భూమి కేటాయింపుల ప్రక్రియను వేగవంతం చేసి కళాశాల భవనాల నిర్మాణానికి కూడా కావాల్సిన ఏర్పాట్లను చేయాలని సూచించారు. డిగ్రీ కళాశాలకు ఉప్పల్ ఖాల్సా లో సర్వే నెంబర్ 581/1 లో రెండు ఎకరాల భూమిని కేటాయించేందుకు ఇటీవల అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సర్వే నెంబర్ లో గల భూమి వివాదాస్పదంగా ఉంది. ఇప్పటికే కోర్టు కేసులు కూడా ఈ భూమిపై ఉన్నాయి. ఇదే కాకుండా డిగ్రీ కళాశాలకు కేవలం రెండు ఎకరాల భూమిని మాత్రమే కేటాయిస్తే భవిష్యత్తులోనూ విద్యాసంస్థల ఏర్పాటుకు భూమి లభ్యత కష్టంగా మారే అవకాశం ఉంటుంది. ఇదే కాకుండా క్లియర్ టైటిల్ లేని భూమిలో విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి. డిగ్రీ కళాశాల తో పాటు ఇంటర్, ఇతర ఒకేషనల్, ఇతర కళాశాలలు, వాటి ల్యాబ్ లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇదే కాకుండా ఉప్పల్ లో ఎడ్యుకేషన్ హబ్ గా భవిష్యత్తులో తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఇదే అంశాలను ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడంతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఉప్పల్ భగాయత్ లో ఐదు ఎకరాల భూమిని తక్షణమే కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఇదే విషయమై ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కార్పొరేటర్లు చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి గారు ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారు ,మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసి కళాశాలకు సంబంధిత భూమి కేటాయింపు పై చర్చించారు.భూమి కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన తుది ఆదేశాలను అధికారులు జారీ చేయనున్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### - జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్



రామడుగు ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక) : రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో మ్యాన్ కైండ్ ఫార్మా కంపెనీ సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమనీ విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యసాధనకు అహర్నిశలు కృషిచేయాలని సూచించారు. విద్యార్థులు గురువులను గౌరవించే పద్ధతి విధిగా అలవర్చుకోవాలన్నారు. అనంతరం పది మంది విద్యార్థులకు డ్రాయింగ్ కిట్స్ అందజేశారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో మ్యాన్ కైండ్ ఫార్మా కంపనీ ప్రతినిధులు హరీష్, కళ్యాణ్, స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త కల్లెపెల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవములో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03హుజూర్ నగర్ 6వార్డ్ సుందరయ్య నగర్ కు చెందిన చింతకాయల అశోక్ కృష్ణ వేణి లా కుమార్తె శ్రీ కావ్య ,కుమారుడు గౌతమ్ కృష్ణ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము హుజూర్నగర్ కౌండిన్య గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్ జరిగింది. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతీ, 25వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సులువ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పిల్లి శివశంకర్,దగ్గుపాటి రమేష్, కలం సంపత్,గొట్టే ముక్కల నాగ రాజు, వల్లపు దాస్ కృష్ణ, పట్టేటి శ్రీధర్,ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు సులువ శ్రీను,చింతకాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన ఐరా రియాల్టీ పోషం.వీరారెడ్డి అడిగిందే తడువుగా 50 కుర్చీలు బహుమతిగా ఇచ్చిన ఐరా రియాలిటి





తెలంగాణపత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి మేళ్ళచెరువు ఫిబ్రవరి 03: సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించాలని దామెర్ల అంజి ఐరా రియాల్టీ పోషం.వీరారెడ్డిని కోరగా వెంటనే ఆయన ప్రభుత్వ వైద్యశాలను సందర్శించడం జరిగింది. పోషం వీరారెడ్డి వైద్యశాలలో తన చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకోవడం జరిగింది. వైద్యశాల డాక్టర్ ప్రతినెలా మేము ఆశా వర్కర్లతో మీటింగ్ ఏర్పాటు చేయడం కోసం కొన్ని కుర్చీలు కావాలని అడగగా అడిగిందే తడువుగా 50 కుర్చీలను తెప్పించి ఇవ్వటం జరిగింది. ప్రభుత్వ వైద్యశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని శుభ్రం చేసి పార్కుగా తయారు చేయాలని సూచించారు.భవిష్యత్తులో వైద్యశాలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మా వంతుగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుల.సురేష్, గొంగరెడ్డి. శ్రీనివాసరెడ్డి, ముడెం.శ్రీనివాసరెడ్డి వైద్యాధికారి సీతామహాలక్ష్మి, సిహెచ్ఓ వినోద్ కుమార్, సూపర్వైజర్ రాజ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ రాములు, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసరెడ్డి, ఫార్మసిస్ట్ రాజేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి జిల్లాను

# సందర్శించిన వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 03:నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజీక్ స్టడీస్" టూర్ లో భాగంగా జాతీయ రక్షణ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ శ్రీ మేజర్ జనరల్ సామర్ధ్ నాగర్ గారి ఆధ్వర్యంలో వివిధ దేశాలకు చెందిన 16 మంది ప్రతినిధులు సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లాను సందర్శించడం జరిగింది.ఈ పర్యటనలో భాగంగా మొదటగా శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని పిమ్మట భూదాన్ పోచంపల్లి లోని టూరిజం మ్యూజియంను సందర్శించి చేనేత కళాకారుల నైపుణ్యాలను చేనేత విశిష్టతను స్వయంగా వీక్షించారు, అదేవిధంగా సాయని భరత్ గారి చేనేత యూనిట్ ను సందర్శించి ఇక్కత్ చీరల తయారీలో ం నూలు దారం నుండి చీర తయారయ్యే వరకు గల వివిధ దశలను శ్రద్ధాసక్తులతో చూసి,నైపుణ్యతను గమనించి కొనియాడారు, అటుపిమ్మట పోచంపల్లి చేనేత సహకార సంఘం ను సందర్శించి చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం జరిగింది అనంతరం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో గల ఎం ఎస్ ఎం ఈ ఇండస్ట్రియల్ పార్కును సందర్శించడం జరిగింది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పార్క్ యొక్క వివరాలను విశిష్టతను తెలుసుకున్నారు అదేవిధంగా జిల్లా యొక్క వివిధ శాఖల వివరాలను సహాయ సంచాలకులు(ఇండస్ట్రియల్) వివరించడం జరిగింది.ఇట్టి పర్యటనలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,ఆర్డీవోలు లు,జెడ్పి సీఈవో,ఆర్ డిడి చేనేత మరియు జౌళి శాఖ గార్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ధర్మానికి నిలువెత్తు రూపం

# శ్రీరామచంద్రమూర్తి ఏనుగు సుదర్శన్ రెడ్డి.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక ):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ లోని సీతారామాంజనేయ ఆలయంలో స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు....ఈ కార్యక్రమంలో బిజెపి బోడుప్పల్ వెస్ట్ అధ్యక్షులు ఏర్పుల మహేష్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యకులు కొమ్మిడీ మహిపాల్ రెడ్డి,నాయకులు పద్మ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ యువజన సంఘం కమిటి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 3: మండలంలోని ముందుగా వీడు అంబేద్కర్ యువజన సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగ ఇసంపల్లి వంశీతరుణ్,ఉపాధ్యాయులు గద్దల ఐల్లయ్య,కార్యదర్శి ఇసంపల్లి శేషుబాబు,సహాయకార్యదర్శి కొమ్ము అరవింద్,కోశాధికారి ధర్మరపు శ్రీకాంత్,గేమ్స్రెటర్ ఎర్పుల వరుణ్,కల్చరల్ యాక్టివిటీస్ బండ విష్ణు లను సభ్యుల సమక్షంలో ఎంపిక చేసుకున్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు విభజన సభ్యులందరికీ నూతన కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03:బోధన్ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి ఒక రోజు జైలుశిక్ష విధించినట్లు సీఐ వెంకట్‌నారాయణ తెలిపారు. కోటగిరికి చెందిన దత్తాత్రి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడగా, సోమవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచామన్నారు. నిందితుడికి జడ్జి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు వెల్లడించారు.

## శ్రీ వెంకటరమణ జ్యువలర్స్ ను ప్రారంభించిన సినీ తార మెహ్రీన్ పీర్జాదా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జనవరి 3 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ టు వరంగల్ జాతీయ రహదారి మెయిన్ రోడ్డు లో సిఎంఆర్ షాపింగ్ మాల్ కు ఎదురుగా శ్రీ వెంకటరమణ జ్యువెలర్స్ ను ప్రముఖ సినీ తార మెహరీన్ పిర్జాద ప్రారంభించారు, దశాబ్దాల కాలంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి జంట నగరాలలో జువెలరీ వ్యాపారం లో నాణ్యత తగ్గింపు ధరలతో బంగారు ఆభరణాలు అందిస్తున్న అగ్రగామి సంస్థగా పేరుగాంచిన శ్రీ వెంకటరమణ జ్యువలర్స్ ను ఉప్పల్లో ప్రముఖ సినీతార మెహరీన్ పీర్జాదా చేతుల మీదుగా ప్రారంభించబడినది, ఈ సందర్భంగా యజమాని మనీష్ ఆర్య,, సతీష్ లు మాట్లాడుతూ జంట నగరాలలో ఇప్పటికి 14 బ్రాంచ్ లు ఉండగా అంగరంగ వైభవంగా ఒక స్కీమ్ తో ఈ షాపును ప్రారంభించడం జరిగింది, గోల్డ్ సేవింగ్ స్కీమ్ తో పాటు మా దగ్గరే గోల్డ్ కొనుక్కొని మీరు డివిజన్ ఇచ్చిన మేము డివిజన్లో తయారుచేసి వస్తువుని మీకు ఇవ్వగలం అని అన్నారు, మా షాపులో సిల్వర్ ఆర్టికల్స్ కూడా అమ్ముతామని అన్నారు, నెలసరి వాయిదా పద్ధతిలో ధనలక్ష్మి స్వర్ణలక్ష్మి సిస్టమ్స్ ద్వారా కస్టమర్ కి సేవలు చేస్తామని అన్నారు,

## లక్షల డప్పుకులు వేల గొంతుకలు చలో హైదరాబాద్ పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి ఏడో తారీఖున హైదరాబాద్ మహానగరంలో లక్ష డప్పులు వేల గుంతకల కార్యక్రమ గోడ పోస్టర్ లను హుజూర్నగర్ పట్టణంలోని హరిజనవాడలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది జఇట్టి కార్యక్రమంలో పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ కష్టాల శ్రవణ్ కుమార్ పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ మరియు మంద వెంకటేశ్వర్లు పట్టణ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు పల్లె క్రాంతి మేళ్లచెరువు లక్ష్మయ్య సోంపంగు రవీందర్ చిరంజీవి వెంకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03:మోపాల్ మండలంలోని న్యాల్‌కల్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. గౌడ కులస్థుల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకురూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరయ్యారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, నరేష్, గంగాధర్, ప్రసాద్, తదితరులున్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అరాచకాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ఫిబ్రవరి 3( తెలంగాణ పత్రిక):ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న అక్రమాలు.. ప్రాథమిక కేంద్రానికి వచ్చే రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సిబ్బంది.. ఫార్మసిస్ట్, వైద్యం సరిగా అందజేయకపోవడం సక్రమంగా మందుల పంపిణీ చేయకపోవడం పై నేడు ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం 11 గంటలకు విచారణకు రానున్న వైద్య శాఖ ఉన్నతాధికారులు.. విచారణకు రానున్న అధికారులు డాక్టర్. సత్యవతి , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సరస్వతి , డి ఐ ఓ ఎం శ్రీనివాస్ శ్రీనివాస్ , ఫార్మసిస్ట్ , డిస్ట్రిక్ట్ వాక్సిన్ స్టోర్స్ లకు కాంగ్రెస్ మహిళా నాయకురాలు అమరేశ్వరి ఫిర్యాదు చేశారు, హాస్పిటల్ లో పనిచేసే స్టాఫ్ దగ్గర సరియైన నడవడి లేదని పరీక్షించుకోవడానికి ప్రజలు వస్తే సరియైన రెస్పాన్స్ ఇవ్వడం లేదని బిహేవ్ చేస్తూ పేదలకు మందులు ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నాడని ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నట్టుగా మాట్లాడుతున్నారని ఇట్టి విషయంపై ఫార్మసిస్ట్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు రామంతపూర్ పిహెచ్సి నందు లక్ష్మీ ప్రియ డాక్టర్ గజిటెడ్



సిగ్నేచర్ కోసం వస్తే డబ్బులు వస్తువులు ఇప్పించుకున్నదని తెలిసింది చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో ఆకారపు అరుణ్ పటేల్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, రామకృష్ణ, విజయ్ కుమార్ మురళి భాను భాస్కర్ సురేష్ పాషా ధర్మేందర్ బాబు రాజు,అమరేశ్వరి ఎస్ బాలమణి, విజయ, టి సుశీల పి భూలక్ష్మి ఎస్ కే సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు

## 8, 9 తేదీల్లో సిద్దిపేటలో జాతీయవార్షిక సదస్సు..



సిద్దిపేట, ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక): ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుకొని రచయితలను సమీకరించి జ్ఞాన చైతన్యాల విస్తరణకు అవసరమైన అధ్యయనాలు చేస్తుందని, అందులో భాగంగా సిద్దిపేటలోని విపంచి అడిటోరియంలో ఈనెల 8, 9వ తేదీలలో జాతీయ వార్షిక సదస్సు నిర్వహిస్తున్నామని ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రతినిధులు అనిశెట్టి రజిత, కాత్యాయని విద్మహే, రామలక్ష్మి, శాంతి ప్రబోధ, షహనాజ్ బేగం లు తెలిపారు. సిద్దిపేట ప్రెస్క్లబ్లో సోమవారం కార్యక్రమం కరపత్రికను వేదిక ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేటలోని విపంచికళా నిలయంలో నిర్వహించే జాతీయ వార్షిక సదస్సు తెలుగు సాహిత్యం అంబేద్కర్ ప్రభావం అనే అంశం మీద జరుగుతుందన్నారు. ఈ సదస్సులో నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ, ఆచార్య మధు జ్యోతి, జిలకర శ్రీనివాస్ లతోపాటు రెండు రాష్ట్రాల ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక నాయకులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కవి సమ్మేళనం, గేయాలు, ఉపన్యాసాలు ఉంటాయని, సాహితీవేత్తలు, అంబేద్కర్ వాదులు, సామాజికవేత్తలు, విలేకరులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో సంఘం పలువురు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల శివాజీ నగర్ లో లక్ష డప్పులు వేల గొంతులు గోడ పత్రిక విడుదల



నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 3:నేరేడుచర్ల మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రికలను రిలీజ్ చేయడం జరిగింది. టౌన్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ,ఎం ఎస్ ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి యడవెల్లి చంద్రయ్య మాదిగ. మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను,ఇంజమూరి రాజేష్ మాదిగ,టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య మాదిగ,ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న మాదిగ,ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ,ఇంజమూరి శంకర్ మాదిగ,పాపట్ల నవీన్ మాదిగ, ఇంజమూరి సైదులు మాదిగ,నందిపాటి నరసింహ మాదిగ,ఇంజమూరి గణేష్ మాదిగ,సిద్ధపంగా రామక్రిష్ణ, ఇంజమూరి సాయి,మహిళా నాయకులు పాల్గొన్నారు,తధాంతరం కార్యవర్గ ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శిగా ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ,కార్యదర్శిగా నందిపాటి మట్టయ్య మాదిగ,కార్యదర్శిగా ఇంజమూరి యల్లయ్య మాదిగ,ఉపాధ్యక్షులుగా అమరవపు వెంకన్న మాదిగ,అధికార ప్రతినిధిగా పాపట్ల నవీన్,కార్యవర్గ సభ్యులుగా ఇంజమూరి సురేష్ మాదిగ,ఎన్నుకోవడం జరిగినది.

## ఎఆర్ పోలీస్ మొబిలైజేషన్ ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్పి



ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం:పోలీస్ శాఖలో సివిల్ సిబ్బందితోపాటు ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్లో రిజర్వ్ సిబ్బంది డి మొబిలైజేషన్ కార్యక్రమం ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్పీ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు పండగల వేళ బందోబస్తులో రిజర్వ్ సిబ్బంది పాత్ర మరువలేనిదని వారి సేవలు కీలకమని ఈ సందర్భంగా ఎస్పీ కొనియాడారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు తీవ్ర అన్యాయం

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 03:సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ వాణిజ్య సెల్ ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ, నిర్మలా సీతారామన్ దిష్టి బొమ్మ దగ్ధం నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన చకిలం రాజేశ్వర రావు మాట్లాడుతూ, రాష్ట్రం నుండి ప్రజలు పన్నులు రూపేణా కేంద్రానికి కోట్ల రూపాయలు చెల్లిస్తుంటే, రాష్ట్రానికి వాటాగా రావాలిసిన నిధులను కూడా కేటాయించక పోవడాన్ని తప్పు పట్టారు. పట్టణ అధక్షులు అంజాద్ అలీ మాట్లాడుచూ తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రీజనల్ రింగ్ రోడ్డుకు, రింగ్ రైల్ కు, మూసీ పునరుజ్జీవానికి, మెట్రో రైలు విస్తరణకు, కొత్త రైల్వే లైన్ లకు, జాతీయ రహదారులు తదితర వాటికి బడ్జెట్ లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా కనీసం పట్టించుకోకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ జిల్లా ఛైర్మెన్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుచూ ఇది పూర్తిగా బిజెపి తన రాజకీయ ప్రయోగాలకోసం రూపొందించిన బడ్జెట్ లాగా ఉందని దుయ్యబట్టారు.బిజెపి తమ మిత్రరాష్ట్రాలకు ఎక్కువ నిదులు కేటాయించి, సమీపం లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులతో కలిపి 6 గురు బిజెపి ఎం.పి.లు ఉన్నారని వాళ్ళు కనీసం నోరు మెదపకపోవడం శోచనీయం అన్నారు. రాష్ట్రం నుండి కేంద్ర



ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని చకిలం డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయించే దాకా కాంగ్రెస్ పార్టీ అవిశ్రాంత పోరాటం చేస్తుందని, కేంద్రం ఈ విధంగా రాష్ట్రాల పట్ల వివక్ష చూపించడం మంచిది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం, బైరు శైలేందర్, దారావత్ వీరన్న నాయక్, కుమ్మరికుంట్ల వేణు,వేములకొండ పద్మ, బేగ్ జావేద్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, రుద్రంగి రవి, శబరీనాథ్, బచ్చలికూర శ్రీనివాస్, అన్నమయ్య రాము, ఇస్రార్ అహ్మద్, చెరుకు రాము, వెన్న మధుకర్ రెడ్డి, పందిరి మల్లయ్య, జమాండ్ల సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి శంకర్ రెడ్డి,కోల నాగరాజు, గునగంటి సైదులు,రాపర్తి శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ నాయకులు దివ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా ఘనంగా సన్మానం



నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 03( తెలంగాణ దినపత్రిక )మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షునిగా వాల్దాస్ మల్లేష్ గౌడ్ నియామకం అయిన తర్వాత మొదటగా మెదక్ పట్టణంలో బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి నూతన అధ్యక్షునికి సన్మానం నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తన కృషిని గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ కిషన్ రెడ్డి , మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మాజీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మరియు జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తనకు ఈ పదవిని అప్పగించారని వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ%ొ% రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందరిని కలుపుకొని పోతూ కలిసికట్టుగా పనిచేసి బిజెపి పార్టీ విజయానికి ముందుండి నడిపిస్తానని చెప్పడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి చేయూత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన దండ్ల నర్సింలు డిసెంబర్ 27న అనారోగ్యంతో మృతి చెందగా ఆ నిరుపేద కుటుంబానికి సోమవారం రోజున మన ఊరు మన నర్మాల వాట్సాప్ గ్రూప్ వారు 9000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా నిలిచారు.

# ఉప్పల్ కబరస్థాన్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం : కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక ):చిలుకానగర్ డివిజన్ ఉప్పల్ చౌరస్తాలోని ఉప్పల్ ముస్లిం మైనారిటీ కబ్రిస్తాన్ లో వసతుల కొరకై ఉప్పల్ మైనార్టీ కబ్రిస్తాన్ కమిటీ సభ్యులు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈరోజు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఉప్పల్ మైనారిటీ కబ్రిస్తాన్ని కమిటీ సభ్యులతో కలిసి సందర్శించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అధికారులతో మాట్లాడుతూ ఖబరస్థాన్లో రెండు అప్రోచ్ సిసి రోడ్లు లకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా అదేవిధంగా కబ్రిస్తాన్ చుట్టూ సుమారు 25 ఎలక్ట్రికల్ పోల్స్ వాటికి లైట్స్ కు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా, కబ్రిస్తాన్లో ఒక పక్కన షెడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా కబ్రిస్తాన్ మధ్యలో మినీ హైమాస్క్ లైట్స్ కు నూతన ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి DE వెన్నెల గౌడ్ , ఏఈ వినీత్ రావు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, చిల్కానగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు అబ్బో భాయ్, ఉప్పల్ కబ్రిస్తాన్ కమిటీ సభ్యులు ఇర్షాద్ ఖాన్, షైక్ మక్బూల్, సయ్యద్ మొహిసిన్, MD జావిద్, MDఅయాజ్ ఖాన్, MD ఇబ్రహీం, MD నజం, అజీమ్, మహమ్మద్ అల్తాఫ్, షేక్ నూర్, అమీర్ బిన్ అక్రమ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి క్షేత్రంలో సోమవారం భక్త జన సంద్రం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 3:- తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి తరలి వచ్చిన భక్తులు.. నేడు అమ్మవారి జన్మదినం వసంత పంచమి కావడంతో భారీగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు వేకువ జాము నుండే అభిషేకం అనంతరం సరస్వతి అమ్మవారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వైదిక బృందంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నాలుగు గంటలనుండే అక్షరాభ్యాస మండపాలలో తమ చిన్నారులకు అక్షర శ్రీకార పూజలు తల్లిదండ్రులు నిర్వహిస్తూ కనిపించారు. మిగతా ఆర్జిత సేవలన్ని రద్దు చేశారు.



# కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్షకు కాంగ్రెస్ పార్టీ నిరసన

నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 03( తెలంగాణ దినపత్రిక )కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని టిపిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ గౌడ్ పిలుపు మేరకు నర్సాపూర్ పట్టణంలో భారీ ధర్నా నిర్వహించారు. పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నర్సాపూర్ చౌరస్తాలో జరిగిన ఈ నిరసనలో భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ "తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోంది. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. బీజేపీ ఎంపీలు ఇప్పటికైనా తెలంగాణకు గళమెత్తాలి!" అని వ్యాఖ్యానించారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి , ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూ కబ్జాదారులతో బతుక లేకపోతున్నాం మాకు మీరే న్యాయం చేయండి కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

## - కలెక్టరేట్ లో నేరుగా కలిసి ఫిర్యాదు చేసిన పద్మశాలి కులస్తులు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 3 ) మేడం మేము వారి ఆగడాలతో బతకలేకపోతున్నాం, ఇక ఇబ్బందులు పడలేం, భూ కబ్జాదారులతో మేము తట్టుకోలేకపోతున్నాం మాకు మీరే న్యాయం చేయాలి అంటూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం లోని బి.సి కాలనీ చెందిన పద్మశాలి కులస్తులు సోమవారం హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్యకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో నేరుగా ఆమెను కలిసిన బీసీ కాలనీకి చెందిన పద్మశాలి కులస్తులు కాలనీలో జరుగుతున్న అక్రమ భూకబ్జాలు, పద్మశాలి కులస్తులపై వేధింపులు, వారి ఆగడాలపై లిఖితపూర్వ ఫిర్యాదు తో పాటు కలెక్టర్ కు తమ గోడును వినిపించారు. 1987లో 122 మంది పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం రెండు గుంటల చొప్పున 14 ఎకరాలను కేటాయించి పట్టాలు పంపిణీ చేస్తే కొద్ది సంవత్సరాలుగా కమలాపూర్ లోని ఎస్సి కులానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి భూమి మాది అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఇబ్బందులు తట్టుకోలేక మానసిక వేదనకు గురవుతున్నామని, మాకు చావే శరణ్యం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా జాగల్లో ఇల్లు కట్టుకోవాలన్న వారు తరచూ అడ్డుపడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి ఆగడాలు తట్టుకోలేక మీకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. వెంటనే వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడంతో పాటు, కబ్జా కు గురైన స్థలాలను సేకరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ పద్మశాలీల భూ కబ్జాల సమస్యకు అఖిలభారత హనుమకొండ పద్మశాలి జిల్లా కమిటీ అండగా నిలిచింది. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కబ్జా దారులపై చర్యలు తీసుకోకుంటే కమలాపూర్ లో పోరాటం చేస్తామని, నిరుపేద పద్మశాలి కులస్తులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని,చర్యలకు వెనుకాడిన యెడల పద్మశాలి కులస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుదుతామని తేల్చి చెప్పారు.



ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, వెంగళ వేణుగోపాల్, గజ్వేల్ రవీందర్, వావిలాల మురళి, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్?



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్?లో గల ఈవీఎం గోదాంను సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా గోడౌన్?ను తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్?ల గురించి ఆరా తీశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగరావు తదితరులు ఉన్నారు

# రామస్వామి గట్టు వద్ద కబ్జా లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇస్తామని

## మాట తప్పిన ఉత్తమ్
## ఇల్లు ఖాళీ చేయకపోతే కూలుస్తామంటున్న తహశీల్దార్ కార్యాలయ అధికారులు
## భారీగా మహిళలు ఇంద్ర చౌక్ లో ధర్నా
## ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ధర్నాలు చేయడం కుదరదు అన్న పోలీసులు



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03**హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రామస్వామి గట్టు వద్ద నివాసం ఉంటున్న నిర్వాసితులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ముందస్తు సమాచారం ఇవ్వకుండా హుటా హుటిన ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు నివాసముంటున్న మమ్ములను ఇబ్బంది పెడుతున్నారని సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ (అడ్డ రోడ్డు) వద్ద మహిళలు ధర్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తమపై హుజూర్ నగర్ తహశీల్దార్ కేసులు కూడా నమోదు చేసారని అట్టి కేసులు నేటి వరకు విచారణలోనే ఉన్నాయని ప్రభుత్వ భూములలో గత 10 సంవత్సరాల నుండి కబ్జాలో ఉన్న తమకు పొజిషన్లో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలు జారీ చేస్తామని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చి నేడు హామీని మరిచి మా సొంతింటి కలను చెదరగొడుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు మాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూపకుండానే హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వచ్చి బుధవారం తామంటున్నా ఇళ్ళు ఖాళీ చేయాలని లేదంటే కూల్చి వేయడం జరుగుతుందని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండి పడుతున్నారు. తమకు నివాసానికి అనువైన ప్రదేశాన్ని కానీ లేదా సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తే తానే ఖాళీ చేసి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి ధర్నాలు చేయడం చట్టరీత్యా నేరమని అధికారుల వద్ద సమస్య పరిష్కరించు కోవాలని మహిళలకు సర్ది చెప్పి పంపడం జరిగింది

# లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్లు ఆవిష్కరించిన

## ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03** హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమం మందకృష్ణ మాదిరిగా ఆధ్వర్యంలో జరగబోయే మహాప్రదర్శన పోస్టర్ల హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేరేగా మట్టపల్లి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శనకు ఫిబ్రవరి 7వ తారీకు ప్రతి ఒక్కరు డప్పు తగిలించుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, ఎం జె ఎఫ్



నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి చడపంగు విజయ్ మండల కార్యదర్శి పురుషోత్తం మండలంలో ఉన్న గ్రామ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్

**పాలకుర్తి , ఫిబ్రవరి 3(తెలంగాణ పత్రిక):**సోమవారంపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని వారి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో పాలకుర్తి ప్రెస్ క్లబ్(రి.నెం259/2024) అధ్యక్షులు గూడూరు లెనిన్ పాల్గొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలకుర్తిలో ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత ను ఎమ్మెల్యే కు వివరించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారది గా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీస్తున్న పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు ఖాళీ స్థలం, భవన నిర్మాణానికి అవసరమైన మేరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి పాలకుర్తి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో పాలకుర్తి ప్రెస్ క్లబ్ కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు, వాసు,కోతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాష్ట్ర స్థాయి మెగా డాన్స్ బేబీ డాన్స్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03 మఠంపల్లి మండల కేంద్రంలోని కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం సందర్భంగా కానుక మాత పెద్దలు మరియు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మెగా డాన్స్ బెబి డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నారు గ్రూప్ డాన్స్ మొదటి బహుమతి 10016 దాత వల్ల దాస్ మహేష్ గౌడ్ యాసారపు సుధాకర్ చిలక రాంబాబు రెండవ బహుమతి 7016 దాత ఆ దూరి జిరోమ్ రెడ్డి వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆదూరి కిషోర్ రెడ్డి మూడవ బహుమతి 5016లు దాత వల్లపు దాస్ శ్రీను గౌడ్ వారి జ్ఞాపకార్థం వారి కుమారులు రవితేజ గౌడ్ గణేష్ గౌడ్ డ్యూయెట్ మొదటి బహుమతి 4 016లో దాత క్రీస్తు శేషులు మునగపాటి సైదులు గారి జ్ఞాపకం వారి కుమారుడు గోపి రెండవ బహుమతి 3016 దాత తవిడబోయిన వెంకటలక్ష్మి నాగేశ్వరరావు ముదిరాజ్ సంఘం చైర్మన్ మూడవ బహుమతి 2016 దాత మల్లికంటి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు సతీష్ సింగిల్ డాన్స్ మొదటి బహుమతి 3016 దాత గుండే పొంగు శంబయ చౌటపల్లి రెండవ బహుమతి 2016లో దాత




కాంపాటి సందీప్ రాజ్ న్యూస్ మఠంపల్లి మూడవ బహుమతి 1016 దాత ఆరాల మట్టయ్య వారి జ్ఞాపకార్థం మనుమరాలు మాన్విక లక్ష్మ ఇట్టి పోటీలను సాయంత్రం ఏడు గంటలకు రాజీవ్ నగర్ కాలనీ ఎస్సీ మాదిగ వాడలోని అంబేద్కర్ ప్రధాన కూడలి నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్ మంగలపల్లి రవి బాల తెలిపారు. గ్రూప్ డాన్స్ ఎంట్రీ ఫీజు 500 రూపాయలు, డ్యూయెట్ ఎంట్రీ ఫీజు 300 రూపాయలు, సింగిల్స్ ఎంట్రీ ఫీజు 200 రూపాయలు

# అంగరంగ వైభవంగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

**పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3.**పోతంగల్ మండల కేంద్రంలోని వసంత పంచమిని పురస్కరించుకొని సాయిబాబా ఆలయ 22వ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లన్నగిరి ఘుర సంఘం శ్రీశ్రీశ్రీ సద్గురు బస్వాలింగ అవధూత మహారాజ్ హాజరై ఆయన చేతుల మీదుగా బాబా హారతి,ధ్వజా రోహరణ, విశేష అభిషేకం,న్యాన పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, వసంత పంచమి సందర్భంగా సాయి భజన మండలి వారిచే భజన పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ





కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమేష్ సెట్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా ఏ ఐ బి ఎస్ ఎస్ అధ్యక్షులు చంద్రు నాయక్ కుమారుడి వివాహ శుభకార్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03** నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా.ఆర్.భూపతి రెడ్డి , మాజీ మంత్రివర్యులు మాండవ వెంకటేశ్వరరావు ,మాజీ మంత్రివర్యులు ఏ ఐ డి ఎస్ ఎస్ నేషనల్ ప్రెసిడెంట్ అమర్ సింగ్ తీలవత్ తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ బాదవత్ తారచంద్ నాయక్ వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందన్, ఏ ఐ బి ఎస్ ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రాములు నాయక్ , నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ,మాజీ ఐడిసియంయస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి , డిసిసి డెలిగేట్ శ్రీ శేఖర్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగారెడ్డి , జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి నాయక్ , భాస్కర్ రెడ్డి ,



కాంగ్రెస్ పార్టీ ధర్పల్లి మండల అధ్యక్షులు బాలరాజు , ధర్పల్లి సొసైటీ చైర్మన్ చిన్నరెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 3 ( తెలంగాణ పత్రిక)**కొత్తగూడెం నియోజకవర్గం, జూలూరుపాడు యల్లంకి గార్డెన్స్ నందు జక్కుల నర్సింహారావు –శివకుమారి దంపతుల కుమార్తె నవ్యశ్రీ వెడ్స్ సుమన్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు నాగాసీతారాములు, గానుగపాడు సొసైటీ డైరెక్టర్ నాగా జయరాం,కే వి,కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్,సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన. లక్ష్మణ్, బానోత్. రామనాథం, ఉపేందర్, గాజుల. సీతారాములు, జాలె. రామారావు, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు



# బెల్లంపల్లి లో చిన్నారులకు అక్షరాభ్యాసం, కార్యక్రమం

బెల్లంపల్లి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) బెల్లంపల్లి నాగశుద్ధ పంచమినిపురస్కరించుకొని సోమవారం నిర్వహించనున్న వసంత పంచమి వేడుకలకు బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పాఠశాల ప్రధానాచార్యులు ఇంగు భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఉదయం 9 పాఠశాల ప్రాంగణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మంచి రోజు ఉందని తెలిసి ఉదయం బెల్లంపల్లి సీనియర్ రిపోర్టర్ అశోక్, కుమారునికి అక్షరాభ్యాసం చేయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# విపత్తుల సమయంలో అండగా నిలవాలి




**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03**విపత్తులు సంభవించిన సమయాల్లో ఆపదమిత్రులు తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అండగా నిలవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. కలెక్టరేట్?లోని విపత్తుల విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కమ్యూనిటీ వలంటీర్లకు 'ఆపదమిత్ర' పేరుతో శిక్షణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి పరంగా లేదా మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఆపద మిత్రులు తక్షణమే స్పందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, కలెక్టరేట్ విపత్తుల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన ఘటనలో కేసును చేదించిన పోలీసులు

## బాలుడుని కనిపెట్టి అదుపులోకి తీసుకున్న చొప్పదండి సి ఐ ప్రకాష్ గౌడ్ ఎస్ ఐ నరేందర్ రెడ్డి

## బాలుడుని నానమ్మ, తాతయ్య లకు అప్పగించిన కరీంనగర్ రూరల్ డివిజన్ ఏ సి పి ఏ ఎస్ పి శుభం ప్రకాష్ గౌడ్

**గంగాధర, (తెలంగాణ పత్రిక), ఫిబ్రవరి 03**గత నెల 27 వ తేదీ కొండన్నపల్లి గ్రామ శివారులో హత్యకు గురైన మహిళా మృతదేహం లభించగా, తల్లితో పాటే వున్న బాబు అదృశ్యమైన ఘటనలో బాలుడిని కనిపెట్టి అదుపులోకి తీసుకున్న చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ , గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి. బాలుడిని నానమ్మ మరియు తాతలకు అప్పగించిన కరీంనగర్ రూరల్ డివిజన్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఐపీఎస్. వివరాల్లోకి వెళితే కరీంనగర్ కమీషనరేట్ గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండన్నపల్లి గ్రామ శివారులో గత నెల 27 వ తేదీన గుర్తుతెలియని హత్యగావించబడిన మహిళా మృతదేహం కలదని సమాచారం మేరకు, ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగేల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. విచారణలో భాగంగా మృతదేహం గురుంచి మీడియా ద్వారా ప్రకటన తెలపగా మృతురాలు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఖాసీంపేట కు చెందిన మమత (25) అని గుర్తించిన పోలీసులు, భర్త భరత్ మరియు అతని బంధువులు మృతదేహాన్ని గత నెల 29వ తేదీ స్వాధీనం చేసుకుని అంత్యక్రియలు నిర్వహించుకున్నారు. ఇదిలా ఉండగా మృతురాలు మరియు ఆమె భర్త అయిన భరత్ ఆరు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని, వారికి నాలుగు సంవత్సరాల బాలుడు సంతానం కలడని తెలిసింది. అయితే భార్యభర్తల ఇరువురికి మనస్పర్థాల కారణంగా ఇరువురు గత 4 నెలల నుండి వేరు వేరుగా జీవిస్తున్నారని, అయితే మృతురాలు తన కొడుకు (4) తో కలిసి మంచిర్యాల లోని ఆమె బంధువుల ఇంటిలో నివసిస్తున్నదని తేలింది. గత నెల 25 న మంచిర్యాలలోని బంధువుల ఇంటి నుండి బయటకెళ్ళాస్థానని బాలుడితో సహా బయటకు వెళ్లిన మమత హత్య గావించబడి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో శవమై తేలింది. ఈ ఘటనలో మృతురాలైన (మమత) తల్లి వెంట వున్న బాలుడు అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న గంగధార పోలీసులు చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ మరియు గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరికొంత సిబ్బంది తో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఐదు రోజులపాటు శ్రమించి తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై లో ఒక హోటల్ నందు నిందితులు తలదాచుకున్నారని , వారితో పాటే బాలుడు కూడా ఉన్నాడని గుర్తించి



ఆదివారంనాడు పథకం ప్రకారం వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా, అది గ్రహించి అప్రమత్తమైన నిందితులు బాలుడు అక్కడే హోటల్ రూమ్ లో వదిలేసి పారిపోయారు. బాలుడుని జాగ్రత్తగా అదుపులోకి తీసుకుని కరీంనగర్ తీసుకువచ్చామని చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ తెలిపారు. ఆ బాలుడిని సోమవారం నాడు కరీంనగర్ రూరల్ ఏసీపీ ఏఎస్పీ శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో బాలుడి నానమ్మ మరియు తాతయ్య లయిన మేడ రాంచందర్ (49) మేడ లక్ష్మి.(44) లకు రూరల్ ఏసీపీ కార్యాలయంలో అందించారు. ఈ కేసు కు సంబందించిన విచారణ ఇంకా కొనసాగుతున్నదని ఈ హత్యకు కారణమైన నిందితులని అతి త్వరలో పట్టుకుంటామని, ఘటనకు సంబందించిన పూర్తి వివరాలు మీడియా ద్వారా ప్రజలకు తెలుపుతామని సిఐ ఆర్ ప్రకాష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పోశెట్టి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా చందూర్ మండల కేంద్రానికి చెందిన ఎల్లమ్మల పోశెట్టి నియమితులయ్యారు. సోమవారం పార్టీ రాష్ట్ర సంస్థాగత ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపినట్లు పోశెట్టి పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.

# వ్యభిచార గృహంపై టాస్క్ ఫోర్స్ దాడి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03** నిజామాబాద్ ఇన్చార్జి సిపి సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు సిసిఎస్ సిబ్బంది నిజామా బాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మారుతి నగర్ లోని వ్యభిచార గృహం పై రైడ్ చేసి ఒక నిర్వాహకురాలిని, 3 బాధిత మహిళలను మరియు 1విటుడు, నగదు 3660 రూపాయలు మరియు 2 నిరోద్ ప్యాకెట్లు ,4 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నిజామాబాద్ రూరల్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించనైనది

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు

## డంపింగ్ యార్డ్ తొలగించి మా ప్రాణాలు కాపాడండి గ్రామస్తుల నిరసన



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 3:** మిర్యాలగూడ మండలంలోని నాలుగో వార్డు రాంనగర్ (బంధం) లో గల డంపింగ్ యార్డ్ తొలగించాలని చుట్టుపక్కల గ్రామస్తులందరూ నిరసన కార్యక్రమం చేపట్టారు. గత 15 సంవత్సరాల నుండి డంపింగ్ యార్డ్ తొలగించాలని పోరాడుతున్న ఇప్పటివరకు పట్టించుకోని అధికారులు పాలకులు, డంపింగ్ యార్డ్ ఇక్కడ ఏర్పాటు చేసేటప్పుడు చెత్తను రీసైక్లింగ్ చేసి ఎరువుగా తయారు చేస్తాము అని ప్రజలను నమ్మబలికి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన నాటి నుండి ఇప్పటివరకు రీసైక్లింగ్ పద్ధతి అనేది చేపట్టలేదు రీసైక్లింగ్ పద్ధతి చేపట్టకపోగా చెత్తను వ్యర్థ పదార్థాలను తగలబెట్టడం వలన చుట్టుప్రక్కల్లో ఉన్న రాంనగర్ (బంధం ), పద్మావతి నగర్, ఈదులగూడెం, ఏనా కాలనీ, గూడూరు, బాధలాపురం, అవంతిపురం ఇలా ఎన్నో గ్రామాలకు దుర్వాసనతో పొగ రావడం వలన చిన్నపిల్లలకు,వృద్ధులకు, ఇంకా ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారు ఈ పొగపీల చడం వలన చిన్న పిల్లలకు, వృద్ధులకు ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధులు, శ్వాసకోసకు సంబంధించిన వ్యాధులు, ఊపిరాడకపోవడం, చర్మంపై దురదలు రావడం, క్యాన్సర్ రావడం, కిడ్నీ సంబంధించిన వ్యాధులు, గుండెకు సంబంధించిన వ్యాధులతో ఇలా పలు రకాల జబ్బులతో ప్రజలు బాధపడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఎన్నిసార్లు మా యొక్క సమస్యను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇక్కడ డంపింగ్ యార్డ్ నిర్మించడం వల్ల అండర్ గ్రౌండ్ వాటర్ మొత్తం పొల్యూట్ అయింది, ఎండాకాలం వస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులంతా ఆరు బయట మంచాలు వేసుకుని పడుకునే వారు కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో సాయంత్రం 6 గంటలకు పొగ భయానికి ఇంట్లో ఉన్న డోర్లు కిటికీలు మూసుకొని ఉండవలసిన పరిస్థితి వచ్చింది. ఈ యొక్క డంపింగ్ యార్డు సామర్థ్యం దాటిపోయిన ఇక్కడనే అధికారులు చెత్తను వేయిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. బాబోయ్ ఇప్పటికైనా ఈ డంపింగ్ యార్డ్ ను ఇక్కడ నుంచి తొలగించి మా యొక్క ప్రాణాలను కాపాడుతారా లేదా అని ప్రజలు అడుగుతున్నారు. మా సమస్యను ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు పట్టించుకోవట్లేదు చుట్టుప్రక్కల ఇన్ని గ్రామాలు ఈ యొక్క సమస్యకు బాధపడుతున్న స్పందించని అధికారులు ఒకానొక దశలో




గ్రామస్తులంతా చుట్టుప్రక్కలో ఉన్న గ్రామస్తులు అందరిని చంపి మాపై డంపింగ్ యార్డ్ నిర్మించుకోండి అని వారి యొక్క బాధను విల్లవించుకున్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన చెత్త వాహనాలను డంపింగ్ యార్డ్ లో పోయేవొద్దని గ్రామస్తులు నిరసన తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి మా యొక్క సమస్యకు పరిష్కారం చూపాలని కోరగా కమిషనర్ అందుబాటులో లేరంటున్నా మున్సిపల్ అధికారులు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మా సమస్యను పరిష్కరించాలని వాపోతున్నారు. మా సమస్యను పరిష్కరించకుంటే రాబోయే కాలంలో చిన్న పిల్లలు ఆడవాళ్ళతో వచ్చే డంపింగ్ యార్డ్ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో రాంనగర్ (బంధం ), పద్మావతి నగర్, ఈదులగూడెం, గూడూరు, బాధలపురం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03**ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, కుంకుమపూజలు నిర్వహించారు. భక్తులు సరస్వతి మాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.



# వసంత పంచమి పర్వదినాన చిన్నారులకు అక్షరాభ్యాసం

## పెంబట్ల అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో

**సారంగాపూర్ (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి 3** వసంత పంచమి ని పురస్కరించుకొని సారంగాపూర్ మండల కేంద్రంలోని పెంబట్ల గ్రామంకి చెందిన అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా లత (సూపర్వైజర్) మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమని వసంత పంచమి రోజున అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినంహారోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందని, ప్రతి యేట అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం చేపడతామని, పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని



అమ్మ వారిని వేడుకున్నారు వేద పండితుల మంత్రాల మధ్య ఉపాధ్యాయులు చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో సందడిగా మారింది.. ఈ కార్యాలయంలో నర్సమ్మ, మీనా,ఏ.ఎన్.ఎం అరుణ, హెచ్ వై భారతి, ఎం.ఎల్.హెచ్.ఆర్ సంపూర్ణ ,ఆశా వర్కర్ లక్ష్మి.సుజాత, .వాసవి, శ్రీనివాస్ గర్భిణిలు, పిల్లలు తదిత రులు పాల్గొన్నారుతోపాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తజన సంద్రంగా మారిన బాసర పుణ్యక్షేత్రం

## వసంత పంచమి వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తులు

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 3 :-** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంతపంచమి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఉదయం జ్ఞాన సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లకు కలెక్టర్ అభిలాష అభినవ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఎస్పీ జానకి షర్మిల అదనపు ఎస్పీ అవినాశ్ కుమార్, వసంత పంచమి వేడుకల ప్రత్యేకాధికారి, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ఇన్‌చార్జి ఈవో సుధాకర్, ఇతర అధికారులు వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. వసంతపంచమిని



పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాధిగా భక్తులు తరలివచ్చారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు బారులు తీరారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో నిలబడి ఎదురుచూస్తున్నారు. అందుకే ఆర్జిత సేవలను రద్దు కూడా చేసారు. రాష్ట్ర నలుమూలలతోపాటు పలు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాబుద్ధులతో పాటు ఉన్నతస్థాయికి ఎదుగుతారని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఉత్సవాల సందర్భంగా ఉదయం 2 గం. ల నుండే జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బాసర పుణ్యక్షేత్రంలో ఎటు చూసినా భక్తజన సందోహంగా మారింది. దీంతో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, ప్రభుత్వ అధికారులు, పోలీసులు అహర్నిశలు కష్టపడుతున్నారు. అందుకే భక్తులు దర్శనానికి కాస్త సమయం ఎక్కువైనప్పటికి వేచి ఉంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

# ఐజేయు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 03** పట్టణంలో సోమవారం టీయూడబ్ల్యూజే(ఐజేయు) కార్యాలయంలో హుజూర్ నగర్ ప్రింట్ మీడియాప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కోలా నాగేశ్వరరావు, అధ్యక్షులుగా పిల్లలమర్రి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జానీపాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ బనవోజు శ్రీనివాసచారి, వైస్ ప్రెసిడెంట్ కీతా రామనాథం, కోశాధికారిగా దేవరం రాంరెడ్డి, కార్యనిర్వాహణ కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ,,ఉపాధ్యక్షులుగా ఇట్టిమల్ల రామకృష్ణ,సహాయ కార్యదర్శులుగా దేవరం వెంకటరెడ్డి, షేక్ నాగుల్ మీరా, కోమరాజు అంజయ్య,గౌరవ సలహదారులుగా దేనుమకొండ శేషంరాజు,సలహాదారులుగా నరేందర్,ఆర్పీ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ అందజేత

## - సామాజిక సేవ కార్యకర్త ఎంఏ హకీమ్



**పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3:** మండలంలోని హంగర్గ ఫారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సామజిక సేవ కార్యకర్త ఎమ్ఏ. హకీమ్ సోమవారం మైక్ సెట్ అందా చేశారు. పాఠశాలలో జరిగే



పలు కార్యక్రమాలకు మైక్ సెట్ ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ సందర్భంగా అయన చేస్తున్నా సేవలకు గుర్తింపుగా అతనికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, హెచ్ఎం ముజాహిద్ హుస్సేన్, షేరు,

# ఆభరణాలతో పరారైన వ్యాపారులు అరెస్ట్

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 3)**జహీరాబాద్ పట్టణంలోని పలువురు జ్యూయలర్స్ దుకాణదారుల నుంచి బంగారం, వెండి తీసుకుని ఉడాయించిన బంగారం వ్యాపారులను జహీరాబాద్ పట్టణ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ కాశీనాథ్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. బంగారు ఆభరణాల విలువ దాదాపు రూ.80 లక్షల వరకు ఉంటుందన్నారు. ముగ్గురు వ్యాపారస్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.



# రథసప్తమికి ఏర్పాట్లు పూర్తి

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03**నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో సోమవారం నిర్వహించే రథసప్తమి వేడుకకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అలాగే రథాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయం నుంచి మున్సిపల్ జోన్ ఆఫీస్ ఎదుట ఉన్న గద్దె వరకు రథయాత్ర కొనసాగనుంది.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 02:**వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, ఈనెల 8, 9 తేదీలలో ప్రభుత్వ సెలవు దినాలలో ఎలాంటి నామినేషన్లు స్వీకరించడం జరగదని ,ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని ,ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ వివరించారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గాను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా ఏవైనా సందేహాలు ఉన్నట్లయినా లేదా క్లరికల్ సమస్యలకు సంబంధించి అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం, చట్ట ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటిని అభ్యర్థులు , రాజకీయ పార్టీలు, తప్పకుండా పాటించాలని కోరారు. నామినేషన్ల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నియమ నిబంధనలు అన్నింటిని తెలుసుకునేందుకు తనతో పాటు, అదనపు కలెక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆమె వెల్లడించారు. ముఖ్యంగా అభ్యర్థుల అఫిడవిట్ సమర్పణ, అన్నేక్సర్ 26, ఫోటోల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని 100 మీటర్లు, 200 మీటర్ల పరిధిలో పాటించాల్సిన నిబంధనాలను నిర్ధారించడం జరిగిందని ,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ,అందరూ ఈ నిబంధనలను పాటించాల్సిందిగా ఆమె కోరారు. వరంగల్- ఖమ్మం- నల్గొండ నియోజకవర్గ పరిధిలో మొత్తం 200 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా జాబితా ప్రకారం 24905 మంది ఓటర్లు ఉన్నారని




కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ర్యాలీలు, సమావేశాలు నిర్వహించేందుకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,ముందస్తు అనుమతి లేకుండా సభలు,ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ సమీపంలోని అర్జాల బావి వద్ద ఉన్న మార్కెటింగ్ గోదాంలో ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆమె తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


# ఫిర్యాదుదారులకు నేడు అందుబాటులో భైంసా క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 3:-** బుధవారం కి బదులుగా మంగళ వారం రోజున నేడు ( 04.02.2025) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల భైంసా క్యాంపు ఆఫీస్ లో పిర్యాదు దారులకు అందుబాటులో ఉండనున్నారు. అందుకు భైంసా సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి పిర్యాదుదారులు ఎస్పీ ని నేరుగా కలిసి పిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.



# వాహనాల వేలం పాట

## వేలం వేసే స్థలాలు మామిడిపల్లి, బోర్గం-పి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 3:-** ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాల వేలం కోసం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆర్మూర్. వారి ఆధ్వర్యంలో. 04-02-2025 న "టీ.వీ.ఎస్ ఎక్సల్" వాహనం ఇందిరమ్మ కాలనీ, మామిడిపల్లి ఆర్మూర్ లో ఉదయం 11 గం. లకి మరియు పెద్దమొత్తంలో పట్టుబడిన వివిధరకాల వాహనాలను ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో 05-02-2025 న ఉదయం 11 గం. లకి నెక్సా మారుతి షోరూం ఎదురుగా, భారత్ పెట్రోల్ బంక్ పక్కన, బోర్గం-పి వద్ద వేలం పాట నిర్వహించనున్నట్లు ఇతర వివరాలకై నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ లో మరియు ఆర్మూర్ వారు 8712658974 నంబర్ కి ఫోన్ చేయవచ్చని తెలిపారు.

# రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో బీసీలకు పెద్దపీట

## బీసీ రిజర్వేషన్ 42 శాతానికి మించి ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నాం బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**తెలంగాణ పత్రిక,హైదరాబాద్ ఫిబ్రవరి 03:**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ కులగణన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి తగ్గదు అవసరమైతే అంత కంటే ఎక్కువగా ఇద్దామని ప్రకటించడానిని స్వాగతిస్తున్నామని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కామారెడ్డి డిక్లరేషన్ అనంతరం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు, కులగణన జరగడం చారిత్రాత్మక అంశమని, గాంధీ కుటుంబం మాట తప్పక మడమ తిప్పక, ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది అనడానికి నిదర్శనం బీసీ కుల గణన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎలాగో కులగణన చేసి రిజర్వేషన్లు అమలు చేస్తుంది కావున రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో యావత్ బీసీ సమాజం బీసీ యువత వెనకబడిన తరగతుల గ్రామపంచాయతీలకు ప్రతినిధులను ఎన్నుకొని రాహుల్, గాంధీ సోనియా గాంధీకి, బహుమతిగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఇప్పటికే కుల గణన నివేదిక పూర్తి కావడం బీసీ రిజర్వేషన్లపై నివేదిక సిద్ధం చేసిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అమలు చేసి తీరుతుందని వార్డులు, పంచాయతీల, వారీగా బీసీ రిజర్వేషన్లకు బీసీ డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులు చేయడం దానికి అనుగుణంగా ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించడం జరిగిందని అన్నారు. ఒకవేళ బీసీలకు ప్రభుత్వ పరంగా స్థానిక సంస్థలలో కానీ విద్యా ఉద్యోగాల పరంగా కానీ రిజర్వేషన్లు అమలు చేస్తే, న్యాయపరమైన చిక్కులు వచ్చే అవకాశం కచ్చితంగా ఉంటుంది, కావున ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసి చూడాలని ముఖ్యమంత్రి ఒక ప్రణాళికగా పెట్టుకున్నారని, ఒకవేళ ఎలాంటి



ఇబ్బంది లేకపోతే యధావిధిగా భవిష్యత్తులో రిజర్వేషన్లు అమలు అవుతాయని అన్నారు. పంచాయతీల వారీగా, వార్డుల వారీగా, బీసీ అభ్యర్థులను నిలబెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని అదే పార్టీ నిర్ణయం అని రాహుల్ గాంధీ ఆలోచన కూడా ఇదే అని, మంత్రులు ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకొని వెళ్లాలని, బీసీలకు రాజకీయపరంగా మన పార్టీ రిజర్వేషన్లు అమలు చేస్తే మిగిలిన పార్టీలం కూడా తప్పకుండా అమలు చేయవలసి వస్తుందని దీనితో న్యాయం జరిగేది బీసీ బిడ్డలకే అన్నారు.బీసీలకు తగిన స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది ఎట్టి పరిస్థితులలోను బీసీ రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కూడా మా పార్టీ తీసుకుంటుందని ఆ దిశగా ప్రచారం చేయాలని కిందిస్థాయి కార్యకర్తలను కోరారు.

# నర్సాపూర్ పురపాలన కమిషనర్ను కలిసిన మాజీ మున్సిపల్ వాయిస్ చైర్మన్ నయీమ్




**నర్సాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి: 03( తెలంగాణ దినపత్రిక** )మెదక్ జిల్లా నర్సాపూర్ లో షాబ్-ఏ-బారాత్ రోజుకు కబరాస్తాన్లో లైటింగ్ మరియు పరిశుభ్రత పనులను చేపట్టాలని నర్సాపూర్ మాజీ వాయిస్ చైర్మన్ మహమ్మద్ నయీం ఆధ్వర్యంలో యువత ప్రెసెంట్ కమిషనర్ బల్దియా రామకృష్ణ రావు ఎస్ ఎల్ తో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ వాయిస్ చైర్మెన్ మహమ్మద్ నయీముద్దీన్, మొహమ్మద్ షరీఫ్, లాయర్ అలీ ఖాన్, కాజీ రియాజుద్దీన్, కజి మైజ్,షేక్ హుస్సేన్, అహ్మద్, జావీద్,మాసి,బాబా,నజీద్ ఖాన్, సఫీ, హమీద్, సహాబ్ అక్బర్, సబ్బు, నయీమ్ అస్లం, తాహెర్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రజక కాలనీలో కమిటీ ముసుగులో భూ మాఫియా

## ఇండ్లు కట్టుకోని లబ్ధిదారులకు బెదిరింపులు కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సుంకరి అజిత్

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 3 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం..** 1985వ సంవత్సరములో కొత్తగూడెం మండల పరిధలోని నిరుపేదలైన రజక కులస్తులకు ప్రభుత్వం ప్రస్తుత చుంచుపల్లి మండలం, రామాంజనేయ కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి సర్వే నెం. 137/1 నందు ఇండ్ల స్థలాలు కేటాయించగ లబ్దిదారులు తమ ఆర్థిక ఇబ్బందుల వల్ల నిర్మాణాలు చేపట్టలేకపోయారని, కొంతమంది ఆ స్థలాలను ఆక్రమిస్తే, లబ్దిదారులు గౌరవ హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని ఆ కేసు ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్ లో ఉండగా, కొంతమంది లబ్ధిదారులు కనతాల వసంతరావు, చిటికన భాస్కరావు, పోగుల లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి సత్తెమ్మ, సత్తెనపల్లి సర్వేష్, మారెల్లి రవి, సుజాత, మోడపెల్లి మల్లయ్య, శ్రీకాంత్ కమిటీ పేరిట అక్కడ నిర్మాణాలు చేపట్టని లబ్దిదారులను బెదిరిస్తూ వారికి కేటాయించిన స్థలాలను స్థానికేతరులకు ఒక్కో ప్లాటు సుమారు 4 లక్షల లకు విక్రయిస్తున్నారని, ఇది అన్యాయమని అంటే మీకు దిక్కున్న చోట చెప్పుకోమంటు బెదిరిస్తు, తమకు రాజకీయ అండదండులు ఉన్నాయంటూ బెదిరిస్తున్నారని రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సుంకరి అజిత్ కలెక్టర్ ను కలిశారు. ఈ విషయాన్ని పరిశీలించి నిరుపేదలకు కేటాయించిన స్థాలాలను స్థానిక నిరుపేద రజకులకే చెందేలాగ చూసి, నిరుపేదలను బెదిరిస్తూ వారికి కేటాయించిన స్థలాలను ఇతరులకు విక్రయిస్తున్న కనతాల వసంతరావు, చిటికన భాస్కరావు, పోగుల లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి సత్తెమ్మ, సత్తెనపల్లి సర్వేష్, మారెల్లి రవి, సుజాత, మోడపెల్లి మల్లయ్య, శ్రీకాంత్ అను వారిపై తగిన చర్యలు తీసుకొని నేరుపేద రజకులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.



# పెద్దగట్టు నిధుల విడుదలపై యాదవ సంఘం హర్షం

## రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 3:**తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి పొందిన పెద్దగట్టు (దురాజ్పల్లి ,గొల్లగట్టు) జాతరకు ముఖ్యమంత్రి ఐదు కోట్ల రూపాయలు నిధులు మౌలిక వసతుల కొరకు విడుదల చేసినందుకు వారికి, ఇక్కడి ప్రాంత ప్రజల అవసరాల కోసం ఈ విషయమై విజ్ఞప్తి చేసిన నలగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కి యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా యాదవ సంఘం రాష్ట్ర నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ దురాజ్పల్లి జాతర ఈనెల 16వ తారీఖున ప్రారంభమై 20వ తారీకు రోజు ముగుస్తుందని ఈ జాతరకు అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ



యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, డి.బి.ఆర్ యాదవ్, చిమట శ్రీనివాస్ యాదవ్, పొదిల వెంకన్న యాదవ్, గంగుల బిక్షం యాదవ్, మహేష్ యాదవ్, కొర్ర పిడత సురేష్ యాదవ్, జంగా లక్ష్మణ్ యాదవ్(సీనియర్ జర్నలిస్ట్),ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాల్లో కళ్యాణ మండపానికి నిధులు మంజూరు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 03**నందిపెట్ మండలం చౌడమ్మ కొండూరు గ్రామంలో శ్రీ శత చండి యాగా మహోత్సవ కుంబాబిషేక కార్యక్రమంలో సోమవారం నాడు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పాల్గొన్నారు ,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై కి బారికేడ్లను ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ చౌడమ్మా దేవి అంటే నమ్మకం అని వ్యక్తిగతంగా కూడా తన కుటుంబానికి ఆరాధ్య దైవం అని స్వయంభు దేవుడు చాలా గొప్ప విశిష్టత ఉంది అని దేవుని సన్నిధిలో కళ్యాణ మండపం నిర్మాణానికి అతి త్వరలో ఎంపీ మరియు ప్రభుత్వం ద్వారా నిధులు ఇప్పించే బాధ్యత తనది అని అన్నారు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని షాలువతో



సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజు ,సాయి, మహేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# బావున్నారా అంటూ... ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్సీ కవిత

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03 (తెలంగాణ పత్రిక)**: వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు సిద్దిపేట మీదుగా రామగుండం వెళుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సిద్దిపేటలో పలువురు టిఆర్ఎస్ నాయకులు సోమవారం స్వాగతం పలికారు. నర్సాపూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూంలో సమీపంలో టిఆర్ఎస్ నాయకులు తిరుపతి, నాగమణిల ఆధ్వర్యంలో మహిళలతో కలిసి ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికారు. పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత అందరూ బాగున్నారా అంటూ ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరించారు. అందరితో కలివిడిగా ఉంటూ ఒక్కొక్కరిని పలకరిస్తూ ఫోటోలు దిగారు .మళ్లీ వస్తా కలుద్దాం అంటూ తిరిగి రామగుండం వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి



జిల్లా అధ్యక్షులు పర్వతనేని శ్రీధర్ రావు, టిఆర్ఎస్ నాయకులు తడిసిన సుమన్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇటుకబట్టీ కార్మికుడి ఆత్మహత్య

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03**నందిపేట మండలం వన్నెల్(కె)లోని ఇటుకబట్టీలో పనిచేసే కృష్ణ (32) ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. నెల్లూరు జిల్లాకు చెందిన కృష్ణ గ్రామంలోని ఇటుకబట్టీలో పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన ఆయన జీవితంపై విరక్తితో ఆదివారం రాత్రి ఇటుకబట్టీ ఆవరణలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై



# పొలంలోకి దూసుకెళ్లిన కారు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి03**కారు అదుపు తప్పి చెట్టును ఢీకొని పొలంలోకి దూసుకెళ్లిన ఘటన ధర్పల్లి సమీపంలో చోటు చేసుకుంది. పెద్దవాల్గోట్? నుంచి తాడ్వాయి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో కారులో ఐదుగురు ఉండగా ఎవరికి గాయాలు కాలేదు.



# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది

## ఆర్డీవో కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 3:-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణపై వివక్షకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 2025-26 సంవత్సర ఆర్థిక బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు ఉన్నా కేంద్రం తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ. లక్ష వేల కోట్ల రూపాయిలు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు తిరిగి ఇవ్వపోవడం బాధాకరం అని అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల రాష్ట్రాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



# వసంత పంచమి పర్వదినాన చిన్నారులకు అక్షరాభ్యాసం

## ఆక్స్ఫర్డ్ స్కూల్ గంభీరావుపేట ఆధ్వర్యంలో




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 3 :వసంత పంచమి ని పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో తల్లిదండ్రులు చిన్నారులను తీసుకువచ్చి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే ప్రగతి సాధ్యమని వసంత పంచమి రోజున ఆక్స్ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినంహోరోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని చాలామం ది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందని, ప్రతియేటపాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం చేపడతామని, పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని అమ్మవారిని వేడుకున్నారు వేద పండితుల మంత్రాల మధ్య ఉపాధ్యాయులు చిన్నారుల చిట్టి చేతులతో అక్షరాలు దిద్దించారు. ఈ నేపథ్యంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ చిన్నారులతో సందడిగా మారింది.. ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ప్రిన్సిపల్ లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి ఉపాధ్యాయులు పంతుల వారి పద్మ చేపూరి కిషన్ దేవరాజ్ వేషాల ఉమారాణి సాయబు గారి లీలారాణి మేకర్తి సునీత లింగారెడ్డి సబితా సమీనా పడకంటి మాధవి గుండెల్లి మమత ఎల్ ఏ కావ్య శృతి వెన్ను శ్వేత శరణ్య ఇప్పకాయల మౌనిక స్నేహ సరోజన శ్రీలత లావణ్య స్వప్న తోపాటు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా సంచార

# పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 3:– జిల్లా కేంద్రంలోని జెవిఎన్ఆర్ విద్యానికేతన్ ప్రాంగణంలో సోమవారం నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా సంచార పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ అర్బన్ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు మరియు విశిష్టఅతిథులుగా నిర్మల్ రూరల్ మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కుబీర్ మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, ప్రముఖ కథా రచయిత ఎన్.బి.టి అనువాదకులు టి.సంపత్ కుమార్ జేవిఎన్ఆర్ విద్యానికేతన్ ప్రిన్సిపల్ మణికుమారి విచ్చేసి ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జరిగినటువంటి కార్యాశాలలో అతిథులు మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు ఎంతో జ్ఞానం సమకూరుతుందని, పాఠ్య పుస్తకాలే కాకుండా పాఠ్యాంశాన్ని ఏ పుస్తకంలో నుండి తీసుకున్నారో ఆ మూల గ్రంథం చదవడం వల్ల అమితమైన జ్ఞానం కలుగుతుందని, కాబట్టి మూల గ్రంథాలను చదవాలని, మనం ఎంత సంపాదించిన ధనం ఎవరైనా దొంగిలించే అవకాశం ఉందని, కానీ మనం నేర్చుకున్న విద్య జ్ఞానం ఎవరు దొంగిలించలేరని, విద్యార్థి లక్ష్యం జ్ఞాన సముపార్జనా అని తెలిపారు. పిల్లలకు పుస్తకాలను చేరువ చేయడానికి ఎన్.బి.టి చేస్తున్నటువంటి కృషి చాలా గొప్పదని పిల్లలందరు పుస్తకాలు చూసి ఆదరించాలని గౌరవించాలని తెలిపారు. ప్రముఖ కథా రచయిత సంపత్ కుమార్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్లనే మన చరిత్ర తెలుస్తుందని విద్యార్థులకు పుస్తకాలు దారి దీపాలని కాబట్టి పుస్తకానికి మించిన స్నేహితుడు లేడని విద్యార్థులకు పుస్తకం రూపంలో ఎన్.బి.టి నిర్మల్ వచ్చిందని నిర్మల్ లోని ప్రధాన కూడలులలో వాహనం ఉంటుంది. కాబట్టి మీ తల్లిదండ్రులను కూడా ఈ పుస్తక పరిశ్రమను తిలకించి అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేయాలని పుస్తకం విలువను తెలియజేశారు. కార్యశాల విషయ నిపుణులు కొండూరు పోతన్న కథారచనను గూర్చి గోపినేని రవీందర్ కవితా రచనను గూర్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి చేత కథలు కవితలు వ్రాయించారు. పాఠశాల ప్రిన్సిపల్ మణికుమారి మాట్లాడుతూ పుస్తకాలను ఇష్టపడి చదవాలని తెలిపారు. డిఎస్ఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ





పరీక్షలు వచ్చినప్పుడే కాకుండా ప్రతిరోజు తప్పకుండా చదవాలని చదవడం ఒక అలవాటుగా చేసుకోవాలని ఒక మంచి వ్యసనంగా చదవడం ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు కడారి దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి చట్టాల అమలుకు ఉద్యమాలే రాచబాట

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

వెంకటాపురం (తెలంగాణ పత్రికఫిబ్రవరి.3 ములుగు జిల్లా వెంకటాపురం మండలం సోమవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల హక్కులు,అభివృద్ధి ఫలాలు కోసం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 244(1) ఆర్టికల్ ఐదో షెడ్యూల్ ద్వారా ఆదివాసులకు ప్రత్యేకంగా ఎన్నో హక్కులు ఉన్నాయని వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. వెంకటాపురం (%%) సర్వే నెం.4/1,4/2,68,69 ప్రభుత్వ భూములు వీటిని ఆక్రమించి వెంచర్లు నిర్మించి క్రయా విక్రయాలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. వెంకటాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ భూముల్లో నియమ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, బహుళ అంతస్థులు కడుతున్న నిమ్మకు నీరెత్తినట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు కాకుండా గిరిజనేతరులతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వ భూములు కొన్న,అమ్మిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, నరసింహారావు, శ్రీను,శంకర్, నాగరాజు,రాజ్ కుమార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్కడ దూకుడు.. ఇక్కడ వెనకడుగు

నర్సంపేట: నర్సంపేటలో కాలువల కబ్జా యథేచ్ఛగా జరుగుతోంది. అక్రమ నిర్మాణాలతో ఇప్పటికే కొన్ని కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. బఫర్ జోన్లలో ఇష్టారీతిన నిర్మాణాలు చేపడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. మాదన్నపేట పెద్ద చెరువుకు పెద్ద, మిట్ట కాలువలుండగా.. నర్సంపేట శివారులో పెద్ద కాలువ సుమారు 4.కి.మీ., మిట్టకాలువ 3.7 కి.మీ. నిడివితో ఉన్నాయి. మాదన్నపేట ప్రధాన మార్గం నుంచి ఉన్న పెద్ద కాలువ ఫిల్టర్‌బెడ్ వరకు ఉండగా.. కాలువకు రెండు వైపులా ఉన్న గట్లను కబ్జా చేసి బఫర్ జోన్‌లో భవనాలు నిర్మించారు. మాదన్నపేట ప్రధాన రోడ్డు నుంచి మల్లంపల్లి మార్గం, జయలక్ష్మి కూడలి, వ్యవసాయ మార్కెట్ మీదుగా అగ్నిమాపక కేంద్రం దిగువ వరకున్న కాలువపై ఎవరికి వారు నిర్మాణాలు చేపట్టడంతో మిట్ట కాలువ ఆనవాళ్లు లేకుండా పోయింది. జాలుబంధం కాలువ గట్ల బఫర్ జోన్‌లో నివాసాలు వెలిశాయి. ఓ రాజకీయ నాయకుడు జాలుబంధం కాలువను మొరంతో నింపి చదును చేసి ప్లాట్ల లెక్కన విక్రయించి సొమ్ము చేసుకున్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) పరిధిలో 1000 చెరువులు, కుంటలు ఉన్నాయని 2019 వరంగల్ నూతన మాస్టర్ ప్లాన్‌లో చూపించారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. గ్రేటర్ వరంగల్ పరిధిలో సుమారు 250 చెరువులు, కుంటలు ఉన్నట్లుగా రికార్డులు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో చూస్తే సగం కనుమరుగయ్యాయని సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు. కాజీపేట బంధం చెరువు, భద్రకాళి, చిన్నవడ్డేపల్లి, ములుగురోడ్ కోట చెరువు,



న్యూశాయంపేట కోటి చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువులకు 2013లో ఫుల్ ట్యాంకు లెవల్(ఎఫ్‌టీఎల్) హద్దులు ఖరారు చేసి, క్షేత్రస్థాయిలో దిమ్మెలు పాతారు. బఫర్‌జోన్లు ఖరారు చేయలేదు. వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో 2018 జూన్‌లో చెరువుల పరిరక్షణ కమిటీ(లేక్ ప్రొటెక్షన్ కమిటీ) ఏర్పాటైంది. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, గ్రేటర్ వరంగల్ కమిషనర్, 'కుడా' వీసీ, ఇరిగేషన్, భూమి కొలతల శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కమిటీ ప్రకటించారు. 'కుడా' పరిధిలోని చెరువులు, కుంటల పరిరక్షణ, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, హద్దులు ఖరారు చేయడం తదితర పనులు చేపట్టాలని అప్పటి పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# బిల్లులు రాక నిలిచిన ఆర్‌వోబీ పనులు

గీసుకొండ, న్యూస్‌టుడే: వరంగల్ జిల్లా గీసుకొండ మండలం చింతలపెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్‌వోబీ నిర్మాణానికి ఏడాదిన్నర కిందట నిధులు మంజూరు చేయగా ఇప్పటి వరకు విడుదల కాలేదు. వరంగల్– నర్సంపేట ప్రధాన రహదారిలోని గంగదేవిపల్లి బస్టాండు నుంచి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు (కేఎంటీపీ)కు వెళ్లడానికి దీని నిర్మాణాన్ని చేపట్టారు. మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు హైవేస్ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.94 కోట్లను గతేడాది జనవరిలో మంజూరు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.90 కోట్లు. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం వాటా. నాలుగు వరుసలతో ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు గతేడాది జనవరిలో ప్రారంభమయ్యాయి. రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంది. ఇప్పటి వరకు సగం పనులు పూర్తయినా ఒక్క రూపాయి చేతికి రాలేదని.. ఇటువంటి పరిస్థితుల్లో పనులను ఎలా కొనసాగించాలని గుత్తేదారుడు సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం జరుగుతుండడంతో సంగెం మండలం నుంచి రాకపోకలు సాగించే ప్రజలు చింతలపెల్లి రైల్వే గేటు వద్ద చాలా సేపు నిరీక్షించాల్సి వస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి రహదారి నిర్మాణంతోపాటు ఆర్‌వోబీ పనులను సత్వరం పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బీ డీఈ దేవికను వివరణ కోరగా ఇప్పటి వరకు రూ.22 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని గుత్తేదారుడికి ఒక్క రుపాయి బిల్లు రాని విషయం వాస్తవమే. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే బిల్లులు ఇప్పించేందుకు కృషి చేస్తాం.



# జనగామలోనూ హద్దుల్లేని ఆక్రమణలు?



జనగామ:భవిష్యత్తరాలకు తరగని ఆస్తులుగా ఉండాల్సిన చెరువులు, కుంటలు కావేవి కబ్జాకు అనర్హమన్నట్లు అక్రమార్కుల చెరలో విలవిలలాడుతున్నాయి. జిల్లాలో పెరుగుతున్న పట్టణీకరణతో భూములకు డిమాండ్ పెరిగింది. జిల్లా కేంద్రంతో పాటు, సమీప మండల కేంద్రాలు, గ్రామాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లోని చెరువులను చెరబడుతున్నారు. చెరువులు, కుంటల శిఖాలతో పాటు, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో యథేచ్ఛగా వెంచర్లు, భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇది ఆయా శాఖల అధికారులకు, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులకు కాసులు కురిపిస్తున్నందునే నోరు మెదపడం లేదనే విమర్శలున్నాయి. హైదరాబాద్‌లో జలవనరులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తున్న 'హైడ్రా' మాదిరి జనగామకూ అవసరమని ప్రజలు కోరుతున్నారు. పురపాలికలు, నగరపాలికల పరిధిలో నీటివనరుల పరిరక్షణకు శిఖం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల హద్దులను గుర్తించి, రక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మూడు మాసాల క్రితం పురపాలక శాఖ సంచాలకులు ఆదేశించినా, పట్టణంలో కాగితాలకే పరిమితమయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఏకైక రంగప్ప చెరువు రెవెన్యూ రికార్డులను అనుసరించి మొత్తం 32.08 ఎకరాల శిఖంతో విస్తరించింది. శిఖం ఆక్రమణకు గురైందనే ఫిర్యాదులపై గతంలో హల్‌చల్‌చేసి వదిలేశారు. ఈ చెరువుకు శామీర్‌పేట నుంచి వచ్చే వరద ప్రవాహ మార్గంలోను, చెరువు కట్ట చుట్టు, పరిసరాల్లో చెరువు నిండితే నీరు నిలిచే పలు ప్రాంతాల్లో, ఎఫ్‌టీఎల్ పరిధిలోని పట్టా భూముల్లో క్రయ, విక్రయాలు జరిగాయి. 2019–20లో రంగప్పచెరువు, బతుకమ్మకుంట, గార్లకుంట శిఖం, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలు, నిర్మాణాలపై అప్పటి అదనపు కలెక్టర్ ఓజే.మధు కొరడా ఝుళిపించారు. నిర్మాణాల కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. ఆయన బదిలీ, రాజకీయ వత్తిళ్లతో వెనక్కి తగ్గారు. రంగప్ప చెరువుతో పాటు, కొన్ని కుంటల శిఖం, ఎఫ్‌టీఎల్ రికార్డులను తారు మారు చేశారనే ఆరోపణలున్నాయి.

# పట్టాలెక్కని ప్రత్యేక నిధుల పథకం!



జనగామ:శాసనసభ ఎన్నికలు, కొత్త ప్రభుత్వం కొలువుదీరే సంధికాలంలో పల్లెలు, పట్టణాల్లో ఎక్కడి పనులు అక్కడే నిలిచాయి. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 'ప్రత్యేక అభివృద్ధి నిధులు'(ఎస్‌డీఎఫ్) పథకాన్ని ప్రకటించింది. ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. గత డిసెంబరులో పథకానికి శ్రీకారం చుట్టారు. జనవరిలో విధి విధానాలు ఖరారయ్యాయి. ప్రతిపాదిత పనులకు ఫిబ్రవరిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసడ్డి, ఆ వెంటనే జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. జనగామ నియోజకవర్గానికి మంజూరైన రూ.10 కోట్లలో జనగామ పురపాలికకు రూ.1.45 కోట్లు కేటాయించగా, ప్రతిపాదిత పనులకు పొంగులేటి ఆమోదం తెలిపారు. నెలలు గడుస్తున్నా పట్టణంలో ఈ పథకం పనులు అన్నీ పట్టాలెక్కలేదు. సాధారణంగా మున్సిపల్ పరిధిలో ఆయా పథకాల నిధులతో పనులను చేపట్టే ముందు వార్డు సభ్యుల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి, కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. 'ప్రత్యేక' నిధుల పథకం పనుల గురించి తమకు కనీస సమాచారం లేదని సభ్యులు వాపోతున్నారు. స్థానిక 8వ వార్డు డీసీసీ కార్యాలయం గల్లీలో, 4వ వార్డు బైపాస్ రోడ్డు ఇందిరమ్మ కాలనీలో సీసీ రహదారి పనులు చేపట్టారు. గుత్తేదారు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారని, ప్రతిపాదనకు భిన్నంగా రోడ్డు వేస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రారంభం కాని 22 పనుల్లో ఒకటైన ధర్మకంచ అంబేద్కర్ కమ్యూనిటీ భవనం అభివృద్ధికి రూ.30 లక్షలతో పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికీ ఆ పనికి టెండర్ ప్రక్రియ పూర్తి కాలేదు. పక్షం రోజుల క్రితం ఈ పనికి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రచారం జరిగింది. రూ.1.45 కోట్ల విలువైన అభివృద్ధి పనులను గుట్టు చప్పుడు కాకుండా ప్రారంభించడం వల్ల అధికార పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తింపు ఏముంటుందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో చర్చ జరిగింది. పలు పనుల విషయాల్లో నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో విమర్శలకు తావిస్తోంది. మొత్తం 24 పనులను మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. ఎస్సీ–6, ఎస్టీ–3, జనరల్ కేటగిరీలో 15 పనులను చేపట్టాల్సి ఉంది. సీసీ రహదారులు, కాల్వలతో పాటు, కమ్యూనిటీ భవనాలున్నాయి. పట్టణ ప్రజలందరికీ ఉపయోగపడేలా బతుకమ్మకుంటలో ఓపెన్‌జిమ్, బాలలకు ఆట పరికరాల ఏర్పాటు పనులు చేపట్టాల్సి ఉంది. శుభ ముహూర్తాలకు అనువైన శ్రావణ మాసం దగ్గర పడుతోంది. ఇకనైనా పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.లి రూ.1.45 కోట్ల పనుల్లో రూ.30 లక్షల కమ్యూనిటీ భవనం పనులకు టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంది. మిగిలిన వాటిలో రెండు పూర్తయ్యాయి. మిగతా పనుల ప్రారంభం విషయమై ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని ఎంఈ మహిపాల్ తెలిపారు.

# సొంత నైపుణ్యం.. వస్త్రాల్లో వైవిధ్యం

సిరిసిల్ల: ఒక ఆలోచన.. ఆ వృత్తిలో పని చేసేవారందరికీ ఉపయోగపడితే స్ఫూర్తిగా నిలుస్తుంది. బతుకమ్మ చీరల డిజైన్లపై పని చేసిన అనుభవంతో కాటన్ చీరలు నేస్తున్నారు. నెల రోజుల క్రితం సిరిసిల్లలో ఒకటి, రెండు మగ్గాలపై ప్రారంభమైన ఉత్పత్తులు, పలు రకాల డిజైన్లతో వంద మగ్గాలకు చేరుకున్నాయి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నేతన్నలు తమ నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. సొంత ఉత్పత్తులతో మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాలోని 30 వేల మరమగ్గాల్లో 14 వేల మగ్గాలకు డాబీ, జకార్డు పరికరాలు ఉన్నాయి. వీటికి కొద్దిపాటి మార్పులు చేసుకుంటే చాలు. పాలిస్టర్ నుంచి పట్టువస్త్రాల వరకు చాలా రకాలు ఉత్పత్తి చేయొచ్చు. సిరిసిల్లలో అలాంటి నైపుణ్యాలున్న నేతన్నలకు కొదువలేదు. ఏడాది క్రితం పాలిస్టర్ నూలుతో బతుకమ్మ చీరలు నేసిన మరమగ్గాలపై ప్రస్తుతం కాటన్ చీరలు నేస్తున్నారు. మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉంది. అందులోనూ వందశాతం కాటన్, సిల్కు నూలు, జరీ అంచులో డిజైన్లు ఉన్నవి మగువలను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. గద్వాల, పోచంపల్లి, ధర్మవరం వంటి ప్రాంతాలు కాటన్ చీరల ఉత్పత్తులకు ప్రసిద్ధి. సిరిసిల్ల, తంగళ్లపల్లిలోని నేతన్నలు హైదరాబాద్, కర్ణాటక, చెన్నై, చీరాల, చిలకలూరిపేటలోని వస్త్ర వ్యాపార సంస్థల నుంచి ప్రత్యేకంగా



చీరల ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు. సుమారు 50 నుంచి 100 మగ్గాలపై వివిధ రకాల డిజైన్లతో వీటిని ఉత్పత్తి చేస్తున్నారు. డిజైన్ల కోసం డాబీ, జకార్డు అమర్చిన మరమగ్గాలకు కొద్దిపాటి మార్పులు చేసుకుంటున్నారు. ఎప్పుడూ ఒకే రకమైన వస్త్రోత్పత్తులతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గి పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్తోంది.